


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



సంపుటి 10 | సంచిక 299
బుధవారం | 30 ఆగస్టు 2017 | హైదరాబాద్ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్ల, తిథి : నవమి తె. 4.20, నక్షత్రం : జేష్ఠ రా. 2.15, వర్జ్యం ఉ.శే 7.40 నుంచి
రాహుకాలం: మ. 12.00 నుంచి 1.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.42 నుంచి 12.33 వరకు, సూర్యోదయం: ఉ. 6.05 గం; సూర్యాస్తమయం: సా. 6.29 గం.

# నిలువెత్తు నీటిలో ముంబై



- ముంబైని ముంచెత్తిన వాన
- మరో 48 గంటల్లో అతిభారీ వర్షాలు
- నీట మునిగిన రహదారులు
- ఎక్కడికక్కడ స్థంభించిన ట్రాఫిక్
- పలు చోట్ల రైళ్ల రాకపోకలు బంద్
- 12ఏళ్ల తరువాత మళ్ళీ కుంభవృష్టి
- ప్రజలు బయటకు రావద్దు : సిఎం
- ముంబై వరదలపై మోదీ ఆరా..!
- స్కూళ్లకు సెలవు ప్రకటించిన వైనం
- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు
- రాబోయే 24గంటల్లో వానలే..వానలు
- కేంద్రీకృతమైన అల్పపీడనం

(హైదరాబాద్,న్యూస్‌నెట్‌వర్క్): దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం నాటి ఉదయం నుంచి ఎడతెరపి లేని వర్షాల కారణంగా ముంబయి నగరంలో వరదలు సంభవించాయి. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రైల్వే ట్రాకులు, రహదారులు నీటమునిగాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే లోకల్ రైళ్ల మిగతా 6లో



# ట్విట్టర్‌లో వెంకయ్య




6లో

- ఉపరాష్ట్రపతి అప్‌డేట్స్ కోసం వీక్షించండి
- రోజువారీ కార్యక్రమాల వివరాలు, ఫొటోలను చూడవచ్చు
- ట్విట్టర్ ఖాతాలో వెల్లడించిన ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

# బాంబులేసిన దక్షిణ కొరియా

- ఉత్తర కొరియా సరిహద్దుల్లో దక్షిణ కొరియా బాంబులు
- 8 బాంబులను యుద్ధ విమానాల ద్వారా జారవిడిచిన వైనం
- ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ దూకుడుకు అడ్డుకట్ట
- జపాన్ మీదుగా ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగం
- సరిహద్దుల్లో మరింతగా పెరిగిన ఉద్రిక్తతలు
- ఉత్తర కొరియా చర్యలపై చైనా ఆందోళన
- బాంబులపై ముందుగానే ప్రకటించిన దక్షిణ కొరియా



సియోల్: తీవ్ర ఉద్రిక్త పరిస్థితులతో కొరియా ద్వీపకల్పం అట్టుడుకిపోతోంది. జపాన్ భూభాగం మీదుగా ఉత్తర కొరియా క్షిపణిని పరీక్షించడంతో ఆందోళనలు మరింత పెరిగిన నేపథ్యంలో, దక్షిణ కొరియా మరో దూకుడు చర్యకు పాల్పడింది. ఉత్తర కొరియా సరిహద్దుకు కొంచెం దూరంలో ఏకంగా 8 బాంబులను యుద్ధ విమానాల ద్వారా జారవిడిచింది. ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ నిరంతరం రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్న నేపథ్యంలో, దక్షిణ కొరియా ఈ చర్యకు పాల్పడింది. మరోవైపు పరిస్థితులు పూర్తిగా మిగతా 6లో

# పుష్కలంగా తాగునీరు

- డ్రింకింగ్ వాటర్ ఫ్రంట్‌గా తెలంగాణ
- సాగునీటి ప్రాజెక్టులపై న్యూ ఆపరేషన్ మాన్యువల్ రూపొందించాలి
- ప్రాజెక్టుల వారీగా మిషన్‌భగీరథకు నీటి మదింపు చేయాలి
- భూ రికార్డుల పర్యవేక్షణకు ఉన్నతస్థాయి కమిటీకి నిర్ణయం
- మండలానికో రిజిస్ట్రేషన్ కార్యాలయం
- 31న జిల్లా కలెక్టర్ల సమావేశం
- వ్యవసాయం, నీటి పారుదల, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సంయుక్త సమీక్ష
- అధికారులకు సీఎం ఆదేశం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఆపరేషన్ మ్యాన్యువల్స్ రూపొందించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టు ద్వారా ఏ ప్రాంతం నుంచి ఎన్ని నీళ్లు మిగతా 6లో



# మరో రైలు ప్రమాదం



- పట్టాలు తప్పిన ముంబై-నాగపూర్ దురంతో ఎక్స్‌ప్రెస్
- పలువురికి గాయాలు
- కొండ చరియలు విరిగిపడ్డాయి

వివరాలు 11లో

# బాబా రాంపాల్‌కు ఊరట



- హత్యాయత్నం, పోలీసులపై దాడి కేసుల నుంచి విముక్తి
- నిర్దోషిగా తేల్చిన కోర్టు
- దేశద్రోహం ఆరోపణలపై కొనసాగనున్న విచారణ

వివరాలు 11లో



# సీతారామపై సీరియస్

- సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లోజాప్యం
- తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రులు హరీశ్,తుమ్మల
- పనులు వేగంగా నిర్వహించాలి
- లేకుంటే కాంట్రాక్టు ఏజెన్సీతో పాటు అధికారులపై వేటు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరుగుతుండటాన్ని మంత్రులు టి.హరీశ్‌రావు, తుమ్మల నాగేశ్వర్‌రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై వేగవంతం చేయాలని మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. పనుల్లో జాప్యం చేసే కాంట్రాక్టు ఏజెన్సీతో పాటు అధికారులపై వేటు తప్పదని మంత్రులు హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు కు చెందిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అనుమతులు, పంప్ హౌజ్ లు,కెనాల్స్ ఇతర పనుల పురోగతిని మంత్రి మంగళవారం మిగతా 6లో

## అంతే ఇంతే!




అందుకేనేమో సార్, డొక్లాం వివాదాన్ని ముగించినట్టున్నారు

# మధ్యప్రదేశ్‌లో 'మిషన్ భగీరథ'

- మిషన్‌భగీరథ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం
- మిషన్‌భగీరథ ప్రాజెక్టుపై ఎంపీ జల్‌నిగం మర్యాదిత్, అధికారుల అధ్యయనం
- పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా ప్రాజెక్టును వివరించిన ఇఎన్‌సీ
- నేడు, రేపు క్షేత్రస్థాయిలో నిర్మాణాల పరిశీలన
- ఎంపీలో అమలు చేయాలని చూస్తున్న ప్రభుత్వం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలోని ఇంటింటికి స్వచ్ఛమైన తాగు నీటిని అందించేందుకు చేపట్టిన మిషన్‌భగీరథ ప్రాజెక్టు యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మధ్యప్రదేశ్ రాష్ట్ర జలనిగం మర్యాదిత్ చీఫ్ జనరల్ మేనేజర్ అశీష్ కుమార్ శ్రీవాత్సవ , జనరల్ మేనేజర్ వంశీ ఆధ్వర్యంలో తొమ్మిదిమంది అధికారుల బృందం మిషన్‌భగీరథ ప్రాజెక్టును అధ్యయనం చేసేందుకు నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారంనాడు గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజనీర్-ఇన్-చీఫ్ మిగతా 6లో





# ఆస్ట్రేలియాలో టీఎస్ఎండీసీ చైర్మన్ పర్యటన



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఆస్ట్రేలియా న్యూ సౌత్ వెల్స్ లో ధి మైనింగ్ 2017 రిసోర్స్ కన్వెన్షన్ సదస్సులో టీ ఎస్ఎండీసీ చైర్మన్ శేరి సుభాష్ రెడ్డి , ఎండి మల్సూర్, మంత్రి కేటీఆర్ పీఎస్ శ్రీనివాస్, మైనింగ్ డైరెక్టర్ సుశీల్‌కుమార్‌పాల్గొన్నారు.ఆస్ట్రేలియా లోని ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. అక్కడ విజేయవంతంగా అమలుచేస్తున్న విధానాలు తెలుసు కున్నారు. మైనింగ్ తవ్వకాల్లో అవలంబిస్తున్న నూతన పద్దతులు, సర్వే, పర్యా వరణ పరిరక్షణ లో ఆధునిక పద్దతులు తదితర మైనింగ్ అంశాల్లో నూతన విధానాలను తెలుసుకున్నరు.

ఈ ప్రదర్శన ఈ నెల 29, 30 తేదీ ల్లో జరగ నుంది. రాష్ట్రంలో మైనింగ్ కు మెరుగైన విధానాలను అక్కడికి నివుణులు, శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రంలో పర్యావరణానికి ఇబ్బందులు లేకుండా , మైనింగ్ తవ్వకాలు జరపడానికి ప్రా దాన్య త ఇస్తుందని, మైనింగ్ లో కార్మికుల భద్రత ముఖ్యమైన అంశం గా పరిగణలోకి తీసుకుంటుదన్నారు.

# ఫిరాయింపు విమర్శలపై
# టీడీపీకి కలిసొచ్చిన అస్త్రం?

- నంద్యాలలో గెలుపుతో టీడీపీ ప్రతివ్యూహ ఆలోచనలు
- వైసీపీ సవాల్‌కు నంద్యాల గెలుపునే సమాధానంగా చెప్పాలన్న యోచన
- టీడీపీలో పెరుగుతున్న ధీమా...?
- ప్రజలు తమవైపే ఉన్నారని చెప్పేందుకు ఈ గెలుపే ఓ అస్త్రం అంటున్న తెలుగు తమ్ముళ్లు
- అధికార టీడీపీకి కాస్త ఊరట
- టీడీపీ విమర్శలకు ఇక వైసీపీ ఎలా సమాధానం చెబుతుంది ?

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః నంద్యాల ఉప ఎన్నికలో గెలుపు టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతోంది. దమ్ముంటే ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రండి అని ఇంతవరకు డిమాండ్ చేస్తూ వచ్చిన వైసీపీకి తగిన సమాధానం చెప్పేందుకు నంద్యాల గెలుపు ఓ అస్త్రంగా ఉపయోగపడుతుందని టీడీపీ నేతలు పేర్కొంటున్నారు. ఇక ఆ అస్త్రంతో వైసీపీపై దూకుడు పెంచుతామని వారు పేర్కొంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి అకస్మిక మరణంతో నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను అధికార టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైసీపీ రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నాయి. ఈ ఎన్నికల్లో విజయం వచ్చే సాధారణ ఎన్నికలకు రెఫరాండంగా రెండు పార్టీలు భావించాయి. ఇదే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు సైతం వ్యక్తంచేశారు. దీంతో ఈ ఎన్నికల్లో విజయంతోనే వచ్చే సాధారణ ఎన్నికల్లో భవిష్యత్తు అన్న దిశగా రెండు పార్టీలు పోటీపడ్డాయి. కానీ చివరికి విజయం తమనే వరించడంతో టీడీపీలో ధీమా పెరగడమే కాకుండా ఇన్నాళ్ల ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలు రండి అని సవాల్ విసిరే వైసీపీని ఎదుర్కొనేందుకు గట్టి అస్త్రమే తమకు దక్కిందని టీడీపీ నేతలు పేర్కొంటున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మిగిలిన 20 స్థానాలలోనూ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరిన విషయం తెలిసిందే. ఈ సవాల్‌కు నంద్యాల ఉప ఎన్నిక గెలుపు విషయాన్ని ప్రస్తావిస్తూ సమాధానం చెప్పాలని టీడీపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి.

నంద్యాల గెలుపే మా అస్త్రం....?

పార్టీ ఫిరాయించి 22 మంది ఎమ్మెల్యేలు టీడీపీ తీర్థం పుచ్చుకొన్న నాటి నుంచి వైసీపీ చేస్తున్న డిమాండ్ ఒక్కటే. మా పార్టీ నుంచి మీ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రండి తేల్చుకొందా అని వైసీపీ నాయకత్వం, నేతలు పదే పదే టీడీపీకి డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఒకానొక పరిస్థితిలో దీనిపై సమాధానం చెప్పుకోలేని పరిస్థితి టీడీపీకి ఉండేది. అనుకొని పరిస్థితుల్లో నంద్యాల ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో టీడీపీ ఓడి ఉంటే ఆ పార్టీ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉండేది. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రండి అన్న డిమాండ్‌ను వైసీపీ నాయకత్వం ఉధృతం చేసేది. కానీ నంద్యాలలో టీడీపీకి గెలుపు వరించడంతో వైసీపీ ఇరకాట పరిస్థితిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని రాజకీయ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. మిగిలిన ఫిరాయింపు స్థానాలలో ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వాలని వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ చేస్తున్న సవాల్‌ను నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నిక గెలుపును సమాధానంగా చెబుతూ కౌంటర్ ఇవ్వాలని టీడీపీ భావిస్తున్నట్లు సమాచారం. నంద్యాలలో ఏకంగా 13 రోజులు మకాంవేసి మరీ గల్లీ, గల్లీ తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రచారం చేసిన



విషయం తెలిసిందే. ఈ ఉప ఎన్నిక అధర్మానికి, అవినీతికి వ్యతిరేకంగా జరిగే ఎన్నిక అని తమకే ఓటు వేయాలని పలు మార్లు ఓటర్లను పదే పదే కోరారు. కానీ నంద్యాలలో మాత్రం గెలుపు టీడీపీకి వరించడమే కాకుండా అత్యధిక మెజార్టీని సైతం అధికార పార్టీ సాధించింది. దీంతో ఎక్కడ ఉప ఎన్నిక జరిగిన నంద్యాల తరహా పరిణామాలే ఉత్పన్నమవుతాయని వైసీసీ సవాల్‌కు సమాధానంగా చెప్పేందుకు టీడీపీ శ్రేణులు సిద్దమవుతున్నాయి. ఎన్నడూ లేనంతగా జగన్ నంద్యాలలో తిరిగినా ఆయనకు జనం ఆదరణ లభించలేదని, ఇక ఏ ఉప ఎన్నికల్లో అలా తిరిగిన ఆయన పార్టీకి ప్రయోజనం ఉండదని చెప్పేందుకు టీడీపీ సమాయత్తమవుతోంది. వైసీపీ డిమాండ్ ప్రజల సమయాన్ని, ప్రజాధనాన్ని వృద్ధ చేయడం తప్పా దేనికి ఉపయోగపడదని టీడీపీ ఎదురుదాడికి సిద్దమవుతున్నట్లు సమాచారం. నంద్యాలలో ఓటమి సరిపోదా...ఇంకా ఆ అనుభవాలు కావాలంటే వచ్చే ఎన్నికల దాక ఓపిక పట్టండి అని ఎదురుదాడిచేసేందుకు టీడీపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## నంద్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి నాన్న ఆశయాలను నెరవేరుస్తాం



కర్నూలు,సూర్యప్రతినిధి: నంద్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి నాన్న ఆశయాలను నెరవేరుస్తామని మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు.మంగళవారం మంత్రి అఖిల ప్రియ మాట్లాడుతూ అమ్మా, నాన్న లేకుండా సాధించిన నంద్యాల విజయం వారిని ప్రతిక్షణం గుర్తుచేస్తుందన్నారు. ఇంతటి ఆనందక్షణంలో వారిద్దరూ లేకపోవడం ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. ఈ లోటును ఎవరూ తీర్చలేరని బాధను వ్యక్తం చేశారు. ఏదేమైనా బ్రహ్మానందరెడ్డి, తాను ఇద్దరం కలిసి పనిచేసి నంద్యాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికల్లో ఏదైతే చెప్పామో అవన్నీ చేసి చూపిస్తామన్నారు. కేవలం ఆళ్లగడ్డ, నంద్యాలనే కాకుండా కర్నూలు జిల్లా మొత్తం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీలో కమిట్‌మెంట్‌తో పనిచేసి ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో మందుకెళ్తామని చెప్పారు. ఎన్నికల సందర్భంగా జగన్ కూడా న్యాయానికి, ధర్మానికి ఓటు వెయ్యమన్నారు కాబట్టి ప్రజలు కూడా న్యాయానికి, ధర్మానికి ఓటు వేసి తమను గెలిపించారని వ్యాఖ్యానించారు.

## బాబాయ్, పిన్ని నాకు తల్లిదండ్రులతో సమానం : భూమా బ్రహ్మానందరెడ్డి



నంద్యాల,సూర్యప్రతినిధి: తనకు తండ్రి లేకపోయినా బాబాయి భూమా నాగిరెడ్డి, పిన్ని భూమా శోభా నాగిరెడ్డి చేతుల్లో పెరిగిన బిడ్డనని, తనకు వాళ్లే అమ్మ-నాన్న అని ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించిన మాట్లాడుతూ తమ గెలుపు రాయలసీమ రాజకీయాల్లో మార్పు తెస్తుందని, చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి రాయలసీమ ప్రజలు ఆలోచిస్తున్నారని, మనసు మార్చుకుంటున్నారని అన్నారు.యువత, మహిళలు అభివృధి పట్ల ఆకర్షితులవుతున్నారని, ఫ్యాక్షనిజం గత చరిత్ర అని ఇప్పుడు లేదని బ్రహ్మానందరెడ్డి అన్నారు. నంద్యాలలో రోడ్ల విస్తరణ, తాగునీరు, గృహ నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని, బాబాయ్, పిన్ని నాకు తల్లిదండ్రులతో సమానమని, అఖిలప్రియను ఎవరైనా ఏమైనా అంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు తమ కుటుంబం ఎప్పుడూ రుణపడి ఉంటుందని బ్రహ్మానందరెడ్డి అన్నారు.

# కాపుల ఓట్లు ఎవరివో?




- ముగిసిన కాకినాడ కార్పొరేషన్ పోలింగ్
- ఎన్నికల్లో 64.78 శాతం పోలింగ్
- ఫలితాల్లో ముద్రగడ ప్రభావం పడేనా
- కాపుల ఓటర్లపై ఇరుపార్టీల ఆశలు
- మొత్తం ఓటర్లు 2,29,373
- 48 వార్డులు, 196 పోలింగ్ కేంద్రాలు
- బరిలో 241 మంది అభ్యర్థులు
- వీరిలో 121 మంది స్వతంత్రులే

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : కాపుల మద్దతు మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి దక్కుతుందన్న చర్చ మొదలైంది. కాపు సామాజిక వర్గానికి చెందిన ఓట్లు కాకినాడలో తీవ్ర ప్రభావం చూపుతాయని భావించిన అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆ ఓట్లపై కన్నేశాయి. ప్రస్తుతం కాపుల రిజర్వేషన్ల కోసం ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు అనుమతి లేదన్న కారణంగా ప్రతి రోజూ అడ్డుకుంటూ ఆటంకాలు సృష్టిస్తున్నారంటూ ఇప్పటికే కాపునేతలు గగ్గోలు పెడుతున్నారు. మరోవైపు కాపు ఉద్యమాన్ని ఉద్యమాన్ని ఒక్కసారిగా పీక్ స్టేజ్‌కు తీసుకెళ్లిన ముద్రగడ పద్మనాభం ప్రభావం ఈ ఫలితాలపై చూపుతుందన్న వాదన కూడా వినిపిస్తోంది. ముద్రగడ మాజీ మంత్రిగాను, కాకినాడ ఎంపీగా కూడా పనిచేశారు. ఈ ఎన్నికల్లో ముద్రగడ పద్మనాభం ప్రభావం ఎంత అన్నది చర్చనీయాంశంగా మారింది. సహజంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానికాంశాలు ప్రధాన పాత్ర వహిస్తుంటాయి. అయితే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో మాత్రం స్థానికాంశాల ప్రాధాన్యత చాలా తక్కువగా ఉంది. కాపులను బీసీల్లో చేరుస్తామంటూ గత ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని కాపులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్నారు. రిజర్వేషన్ల వ్యవహారంపై కాపు నేతలు కూడా ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో 2,36,000 మంది ఓటర్లు ఉండగా వీరిలో 45 వేల మంది కాపు సామాజిక తరగతికి చెందిన వారు ఓటర్లు ఉన్నారు. వీరు కాకుండా బీసీల నుంచి 41 వేల మంది మత్స్యకారులు ఉన్నారు. మత్స్యకారులు సహా బీసీల్లోని అన్ని కులాలు కలిపితే 62 వేల మంది వరకూ ఉన్నారు. ఇక 22 వేల ఎస్సీలు, 14 వేల మైనార్టీలు, వైశ్య వర్గానికి చెందిన వారు 20 వేల్కు కాస్త అటూ ఇటూగా ఉన్నారు. ఇతర వర్గాలకు చెందిన వారు 73 వేల మంది ఉన్నారు. ఇక ఇక్కడ టీడీపీ, వైసీపీ రెండూ కాపులకు 15 కార్పొరేటర్ టిక్కెట్లు ఇచ్చాయి. రెండు పార్టీలు కాపులకు మెజారిటీ సీట్లను కేటాయించాయి. దీంతో ఇరు పార్టీలు కాపుల ఓట్లు తమకు పడతాయని ఆశిస్తున్నాయి. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 48 డివిజన్లకు గానూ 241 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. 2,29,373 ఓట్ల కోసం 196 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలకు సోమవారం ఎన్నికల సామాగ్రిని తరలించారు. సుమారు 3,500 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గోనున్నారు. 28 అత్యంత సమస్యాత్మక, 52 సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి భద్రతా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సెప్టెంబరు ఒకటో తేదీన జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

కాకినాడపైనా ఇదే ప్రభావం...

ఉపఎన్నికలో సాధించిన ఘనవిజయాన్ని సానుకూల ఓటుగా తెలుగుదేశం పరిగణిస్తోంది. ఈ ఎన్నికలను 2019లో జరిగే సాధారణ ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా. రాష్ట్ర స్థాయి ఎన్నికలుగా వైకాపా మలిచిన తీరు తమకు అనుకోని వరమైందని భావిస్తోంది. 2014 సార్వత్రిక ఎన్నికలు జరిగి మూడున్నరేళ్లు గడిచాయి. ఇప్పటిదాకా ప్రభుత్వ పనితీరును ఓటు ద్వారా పరీక్షించుకునే అవకాశం రాలేదు. ఆళ్లగడ్డ, నందిగామ శాసనసభ స్థానాలకు ఉపఎన్నికలు వేర్వేరుగా జరిగాయి. ఒకటి ఏకగ్రీవంకాగా రెండోది ఏకపక్షం. తాజాగా నంద్యాలలో జరిగిందే అధికార, విపక్ష పార్టీలు హోరాహోరీగా తలపడిన ఎన్నికలు. ఇది వైపాకు సిట్టింగ్ స్థానం. చనిపోయిన శాసనసభ్యుడి కుటుంబీకులను ఏకగ్రీవంగా ఎన్నుకునే సంప్రదాయం రాష్ట్రంలో కొన్నేళ్లుగా ఉంది. నంద్యాలలో ఏపార్టీ అయినా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలన్న వాదనను పక్కనబెడితే మూడున్నరేళ్ల తరువాత సీరియస్గా పరిగణించిన ఎన్నిక మాత్రం ఇదొక్కటే. నంద్యాలలో ఘనవిజయం సాధించడం, అందునా అభివృద్ధి అజెండాగా జరిగిన ఎన్నిక కావడంతో దీనిని ప్రభుత్వ పనితీరుకు సానుకూల విజయంగా పరిగణించే పరిస్థితులు ఏర్పడ్డాయని అధికార పార్టీ వర్గాల విశ్లేషణ. వెకాపా నేతలు తాము బలంగా ఉన్నామని భావించే రాయలసీమలో జరిగిన ఎన్నికలివి. ఇలాంటిచోటే ఘనవిజయం సాధించటం 2019 సాధారణ ఎన్నికల సన్నాహాల్ని సానుకూల ధృక్పథంతో ప్రారంభించడానికి దోహదపడుతుందని తెదేపా నేతలు అంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ప్రతిపక్షాల నుంచి ఎమ్మెల్యేలు, నాయకులను చేర్చుకోవటంతో ఒక ఒరలో రెండు కత్తులు ఇమడక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తాజాగా విజయంతో ఇకపై రెండు వర్గాలూ సర్దుకుపోతాయని తెదేపా వర్గాల అంచనా. నంద్యాల ఫలితాల ప్రభావం మంగళవారం పోలింగ్ జరిగిన కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలపైనా ఉంటుందని తెదేపా నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వంపై హైకోర్టు సీరియస్




(హైదరాబాద్.న్యూస్ నెట్‌వర్క్): తెలుగుదేశం పార్టీ నేతలపై కేసుల ఉపసంహరణపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. అయితే దీనికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంపై న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు వారా ల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. కాగా 278మందిపై కేసులు ఉపసం హరిస్తూ చంద్రబాబు సర్కార్ 132 జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. కేసుల ఉపసంహరించినవారి జాబితాలో స్పీకర్, డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు, టీడీపీ నేతలు ఉన్నారు.కాగా చంద్రబాబు సర్కార్ దొడ్డి దారిన జీఓలు విడుదల చేసి టీడీపీ నేతలపై ఉన్న కేసులు రద్దు చేయడంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. టీడీపీ నేతలపై కేసులను ఉపసంహరిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులను ఆయన న్యాయస్థానంలో సవాల్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన జీఓలను కొట్టేయాలని ఆర్కే పిటీషన్‌లో కోరారు.

## సాగునీటి ప్రాజెక్టులపై పూటకోమాటా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సాగునీటి ప్రాజెక్టులపై టీఆర్ఎస్ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారని మాజీ మంత్రి డీకేఅరుణ అన్నారు. ప్రాంతాల మధ్య వివాదాలు సృష్టిం చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో విపక్షాలు చేపట్టిన మహాధర్నాలో డీకే అరుణ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులపై పూటకో మాట మాట్లాడుతూ ప్రజల్లో వైషమ్యాల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. మహబూబ్‌నగర్ నుంచి నల్గొండకు నీళ్లు ఇవ్వొద్దని ఎవరూ అనలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రాంతాల మధ్య చిచ్చురేపుతూ రాజకీయలబ్ధి పొందాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని డీకే అరుణ ధ్వజమెత్తారు.

## రైతు సంఘాలకు రూ.6500 కోట్లు : మంత్రి ఈటల



కరీంనగర్,మేజర్‌న్యూస్: జిల్లాలో జడ్పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి ఈటల, కాంగ్రెస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో మంత్రి ఈటల మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాన్ని సంఘటిత రంగంలోకి తీసుకొచ్చేందుకు గ్రామ సమైక్య సంఘాలు ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. మద్దతుధర కోసం రైతుసంఘాలకు రూ. 6500 కోట్లు ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు.వచ్చే జూన్ నాటికి కరీంనగర్ జిల్లా వాటర్ హబ్‌గా మారనుందని ఈటల చెప్పుకొచ్చారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామన్నారు. 15 -18 శాతం రుణాల్లో అక్రమాలు జరిగినా రైతులను ఇబ్బందులు పెట్టొద్దని రుణమాఫీ చేసిన విషయాన్ని మంత్రి ఈటల ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## సర్కారు నిర్ణయాన్ని స్వాగతించిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

కరీంనగర్,మేజర్‌న్యూస్: ఎకరాకు రూ.4 వేల పెట్టుబడి నిర్ణయాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి స్వాగతించారు. మంగళవారం నాడు కరీంనగర్ జిల్లాలో జడ్పీ జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సమైక్య సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు కావాలన్నారు. ఎన్నుకునే స్వేచ్ఛ రైతులకే ఇవ్వాలని అధికార పార్టీకి ఆయన సూచిం చారు.రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమం కోసం పని చేయాలన్నారు. ఇప్పటి వరకు రైతులకు 30 శాతం మాత్రమే రుణాలిచ్చారని జీవన్ రెడ్డి ఈ సందర్భంగా సమావేశంలో తెలిపారు. కాగా మద్దతుధర కోసం రైతు సంఘాలకు రూ. 6500 కోట్లు ఇస్తామని మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## క్వింటా పెసర్లకు కనీస మద్దతు ధర 5,572 ప్రకటించాలి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలోని పెసర్ల కొనుగోలుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్‌కు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి హరీష్‌రావు మంగళవారం లేఖ రాశారు. క్వింటాలు పెసర్లకు కనీస మద్దతు ధర రూ. 5,572 ప్రకటించాలని కేంద్రమంత్రికి హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు. తెలంగాణను ప్రత్యేకంగా పరిగణించి పెసర పంటను కొనుగోలు చేయాలని లేఖలో పేర్కొన్నారు. జాతీయ నోడల్ ఏజెన్సీల ద్వారా పెసర్ల సేకరణ చేపట్టాలని కోరారు. రాష్ట్రంలోని 0.89 లక్షల హెక్టార్లలో పెసర పంట సాగు అవుతుందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో పెసర దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. అక్టోబర్ 1 నుంచి పెసర్లు మార్కెట్‌లోకి రానున్నాయని మంత్రి హరీష్‌రావు లేఖలో పేర్కొన్నారు.



## తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల నిరాహార దీక్ష

### తక్షణమే ఉద్యోగుల విభజన చేయాలి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః మింట్ కంపౌండ్‌లో తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు నిరాహార దీక్ష చేపట్టారు. విద్యుత్ ఉద్యోగుల విభజన తక్షణమే చేపట్టాలని, ఏపీ స్థానికత ఇంజినీర్లను ఏపీ విద్యుత్ సంస్థలు తీసుకోవాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన జరిగి మూడేళ్లు దాటుతున్నా సీమాంధ్రకు చెందిన ఉద్యోగులను ఏపీ ప్రభుత్వం తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఇంకా సీమాంధ్ర ఉద్యోగుల ఆధిపత్యాన్ని కొనసాగిం చేందుకు జరుగుతున్న కుట్రలను ఎండగట్టారు. ఏపీకి వెళ్లాల్సిన ఉద్యోగులు వెళ్లకపోవడం వల్ల ప్రమోషన్లలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.



## 1 నుంచి విమోచన యాత్ర ప్రారంభం

### విమోచన కమిటీ చైర్మన్ వర్ధన్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 1నుంచి 7వతేదీ వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన యాత్ర జరగనుందని తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ వర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుందన్నారు. అలాగే ఓవైసీ సోదరుల మెప్పుకోసమే తెలంగాణ విమోచన ఉత్సవాలను ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించడం లేదని ఆయన విమర్శించారు. గతంలో ఉద్యమసమయంలో తెలంగాణ విమోచన ఉత్సవాల్ని అధికారికంగా నిర్వహించాలన్నకేసీఆర్, అధికారంలోకి వచ్చిన తరువాత ఎందుకు మాట మారుస్తున్నారని ప్రశ్నించారు.

## కాకినాడ ఎన్నికల్లో స్వల్ప ఘర్షణ

### బీజేపీ,వైసీపీ కార్యకర్తలు వాదులాట

కాకినాడ,సూర్యప్రతినిధి: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పలు చోట్ల బీజేపీ, వైసీపీ కార్యకర్తలు వాదులాటకు దిగారు. దీంతో అక్కడ కొద్దిపాటి ఉద్రిక పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ అభ్యర్థి కంపర రమేష్ బీజేపీ కార్యకర్తలపైకి దూసుకెళ్లడం అదే సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోమువీర్రాజు కూడా రంగంలోకి దిగడంతో పరిస్థితి చేయి దాటింది. 9వ డివిజన్లో బీజేపీ నేతలు డబ్బులు పంచుతున్నారంటూ వైసీపీ నేతలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని సోదాలు చేశారు. డబ్బులు పంచడం అవాస్తవం అని తేలడంతో పోలీసులు వారిని విడిచిపెట్టారు. దీంతో ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు నిరసనకు దిగారు. వైసీపీ కార్యకర్తలు స్లిప్పులు పంచుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని బీజేపీ నేతలు మండిపడ్డారు. దీంతో ఇరు వర్గాలు తోపులాటకు దిగాయి.ఇదే సమయంలో వైసీపీ అభ్యర్థి కంపర రమేష్ దూసుకొచ్చి పోలీసుల సాక్షిగా బీజేపీ వారిపై దాడికి దిగాడు. దీంతో బీజేపీ కార్యకర్తలు భయంతో చెల్లాచెదు రయ్యారు. ఈలోగా అటుగా ఎమ్మెల్సీ సోమువీర్రాజు వచ్చారు. ఆయనతో తిరిగి సమీకృతులైన బీజేపీ కార్యకర్తలు వైసీపీ కార్యకర్తల వెంటపడ్డారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదు : రావుల



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సీఎం కేసీఆర్ కళ్ల ముందు కలల ప్రపంచాన్ని చూపిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు హెచ్చుమీరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై హైద రాబాద్ టీడీపీ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారంనాడు హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహి ంచింది. ఈ ధర్నాలో ఆయన రావులతో పాటు పలువురు రాష్ట్ర నేతలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ మియాపూర్ భూకుంభకోణం, నయీం కేసు, డ్రగ్స్ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెబుతున్నా ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చినా నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన తెదేపా నేతలను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ధర్నాలో పార్టీ రాష్ట్ర నేత సాయిబాబాతో పాటు నగర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోటుగాడు...అనుభవజ్ఞుడు కాదు

- సీఎం బాబుపై వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని విమర్శ
- దమ్ముంటే 175 స్థానాల్లో పోటీకి రావాలి
- సొంత నియోజకవర్గంలో గెలవలేక చంద్రబాబు సొల్లు కబుర్లు
- చంద్రబాబులా దొంగదారులు వెతుక్కునే వ్యక్తి కాదు జగన్
- బాబు పాలనకు నూకలు చెల్లాయి
- 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చి తీరుతుంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సీఎం చంద్రబాబు నాయుడు అనుభవజ్ఞుడు కాదు పోటుగాడు కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొడాలి నానీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి వల్లే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలిచిందన్న చంద్రబాబు వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. సొంత నియోజకవర్గంలో గెలవలేకపోయిన ఆయన సొల్లు చెబుతున్నారని మండిపడ్డారు. దమ్ము, ధైర్యం ఉంటే 20మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని చంద్రబాబుకు సవాల్ విసిరారు. ఇంకా దమ్ముంటే 175 స్థానాల్లో పోటీకి రావాలన్నారు. అప్పుడు తాము రెఫరెండంగా స్వీకరిస్తామని అన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. "చంద్రబాబు పోటుగాడు కాదు అనుభవజ్ఞుడు కాదు. ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండు ఎంపీ స్థానాల్లో డిపాజిట్ కోల్పోయాడు. 44 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగితే 21చోట్ల చంద్రబాబు డిపాజిట్ కోల్పోయారు. పది స్థానాలతో మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నికలో 250మందికి పోస్టల్ బ్యాలెట్స్ ఇస్తే 39మంది పంపారు అవి కూడా చెల్లలేదు. అంటే ఉద్యోగులు వాళ్ల నిరసనను ఈ విధంగా తెలిపారు.
ఇప్పటివరకూ నారావారిపల్లెలో ఎనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే మూడుసార్లు మినహా అన్నిసార్లు ఓడిపోయారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఆయన సొంత నియోజకవర్గంలో నాలుగుసార్లు ఎన్నికలు జరిగాయి. ఒక్కసారి కూడా టీడీపీ గెలవలేకపోయింది. కానీ చంద్రబాబు సొల్లు చెబుతారు. ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీతో పోరాటం చేశానంటాడు. మనం వింటే బ్రిటీష్ వారితో కూడా పోరాటం చేశానని సొల్లు చెబుతారు. ఇందిరాగాంధీ ఆదేశిస్తే ఎన్టీఆర్‌పై కూడా పోటీ చేస్తానన్న నీచ చరిత్ర చంద్రబాబుది. అని తూర్పారబట్టారు. జగన్ పోరాట యోధుడు. ఓ ఎమ్మెల్యే, ఎంపీతో మొదలైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టే స్థాయికి అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. బాబు పాలనకు నూకలు చెల్లాయి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చి తీరుతుంది. ఎన్ని సమస్యలు, కష్టాలు వచ్చినా అన్నమాట మీద నిలబడే వ్యక్తి. మాట తప్పని, మడమ తిప్పని పోరాట యోధుడు. చంద్రబాబులా దొంగదారులు వెతుక్కునే వ్యక్తి కాదు. అలాంటి వ్యక్తిపైనా విమర్శలా. మా పార్టీ గుర్తుపై గెలిచినవారా మా నాయకుడిన విమర్శించేది. మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలి. నంద్యాల వైసీపీ సీటు కాబట్టే పోటీ చేశాం. చంద్రబాబు ధన, అంగబలం ఉపయోగిస్తాడని తెలిసి కూడా బాబు మాదిరిగా దొంగదారులు చూసుకోకుండా పోటీ చేసి పోరాటం చేసిన యోధుడు జగన్. చంద్రబాబు 1999లో బీజేపీతో కలిసి పోటీ చేస్తే 43 శాతం, 2004లో 37 శాతం, 2009లో 28 శాతం. ఆ తరువాత బై ఎలక్షన్ లో 22 శాతం. 2014 మొన్నటి ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంతో కలుపుకొంటే 31 శాతం. చంద్రబాబు పార్టీ రోజురోజుకు తరుగుతుంది. చంద్రబాబుకు ఇంత రాజకీయ అనుభవం ఉండి అంత పోటుగాడైతే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 44చోట్ల ఎందుకు గెలుచుకోలేకపోయాడు. బొబ్బిలి నుంచి టీడీపీ పార్లమెంట్ సభ్యుడు చనిపోతే వాళ్ల అబ్బాయిని పెట్టి ఎన్నికల్లో పోటీ చేశాడు. కాంగ్రెస్ అభ్యర్థి బొత్స ఝాన్సీ చేతిలో ఘోరంగా ఓడిపోయాడు. రాష్ట్రంలో, కేంద్రంలో ఉప ఎన్నికలు జరిగితే 99శాతం అధికారానికే అవకాశం ఉంటుందని కొడాలి నాని అన్నారు.
డేరా బాబా గురువే చంద్రబాబా..
డేరా బాబా గురువు చంద్రబాబా. నీపై సీబీఐ విచారణ జరిపితే జీవితాంతం జైల్లోనే ఉంటావు. చంద్రబాబు నమ్మకద్రోహి, దొంగ అని స్వయంగా ఎన్టీఆరే చెప్పారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావును అడిగినా చెబుతారు. చంద్రబాబు సోదరుడు రామ్మూర్తిని అడిగినా చెబుతారు అని ఎమ్మెల్యే నాని ధ్వజమెత్తారు

## పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్, అరుణలే అడ్డంకి : ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డి, రాష్ట్ర మాజీమంత్రి డీకే అరుణ అడ్డుపడుతున్నారని టీఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు జైపాల్‌రెడ్డి పాల మూరు తాగునీటి సమస్యను పట్టించు కోలేదని విమర్శించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగంగా జరుగుతుంటే కాంగ్రెస్ నేతలు చూసి ఓర్వలేక పోతున్నారని, భూదందాలు కట్టడి చేయడానికే భూ రికార్డుల ప్రక్షాళన అని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. టీఆర్ఎస్, బీజేపీ సంబంధాలపై జైపాల్‌రెడ్డి వ్యాఖ్యలు దారుణం అన్న ఆయన, బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా అబద్ధాలు చెబితే ముఖ్యమంత్రి కేసీఆర్ కడిగి పారేసిన విషయం జైపాల్‌కు తెలియదా అని ప్రశ్నించారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

కర్నూలు, మేజర్‌న్యూస్ః నంద్యాల ఉపఎన్నికలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. కర్నూలులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ విచ్చలవిడిగా డబ్బులు పంచాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు బదులు ఎవరు ఎక్కువ ఖర్చు పెడితే వారికే పదవులు ఇస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు.

## ఆఖరి శ్వాస వరకూ జై జగన్ అంటూనే ఉంటా : ఎమ్మెల్యే రోజా



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఆఖిరి శ్వాస వరకు జై జగన్ అంటూనే ఉంటానని వైసీపీ ఎమ్మెల్యే రోజా పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ పరాజయం పాలైన నేపథ్యంలో ఎమ్మెల్యే రోజా తన ఫేస్ బుక్ ఖాతా ద్వారా స్పందించారు. గెలుపైనా, ఓటమైనా, చావైనా, బతుకైనా అనే క్యాప్షన్ తో మొదలు పెట్టి నాన్న ఆశయాలే శ్వాసగా బతికావు. నాన్నపై కుట్రలను సహించక దేశాన్ని శాసించే నియంత మెడలు వంచి, నమ్ముకున్న మా కోసం దమ్మున్న నాయకుడిగా నాన్న పేరుతో పార్టీ పెట్టావు. దొంగ హామీలు ఇవ్వలేదు, కుల రాజకీయాలు చేయలేదు, వేరొకరి ప్రభతో వెలగాలనుకోలేదు. సింహంలా సింగిల్ గా నిలిచావు. ప్రతి నిమిషం ప్రజల కోసం పోరాటం చేస్తున్నావు. జగనన్నా, నీ వెంటే మేముంటాము, ఈ పోరాటంలో మేము సైనికులమవుతాము! అని పేర్కొన్న రోజా, ఆఖరి శ్వాస వరకూ జై జగన్ అంటూనే ఉంటా! అని ముగించారు.

# కాలం చెల్లిన బస్సుల స్థానంలో మరో 1500 బస్సుల కొనుగోలు



- మినీ బస్సులు, ఐటీ సేవలు విస్తృతికి ప్రాధాన్యత
- ముంబాయి తరహాలో మెట్రోతో ఆర్టీసి అనుసంధానం
- ఒకటి, రెండు అంశాలు మినహా విభజన ప్రక్రియ పూర్తి
- ఎక్కడి ఆస్తులు అక్కడే
- మంత్రి మహేందర్ రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాలం చెల్లిన బస్సుల కు స్థానంలో మరో 1500 కొత్త బస్సుల కొనుగోలు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నివేదిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సచివాలయంలో టీఎస్ ఆర్టీసీ పనితీరు పై , సంస్థ చైర్మన్ సోమారపు సత్యానా రాయణ, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీల్ శర్మ, ఎండీ రమణారావు తదితరులతో కలిసి ఆయన సమీక్షించారు.
రీజియన్ ల వారిగా, సర్వీస్ ల వారిగా, ప్రభుత్వం నుంచి రావాల్సిన రాబడులు, నష్టాల ఆర్టీసీ స్థితిగతులను మంత్రి ఆరా తీశారు. 96 డిపోల పరిధిలో ఏటా 480 కోట్ల నష్టం వస్తున్నా, ఆర్టీసీ సేవలను మరింత విస్తరిస్తూనే నష్టాలను తగ్గించి లాభాల్లో నడుపుదామని, దానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గతంలో ఏ ప్రభుత్వం అందించని స్థాయి లో సీఎం కేసీఆర్, రెండు వేల కోట్లు అందించటంతో సంస్థ పరిస్థితి మెరుగైందని చెప్పారు.
కొత్త బస్సుల కొనుగోలులో మినీ బస్సులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఏపీ తో పాటు దేశంలోని ఇతర ప్రజా రవాణా వ్యవస్థ పోలిస్తే, టీఎస్ ఆర్టీసీ స్థాయి మెరుగుగానే ఉందని మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం 27 డిపోలు లాభాల్లాలో ఉండగా, మరో 56 డిపోలు గరిష్ఠంగా నష్టాలను తగ్గించాయని త్వరలో వాటిని లాభాలబాటలోకి నడిపిస్తామన్నారు. కరీంనగర్, రంగారెడ్డి రీజియన్ లు లాభాల్లో ఉండగా మహబూబ్ నగర్, మెదక్ రీజియన్లు భారీ నష్టాల్లో ఉన్నాయని, వాటిని తగ్గించాలని సూచించారు. సంస్థ నష్టాల్ని తగ్గించేందుకు శ్రమిస్తున్న కార్మికుల కృషి అభినందనీయంమని మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.
టీఎస్ ఆర్టీసీ 5.45 కేఎంపీఎల్ తో , కేవలం 0.07 ప్రమాదాల రేషియోతో దేశంలో నే ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. 1100 పాత బస్సుల స్థానంలో కొత్త బస్సుల కొనుగోలు కోసం మరిన్ని నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి నివేదిద్దామని చెప్పారు. వజ్ర సర్వీస్‌ల పనితీరు మెరుగైందనీ, కరీంనగర్, రామగుండంలకు వజ్ర సేవలను విస్తరిస్తామని తెలిపారు.
ఐటీ సేవలను మరింత విస్తరించు కోవాలని సూచించారు. ఓఆర్ రోజుకు 93 లక్షల కి.మి నుండి కోటీ 4 లక్షల కి.మి కు పెరగటంలో సంస్థ పనితీరు మెరుగైన వైనం విధితమవుతుందన్నారు.ఆర్టీసీ సేవలు లేని గ్రామాలు రాష్ట్రం లో ఉండరాదనే లక్ష్యంతో పాటు మండల, జిల్లా, రాష్ట్ర రాజధానిని కలిపే ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ముంబాయి తరహాలోనే ఆర్టీసీని మెట్రోతో అనుసంధానం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఒకటీ , రెండు ఆస్తుల అంశాలు తప్పితే
విభజన ప్రక్రియ దాదాపు పూర్తయిందని మహేందర్‌రెడ్డి వెల్లడించారు. ఎక్కడి ఆస్తులు అక్కడే అని మంత్రి మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ఎప్పటికప్పుడు రాబట్టుకోవాలన్నారు. 60 కోట్ల నిధులతో ఆర్టీసీ బస్ స్టాండ్, డిపో లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న నిధులకు ఎంపిలు, ఎంఎల్ఏల నిధులు రాబట్టుకోవాలని చెప్పారు. సమీక్షాసమావేశంలో ఈడీలు రవిందర్, వేణు, స్వర్ణా శంకరన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయం చేయకపోతే పోరాటం : పవన్ కళ్యాణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ ఏజీ బీఎస్సీ విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే పోరాటం చేస్తామని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. ఏపీకి చెందిన ఏజీ బీఎస్సీ విద్యార్థులు మంగళవారం హైదరాబాద్ చేరుకుని పవన్ కళ్యాణను కలిశారు. జీవో 64ను నిలిపివేయాలని, జీవో 16ను కొనసాగించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తూ గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో తమ ఆందోళనకు మద్దతు కోరుతూ విద్యార్థులు పవన్ కళ్యాణ్ ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుంచి అన్ని వివరాలు తెలుసుకున్న పవన్ కల్యాణ్ మాట్లాడుతూ విద్యార్థుల డిమాండ్‌లో వాస్తవం ఉందని, సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఒకవేళ విద్యార్థులకు న్యాయం చేయకపోతే పోరాటం చేస్తామని ప్రకటించారు.

## అర్జున్‌రెడ్డి సిన్మా ద్వారా ఏం సందేశం ఇవ్వదల్చారు?



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అర్జున్ రెడ్డి సినిమాలో విపరీతంగా డ్రగ్స్ తీసుకుంటారని, ఇలాంటి సినిమాలు తీసి ప్రేక్షకులకి ఏం చెప్పదల్చుకున్నారని కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వీ.హన్మంతరావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్, అర్జున్ రెడ్డి సినిమా చూసి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బయట డ్రగ్స్ తీసుకున్నవారి పై చర్యలు అంటున్న రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సినిమాలో డ్రగ్స్ తీసుకున్న వారిని ప్రోత్సహించే విధంగా, సినిమా బాగుంది అనడంలో ఉద్దేశ్యం ఏమిటని అని ప్రశ్నించారు. ఈ సినిమాకు కేటిఆర్ ఎందుకు సపోర్ట్ చేస్తున్నాడో తేలిపోయిందన్నారు. అర్జున్ రెడ్డి సినిమా చూసి యువత చెడిపోతున్నారని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సినిమా లో ర్యాగింగ్ చేసి పెళ్లి కాకముందే ప్రెగ్నెంట్ చేశారని, మందు తాగి 300 మంది పేషంట్లకి వైద్యం చేశా అని హీరో, సినిమాలో ఒప్పుకున్నారని దీంతో యువతకు ఏం సందేశాన్ని ఇవ్వదల్చారని వీహెచ్ నిలదీశారు.
ఇలాంటి సినిమాలు చూసి బయట వున్న వైద్యులు కూడా మద్యం తాగి వైద్యం చేస్తారేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సినిమాని థియోటర్‌కు వెళ్లి చూడడం ద్వారాయువత కి కేటిఆర్ ఎం చెప్పదల్చుకున్నాడని ప్రశ్నించారు. తన బంధువు అయినందుకే సినిమా చూసి బాగుంది అని మంత్రి కేటీఆర్ అంటున్నారా? అని ప్రశ్నించారు. సినిమా పై సెన్సార్ బోర్డు, కమిషనర్ మహేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశానన్న వీహెచ్, ఇలాంటి సినిమాలని సెన్సార్ బోర్డ్ నిషేధించాలని డిమాండ్ చేశారు.

## మైనార్టీలకు ప్రభుత్వం చేసిందేమీలేదు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో చేస్తున్నామని గొప్పలుపోతున్నా టీఆర్ఎస్ నేతలు ఆచరణలో మాత్రం చేసిందేమీ లేదని కాంగ్రెస్ శాసనసభ్యుడు, సీఎల్పీ విప్ సంపత్ అన్నారు. ప్రభుత్వం నుంచి మైనారిటీలకి ఎలాంటి సహాయం అందడంలేదన్నారు. గత మూడు సంవత్సరాలుగా మైనార్టీలకు ఫీజు రియంబర్స్‌మెంట్ చేయలేదని ఆయన గుర్తు చేశారు. టీఆర్ఎస్ కీలక నేతల చుట్టూ తిరిగే నలుగురు నాయకులు మల్కాజిగిరిలో వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన 400 ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. ఆ భూమిలో ప్రస్తుతం ఆ నలుగురు నేతలు దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా రన్నారు. ఆ భూముల స్వాధీనం చేసుకునే విషయమై వక్ఫ్ బోర్డ్ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక చోట్ల భూములు అన్యా క్రాంతం అవుతుంటే ప్రభుత్వం సరిగా స్పందిచడం లేదని సంపత్ విమర్శి ంచారు. క్రిస్టియన్, ముస్లిం ప్రజలను ప్రభుత్వం మాయమాటలతో మోసం చేస్తోందని ఎద్దేవా చేశారు.

## వచ్చే ఎన్నికల్లో ఎంఐఎంతోనే పొత్తు, బీజేపీతో కాదు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గంగ, యమున తహజీబ్ మాదిరిగా ఎంఐఎంతో మాత్రమే తమపార్టీకి పొత్తు ఉంటుందని టీఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత, మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఏ ఎన్నికల్లోను బీజేపీతో తమకు పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 112అసెంబ్లీ, 16 పార్లమెంట్ స్థానాల్లో టీఆర్ఎస్ పోటీ చేస్తుందని చెప్పారు. మిగతా ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానం ఎంఐఎంకు కేటాయించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉన్నందున రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అంశాల వారిగానే తమ మద్దతు ఉంటుందని చెప్పారు.
టీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి ఏ ఒక్క నాయకుడు చేరబోరన్న ఆయన, కేవలం ఇదంతా మీడియాను అడ్డుపెట్టుకుని బీజేపీ ఆడుతోన్న మైండ్‌గేమ్ అని ఆయన విమర్శించారు.
60ఏళ్లుగా ఉమ్మడి పాలమూరు జిల్లాకు జరిగిన అన్యాయాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నదని చెప్పారు. సమైక్య పాలకుల హయాంలో ఉమ్మడి పాలమూరుజిల్లాలో లక్ష ఎకరాల ఆయకట్టుకు మాత్రమే సాగు నీరిచ్చారని తెలిపారు. తమ ప్రభుత్వం కేవలం మూడున్నర ఏళ్లకాలంలోనే పాలమూరు జిల్లాలో 4.5లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరికరించిందన్నారు. దేశ చరిత్రలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో 75సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని చెప్పారు. సంక్షోభం నుంచి వ్యవసాయరంగాన్ని గట్టెక్కించడం కోసం ప్రాజెక్టుల నిర్మాణం, పెట్టుబడి, ధాన్యానికి మద్దతు ధర అనే మూడు అంశాలతో ముందుకెళ్తున్నామన్నారు.

## నేటి నుంచి చేప పిల్లల పంపిణీ

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నేటి నుంచి ప్రారంభించనున్నట్లు పశుసం వర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాద వ్ తెలిపారు. సింగూరు ప్రాజెక్టులో చేప ప్లిలను వదిలి ఈ కార్యక్రమాన్ని ప్రారంభి ంచడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది 69.66 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో, రిజర్వాయర్లలో వదలడం జరుగుతుందని మంత్రి చెప్పారు. చేప పిల్లల పంపిణీకి సంబంధించి మార్గదర్శకాలిప్పటికే విడుదల చేసినట్టు వెల్లడించారు. చేపప్లిలను నీటిలోకి వదిలే ప్రక్రియ పారదర్శకత కోసం వీడియో తీయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 14,76,573 గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు మంత్రి తలసాని తెలిపారు. పంపిణీ చేసిన గొర్రెల అమ్మకం వంటివి ఖమ్మం, మహ బూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో చోటు చేసుకుంటే చర్యలు తీసుకు న్నామన్నారు.

# ఏపీ అసెంబ్లీ ప్రసారాలపై హైకోర్టులో పిటిషన్

### దాఖలు చేసిన వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారాల హక్కులను అడ్వాన్స్‌డ్ టెలీకమ్యూనికేషన్‌కు అక్రమంగా ఇచ్చారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణకు స్వీకరించిన హైకోర్టు రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వానికి, అడ్వాన్స్‌డ్ టెలీకమ్యూనికేషన్‌కు ఆదేశాలు జారీచేసింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లా డిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు పిలువకుండా స్పీకర్ ఆదేశాల మేరకు అడ్వాన్‌డ్ టెలీకమ్యూనికేషన్‌కు ఏపీ అసె ంబ్లీ ప్రత్యక్ష ప్రసార హక్కులను కట్టబెట్టారని తెలి పారు. ఈ హక్కులను ఎలా ఇచ్చారనే ఆర్టీఐ చట్టం కింద తాను అడిగానని, అందులో స్పీకర్ ఆదేశా లమేరకు 2018 చివరివరకు నామినేషన్ ప్రాతి పదికన సమయభావం వల్ల అడ్వాన్స్‌డ్ టెలీక మ్యూనికేషన్ సంస్థకు హక్కులు కేటాయిం చామని చాలా స్పష్టంగా చెప్పారని, కానీ, స్పీకర్ ప్రివిలేజ్ కిందకు ఇది రాదని చట్టాలు స్పష్టంగా చెపున్నాయని ఆయన వివరించారు. ప్రతిపక్షానికి, పాలక పక్షానికి సంధానకర్తగా వ్యవహరించాల్సిన స్పీకర్ తన విధులను నిర్వర్తించకుండా తమ సభ్యుల గొంతులను నొక్కివేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారాల హక్కుల కేటాయింపులో క్విడ్ ప్రో కో జరిగిందని ఆయన ఆరోపించారు. అడ్వాన్స్‌డ్ టెలీకమ్యూనికేషన్ సంస్థ వేమూరి రాధాకృష్ణ కొడుకు అయిన వేమూరి ఆది త్యకు చెందినదని, ఈ విషయాన్ని సాక్ష్యా ,దారా లతో సహా హైకోర్టు తెలియజేశామని చెప్పారు. నిబంధనలు పాటించకుండా, టెండర్లు పిలువ కుండా, కాంపిటేషన్ బిడ్డింగ్ లేకుండా ప్రసార హక్కులను కట్టబెట్టారని, ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకురాగా న్యాయస్థానం చాలా సానుకూలంగా స్పందించిందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు.

## బీమా పేరుతో రైతులను మోసం చేస్తున్న బిజెపి

### కిసాన్‌ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ చైర్మన్ జెట్టి గురునాధరావు

విజయవాడ, మేజర్‌న్యూస్ః బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతో ఆర్భాటంగా రైతులకు మేలు చేస్తామని (పిఎంఎల్‌బివై) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని 2016 ఖరీఫ్ సీజనలో ప్రారంభించిన ఈ పథకం కింద రైతులకు ఇంత వరకు బీమా అందలేదని ఆంధ్రప్రదేశ్ కిసాన్‌ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ చైర్మన్ జెట్టి గురునాధరావు పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారంనాడొక ప్రకటన విడుదల చేశారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరీతో రైతుపరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఎం.ఎస్. స్వామినాధన్ సిఫారసులను అమలు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ఫసల్ బీమా యోజన పేరిట రూ.5,077.13 కోట్లు ప్రీమియం క్రింద సుమారు రూ.8.61 లక్షల రైతుల దగ్గర నుంచి వసూలు చేశారన్నారు. రబీకి రూ.1,039.23 కోట్లు ప్రీమియం క్రింద సుమారు లక్షా 38 వేల మంది రైతుల దగ్గర వసూలు చేశారు. ఈ ఇన్సూరెన్స్ కంపెనీలు ఒక్క రూపాయి కూడా చెల్లింపు జరగలేదని సమాచారం అన్నారు. దురదృష్టకరమేమిటంటే మేము సమాచారం అడిగితే బీమా చేసిన రైతులకు పంటనష్టం చెల్లించేందుకు గాను సంబంధిత బీమా సంస్థలు లెక్కలు పూర్తి చేస్తున్నారని, ఆ లెక్కలు పూర్తి అయిన తరువాత బీమా చెల్లింపులు జరుగుతాయని సంవత్సరం నుంచి చెబుతూనే ఉన్నారన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న విపక్షాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మండిపడ్డారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చుతుంటే హర్షించాల్సింది పోయి కాంగ్రెస్ నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బెస్ట్ లీడర్‌షిప్ అవార్డుపైనా విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్‌కు బెస్ట్ లీడర్‌షిప్ అవార్డు దక్క డంపై విమర్శలు చేసి కాంగ్రెస్ నేతలు ప్రజల్లో చులకన అయ్యారన్నారు. 60 ఏళ్లుగా కుంటుపడిన వ్యవసాయాన్ని గాడిన పెట్టేందుకు కేసీఆర్ కృషి చేస్తున్న కృషిని గుర్తించి అవార్డు అందజేయడం జరిగిందన్నారు.
ముదిగొండలో తొమ్మిది మంది రైతులను కాల్చి చంపిన కాంగ్రెస్ నేతలు, బషీర్‌బాగ్ అమరులకు నివాళులర్పించడం దురదృష్టకరమని కర్నె ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

"ఆరు దేశాలతో ఉన్న 11 సరిహద్దు తగాదాలను ఓపికతో సానుకూలంగా పరిష్కరించుకున్న చైనా, ఇండియా విషయంలోన ఇప్పటివర కూ ఆ దారిలో నడుస్తున్న సంకేతాలు కనిపించక పోగా, డోక్లాం విషయంలో మాత్రం మెట్టుదిగింది. భారత్ విషయంలో సరిహద్దు తగాదాలను పరిష్కరించుకోకపోగా సరిహద్దులను దాటుతూ తరచూ చీకాకులు కలిగిస్తూ వచ్చి చైనా, డోక్లాం ఉద్రిక్తతల విషయంలో నిన్నటి వరకూ కంటిమీద కునుకులేకుం డా చేసి, ఇప్పుడు సైన్యాన్ని వెనక్కు తీసుకుంది. ఈ విషయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చతురతే పనిచేసిందనడంలో సందేహం లేదు. భారత సరిహద్దు వైపు తరచూ దూసుకువస్తున్న చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ తీవ్ర ఉద్రిక్త తలను పెంచగా, వేచి చూసే ధోరణితో పాటు, దౌత్య పరమైన ఒత్తిడి తేవాలని మోదీ చేసిన ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయి. నిత్యమూ మోదీని విమర్శి స్తుండే సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతలు సైతం మోదీ చేసిన పనిని మెచ్చుకోకుండా ఉండలేకపోయారంటే ఆయన చతురతను అర్థం చేసుకోవచ్చు."

## మెట్టు దిగిన పొరుగు దేశం

ఆరు దేశాలతో ఉన్న 11 సరిహద్దు తగాదాలను ఓపికతో సానుకూలంగా పరిష్కరించుకున్న చైనా, ఇండియా విషయంలోన ఇప్పటివర కూ ఆ దారిలో నడుస్తున్న సంకేతాలు కనిపించక పోగా, డోక్లాం విషయంలో మాత్రం మెట్టుదిగింది. భారత్ విషయంలో సరిహద్దు తగాదాలను పరిష్క రించుకోకపోగా సరిహద్దులను దాటుతూ తరచూ చీకాకులు కలిగిస్తూ వచ్చి చైనా, డోక్లాం ఉద్రిక్తతల విషయంలో నిన్నటి వరకూ కంటిమీద కునుకులేకుం డా చేసి, ఇప్పుడు సైన్యాన్ని వెనక్కు తీసుకుంది. ఈ విషయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చతురతే పనిచేసిందనడంలో సందేహం లేదు. భారత సరి హద్దు వైపు తరచూ దూసుకువస్తున్న చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ తీవ్ర ఉద్రిక్త తలను పెంచగా, వేచి చూసే ధోరణితో పాటు, దౌత్య పరమైన ఒత్తిడి తేవాలని మోదీ చేసిన ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయి. నిత్యమూ మోడీని విమర్శి స్తుండే సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతలు సైతం మోడీ చేసిన పనిని మెచ్చుకోకుండా ఉండలేకపోయారంటే ఆయన చతురతను అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి గత సంవత్సరంలో తూర్పు కెమాంగ్ జిల్లాలోని భారత భూభాగంపై చైనాకు చెందిన దాదాపు 250 మంది పీఎల్ఏ సైనికులు కొన్ని రోజులు గడిపిన ఘటన నుంచి, నిన్నటి డోక్లాం వరకూ, చైనా అన్ని కార్యకలాపాలపై భారత రక్షణ శాఖ అధికారులకు పూర్తి సమాచారం ఉంది. అయితే, ఇటువంటి చొరబాట్లు ఏ పుష్కరానికో ఒకటి జరుగుతున్నాయి కాబట్టి, భారత సైనికులు అప్రమత్తంగా లేరు. భారత్ ఏమరుపాటుగా ఉండటం గమనించిన చైనా ఆర్మీ ఈ సాహసం చేసింది.అయితే ఇది తాత్కాలిక ఉల్లంఘనేనని, ఇలా జరగడంపై చైనాకు తమ నిరసన తెలియ చేస్తా మని రక్షణ శాఖ అధికారులు తొలుత చెప్పినా, ఆపై చైనా రహదారి నిర్మాణా నికి పూనుకోవడంతో పరిస్థితి విషమించింది. భారత్‌తో కయ్యానికి చైనా కాలు దువ్వుతూనే సంకేతాలు వెలువడ్డాయి. దీనికి బలమైన కారణాలు ఉన్నాయి. అణు సరఫరాదారుల కూటమి (ఎన్ఎస్‌జి)లో సభ్యత్వం కోసం భారత్ కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ ఉన్నది. భారత్ చేస్తున్న ఈ ప్రయత్నాలకు అమెరికా తన సంపూర్ణ మద్ద తు ఇస్తున్నది. తాను మద్దతు ఇవ్వడమే కాకుండా మెక్సి కో, ఇటలీ, స్విట్జర్లాండ్, జపా న్ తదితర దేశాల నుంచి కూడా భారత్‌కు మద్దతు లభించేలా అమెరికా పావు లు కదిపింది. అమెరికా చేస్తున్న ఈ ప్రయత్నాలను చైనా ఆది నుంచి అడ్డు కుంటూనే ఉంది. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ), సమగ్ర అణు పరీక్షల నిషేధ ఒప్పందం (సీటీబీటీ)లపై సంతకం చేయని దేశాన్ని ఎన్ఎస్‌జిలో చేరనిస్తే ఆ గ్రూపులో సారూప్యత దెబ్బతింటుందని చైనా చెబుతున్నది. భార త్‌ను అడ్డుకోవడానికి ఈ అభ్యంతరం వ్యక్తం చేయడమే కాకుండా భారత్‌కు వ్యతిరేకంగా ఎన్ఎస్‌జిలో ఒక గ్రూపును కట్టడంలో కూడా చైనా కీలకపాత్ర పోషిస్తున్నది. అణు సరఫరాదారుల బృందంలోని న్యూజిలాండ్, ఐర్లాండ్, టర్కీ, దక్షిణాఫ్రికా, ఆస్ట్రియాలను కూడా భారత్‌కు వ్యతిరేకంగా తయారుచే యడంలో చైనా కీలక పాత్ర పోషించింది. 48 దేశాల ఎన్ఎస్‌జీ బృందం ఇప్పుడు చైనా పుణ్యమా అని రెండు గ్రూపులుగా చీలిపోయింది. భారత్‌ను అడ్డుకోవడమే కాకుండా ఎన్ఎస్‌జిలో పాకిస్తాన్‌కు సభ్యత్వం ఇవ్వాలని చైనా పట్టుపడుతున్నది. భారత్‌కు పూర్తి వ్యతిరేకంగా ఈ మధ్య కాలంలో తన వ్యవ హారాలను విస్తృతం చేసిన చైనా ఇప్పుడు సరిహద్దు నిబంధనలు కూడా ఉల్లంఘిస్తుండటం ఆందోళన కలిగించే అంశం. చైనా ఈ విధంగా చేయడా నికి మరో కారణం కూడా ఉంది. ఎక్సర్‌సైజ్ మలబార్ పేరుతో భారత్, అమెరి కాలు 1992 నుంచి బంగాళాఖాతంలో నౌకాయాన ప్రదర్శన నిర్వహిస్తూ వస్తు న్నది. భారత్ అణ్వస్త్రాలను పరీక్షించిన సంవత్సరం నుంచి అమెరికా ఈ ఎక్సర్‌సై జ్‌కు దూరంగా ఉండిపోయిం ది. అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రవాదులు దాడి చేసినపుడు భారత్ తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి ఉగ్రవాదంపై పోరాటానికి తన సంఘీభా వాన్ని వ్యక్తం చేసింది. ఆ తర్వాతి సంవత్సరం నుంచి మళ్లీ ఈ ప్రదర్శన ప్రారంభమైంది. తాజాగా జపాన్ కూడా ఈ ప్రదర్శనలో పాల్గొనేందుకు ముం దుకు వచ్చింది. ఈ పరిణామాలు చైనాకు కంటగింపుగా మారాయి. బంగాళా ఖాతంలో అమెరికా, జపాన్ యుద్ధనౌకలు మోహరించి ఉంటే తమ ఆటలు సాగవని చైనా భావిస్తున్నది. భారత్, అమెరికా, జపాన్ నావికా దళాలు ఎక్స ర్‌సైజ్ మలబార్ ప్రారంభించడానికి ముందు చైనా ఇలా ప్రవర్తించడం కూడా గమనార్హం. ఇక ఇటీవలి కాలంలో ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఉగ్ర వాదం సమస్య నుంచి పరిష్కారం లభించే దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నా లకు అడ్డుతగులుతున్న చైనాకు అంతే స్థాయిలో సమాధానం చెప్పడంలో భారత్ కృతకృత్యమైంది. ఉగ్రవాదంపై పోరాటం చేసేందుకు ప్రపంచ దేశాలు కదలిరావాలని భారత్ కోరుకుంటోంది. అందుకోసం ప్రధాని నరేంద్రమోదీ అంతర్జాతీయ వేదికలపై ఇప్పటికే పలుమార్లు పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై ఒక్కో దేశం ఒక్కో వైఖరి అవలంబించడం వల్ల సమష్టి కృషి లేక ఉగ్రవాద సంస్థలు పెట్రేగిపోతున్న మాట వాస్తవం. చాలా దేశాలు తమ శత్రుదేశాలపై దాడులు చేసే ఉగ్రవాదులను కాపాడే బాధ్యతను నెత్తికెత్తుకుంటున్నాయి. అందుకే ఉగ్రవాదంపై ఒకే మాట ఉండాలని భారత్ ఆది నుంచి కోరుకుంటు న్నది. పాకిస్తాన్ చాలా కాలంగా ఉగ్రవాద జైషేమహ్మద్ సంస్థను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నది. ఆ ఉగ్రవాద సంస్థ అధినేత మసూద్ అజ ర్‌ను పాకిస్తాన్ రక్షించుకుంటున్నది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తన ప్రాబ ల్యాన్ని విస్తరించుకునే క్రమంలో చైనా పాకిస్తాన్‌తో వ్యూహాత్మక స్నేహం నెరపు తున్నది. ఈ క్రమంలో పాకిస్తాన్ అభీష్టం మేరకు జైషే మహ్మద్ సంస్థను దాని అధినేతను కాపాడే పనికి చైనా సిద్ధపడింది. భారత్ అందించిన ఆధారాలతో మొత్తం 15 దేశాల ఐక్యరాజ్య సమితి కమిటీలోని 14 దేశాలు ఏకీభ వించాయి. జైషే మహ్మద్ సంస్థ దాని అధినాయకుడు మసూద్ అజర్ భార త్‌లో ఇప్పటికే పలు హింసాత్మక దాడులకు తెగబడ్డాడని, నిరంతరం ఉగ్రవా దులను తయారు చేసి భారత్‌పై పరోక్ష యుద్ధం చేస్తున్నాడని ఆయా దేశాలు అంగీకరించాయి. మంచి ఉగ్రవాదం, చెడ్డ ఉగ్రవాదమనే తేడా ఉండదని ఉగ్ర వాదులంతా ప్రపంచానికి శత్రువులేనని భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా కాలంగా చెబుతున్నా పాకిస్తాన్, చైనా లాంటి దేశాలు పెడచెవిన పెడుతూనే ఉన్నాయి. వారి దేశాలకు ఉగ్రవాదులైన వారిని పక్కదేశాలు ఆహ్వానిస్తే ఎలా ఉంటుందో చైనాకు ఇప్పుడు అర్థమైంది.

# బాల్యానికేది భరోసా?

**మోటె చిరంజీవి, సెల్ : 9949194327**

- **నేటి బాలలే రేపటి పౌరులు**
- **బాలలహక్కులకు భగం**
- **బాలలహక్కుల పరిరక్షణ భారత్‌లో తక్కువే**
- **బ్రూణహత్యల విషసంస్కృతి**
- **బాలల హక్కులను పాఠ్యాంశాలుగా చేర్చాలి**

నేటి బాలలే రేపటి పౌరులు, మరి అలాంటి బాలల హక్కులకు భంగం వాటిల్లుతుంది. బాలల వురోభివృద్ధి ప్రజా ప్రభుత్వాలనిధి అన్న నినాదం ఇప్పటిది కాదు. దీనికి అంతర్జాతీయంగా ఆరు దశాబ్దాల చరిత్ర ఉంది.

అభివృద్ధికి అవకాశం, హక్కుల్ని పరిరక్షించుకునే వాతావరణం పెద్దలకే కాదు, పిల్లలకూ కల్పించాలి. ఇదే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని 1956 నవంబర్ 20న ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ స్పష్టీకరించింది. తరువాత 3 ఏళ్ళకు "బాలల హక్కుల ప్రకటన" వెలువరించింది. అనంతరం అది ఒడంబిక రూపం సంతరించుకోవడానికి 30 సంవత్సరాలు పట్టింది. ఆ పత్రంపై 1989లో పలు దేశాలు సంతకాలు చేశాయి. 1990లో ఏర్పాటైన హక్కుల ఒప్పంద సదస్సులో ఐరాస సభ్యదేశంగా పాల్గొన్న భారత్, అదే పత్రంపై సంతకాన్ని 1992 వ సంవత్సరం డిసెంబర్ 11న చేసింది. దాదావు పాతికేళ్ళ ప్రస్థానంలో బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించి భారత్‌లో మెరువుల కంటే మరకలే ఎక్కువ.ప్రపంచదేశాల ఒప్పంద పత్రంలోని 54 అధికరణలు బాలల హక్కులు, వాటిని అమలు చేయాల్సిన విధానాన్ని వివరిస్తు న్నాయి. ఇవేగాక భారతదేశంలో గల రాజ్యాంగంలోని పలు అధికరణలతో పాటు వివిధ చట్ట నిబంధనలు దేశవ్యాప్తంగా పిల్లలకు కల్పించాల్సిన ఆలంబన, వికాసం, సామాజిక భద్రత గురించి అంశాల వారిగా తెలియజేస్తున్నాము. ఇంట్లో, పాఠశాలలో, ఇతర చోట్ల అనేకమంది బాలలు హింస, దోపిడి, వేదిం వుల వంటి రకరకాల ఆకృత్యాల బారిన పడుతున్నారు. వాటి నుంచి కాపాడి వెన్నుదన్నుగా నిలవాల్సిన సంరక్షణ నిలయాలు కారాగారాల్ని తలపిస్తుంటే, బాధిత బాలలకు ఇక దిక్కెవరు?

జార్ఖండ్ రాష్ట్రంలో గల రాంచీలోని హతీయా ప్రాంతంలో పదేళ్ళ క్రింత బయటపడిన ఒ ప్రభుత్వ సదనం వ్యవహారం తలచుకుంటే ఇప్పటికి ఒళ్ళు గగుర్పొడుతుంది. అక్కడ ఆశ్రయం లేని పొందుతున్న బాలికలకు ప్రతిరోజూ నరకయాతనే! గాలి, వెలుతురు ప్రసక్తే లేని గదులు, వాటికి నిర్వాహకులు గంటల తరబడి తాళాలు బిగించి ఉంచేవాళ్ళు పిల్లల గదులు చీకటిగా ఉండి ఆ గదుల్లోనే చాలీ చాలని అన్నం పెట్టడం, అది సరిపోక ఆకలితో అలమటించే వాళ్ళు పిల్లలు, కొంతమంది పిల్లలైతే ఆకలిని తట్టుకోలేక ఏడ్చేవాళ్ళు. పిల్లలకు వ్యాధులు, బాధలు చుట్టుముట్టినా పట్టించుకునే దిక్కే ఉండేది కాదు. ఖైదీల్లా పడి ఉంటున్న ఆ అమ్మాయిల పరిస్థితి హృదయ విదారక స్థితి ఓ స్వచ్ఛంధ సేవాసంస్థ కార్యకర్తల రంగప్రవేశంతో వెలుగులోకి వచ్చి, దేశవ్యాప్త సంచలనం సృష్టించింది. ఈ విషయం ఝార్ఖండ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దృష్టికి వెళ్ళడంతో డొంకంతా కదిలింది. న్యాశాఖాధికారులతో నియమితులైన ప్రత్యేక బృందం సత్వర పరిశీలన జరిపి, హైకోర్టుకు నివేదిక సమర్పించింది. హైకోర్టు ఆదేశాలతో నిద్రమత్తు వీడిన ఉన్నతాధికార యంత్రాంగం కదిలొచ్చి దిద్దుబాటు చర్యలు చేపట్టింది. 'ప్రభుత్వాలు కళ్ళు తెరవాలి' బాధ్యత తెలిసి మసలాలి అని బాలల హక్కుల్ని రక్షించాలే తప్ప భక్షించడం తగదు, అటువంటి పరిస్థితులు ఎక్కడ కనిపించినా ఏమాత్రం ఉపేక్షించకూడదు అని ధర్మాసనం 2005లో చేసిన వ్యాఖ్యలు ఇప్పటికే ప్రభుత్వాలకు వర్తిస్తాయనడం నిర్వివాదం.



బాలలపై నేరాల తీవ్రతను పరిశీలించినట్లయితే మధ్యప్రదేశ్‌లో 16.9% ఉత్తరప్రదేశ్‌లో 16.6%, ఢిల్లీ 10.5%, మహారాష్ట్ర 9.1% ఉంది. నమోదైన కేసుల్లో పెరుగుదల 54% ఉంది. నేర విధానాలపై పరిశోధించంగా అపహ రణలు అత్యధికంగా 42.3% అఘాయిత్యాలు 15.4% బాలికలపై ఆకృత్యాలు 12.7%, ఇతర నేరాలు చేసిన వారు 11%, లైంగిక దాడుల నుంచి రక్షణ పొందిన బాలలు 10% ఉన్నారు. ఇవేకాక ఇంకా చాలా రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. గర్భస్థ పిండం ఆడపిల్లదని తెలియగానే భ్రూణహత్యకు దిగ జారే విష సంస్కృతి ఇంకా తాండవిస్తోంది. జీవించే హక్కును అలా కాలరా యడంతోనే బాలల హక్కుల అణచివేత ప్రారంభమవుతోంది. అమ్మాయిలకూ, అబ్బాయిల్లా సమాన హక్కులు ఉంటాయని మానవతా విలువలు మంట కలిసిపోకుండా చూడాల్సింది ప్రభుత్వాలే అని, శిశు జననాలకు సంబంధించిన కేంద్రీకృత గణాంక వివరాల నమో తప్పనిసరి చేయాలని మరోసారి నొక్కి చెప్పింది. బడి ఊసే ఎరగని బాలబాలికలు 8.4 కోట్ల మంది ఉన్నారు. విద్య, ఆరోగ్యం, ఆహారం, ఇతర రంగాల్లోనూ పిల్లల ప్రస్తుత స్థితిగతులు అత్యంత దయనీయం. బాలల్లో 40 శాతంపైగా అక్రమ రవాణా ఉచ్చుల్లో చిక్కుకొంటు న్నారు. ప్రపంచవ్యాప్తంగా వందకోట్లమంది పైగా పిల్లలు పలురకాల కారణా లతో బాల్యానికి దూరమవుతున్నారని, 'యునిసెఫ్' నివేదిక తేల్చిచెప్పింది. ఇండియాలోని 63శాతం బాలలు ఆహార కొరతతో అలమటిస్తున్నారని, దాదావు మూడుకోట్ల మంది వీధిబాలలుగా బాధాకర జీవితాలు గడువుతున్నారని ఆ సంస్థ వెల్లడించింది. జాతీయ నేర గణాంకాల నమోదు సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) వివరాల ప్రకారం ఇండియాలోని 63 శాతం బాలలు ఆహార కొరతతో అల మటిస్తున్నారని, దాదావు మూడుకోట్లు మంది వీధిబాలలుగా బాధాకర జీవితాలు గడువుతున్నారని ఆ సంస్థ వెల్లడించింది. జాతీయ నేర గణాంకాల నమోదు సంస్థ (ఎన్.సీఆర్‌బీ) వివరాల ప్రకారం ఇండియాలో బాలల హక్కుల భక్షణ /నేరాల సంఖ్య ఏడేళ్ళ కాలంలో విపరీతంగా పెరిగింది. అవి 2008లో 22,500 ఆ తరువాత 2009లో 24,201, 2010లో 26,694, 2011లో 33,098 సంఘటనలు నమోదయ్యాయి. అనంతరం అవి 2012లో 38,172, 2013లో 58224, 2014లో 88,423 కావడం పెరుగుతున్న హక్కుల ఉల్లంఘనకు ఉదాహరణలు.

పిల్లల పట్ల ప్రభుత్వాలు చూపించాల్సిన ఆదరణ, కల్పించాల్సిన రక్షణలు హామీలకే పరిమితమవుతున్నాయని దస్త్రాల్లోనే మగ్గిపోతున్నాయని బాలల హక్కుల ఉద్యమకారుడు కైలాస్ సత్యార్థి పలుమార్లు ఆక్రోశించారు. బాల్యాన్ని కాపాడండి అని 1980 లలోనే ఉద్యమించిన ఆయన దృష్టిలో హక్కుల పరిర క్షణ కృషిలో బాలల తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సామాజిక సంస్థల ప్రతినిధుల పాత్ర ఎక్కడికక్కడ సమధికంగా ఉంటుంది.

పిల్లల హక్కుల పరిరక్షణ కేవలం ప్రభుత్వ అధికారంతోనే ముడిపడి ఉండదు. అలా అని ఆ సంరక్షణ పూర్తిగా ప్రభుత్వేతర సంస్థలకే వర్తించే ఏకైక బాధ్యత కాదు. అన్నింటికి మించి, బాలల హక్కుల్ని పరిరక్షించడమన్నది సామా జిక కర్తవ్యం. హక్కువిలువ తెలిసిన వారు ఎన్నడూ ఉల్లంఘించి ప్రవర్తిం చరు. ఇంటా బయట శారీరక, మానసిక దాడుల నుంచి ముందుగా బాలల్ని రక్షించేది వారి వ్యక్తీకరణ శక్తి దానికి పదును పెట్టేందుకే ఐరాసకు చెందిన బాలల అత్య వసర నిధి (యునిసెఫ్) మొదలు దేశదేశాల హక్కుల పరిరక్షణ సంఘాలు చైల్డ్ లైన్ వంటి ప్రభుత్వేతర సంస్థలు తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. హక్కులను పాఠ్యాంశాలుగా చేర్చాలని కేంద్రప్రభుత్వం భావించినా, హక్కులపై అవగాహన కార్యక్రమాల్ని నిరంతరం నిర్వహించాలని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సంకల్పించినా అదొక ముందడుగు. అది పరుగుగా మారినప్పుడే బాలల హక్కులకు రక్షక కవచమవుతుంది. అప్పుడే బాలల హక్కులు రక్షించినవారమవుతాము, అందరూ కూడా ప్రతిన పూని బాలల హక్కులను కాపాడుతారని ఆశిద్దాం!

# రాజకీయ రైతు సమితులు

**దుర్గం రవిందర్:9346454912**

- **రైతులను గులాబీమయం చేసేందుకే**
- **రైతు సమన్వయ సమితుల స్వరూపం**
- **అగ్రవర్ణాలకే ఎక్కువ అధికారం**
- **దళితులకు లబ్ది చేకూరేది కష్టమే**
- **భూములపై రికార్డులే లేవు ఇక పరిష్కారమెలా**

అన్నదాతలకు దన్నుగా నిలిచేందుకు అని చెబుతూ రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు టి ఆర్ ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇది ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆలోచన. రైతు సమన్వయ సమితులకు ఎన్నికైన సర్పంచ్,జాడ్పీటీ సిలు,ఎం పి పీలను కాదని విశేష అధికారాలను ఇవ్వాలన్నది సి ఎం ఉద్దేశ్యం. భూమి రికార్డులు,వివాదాలను పరిష్కరించే అది కారాన్ని కుడా రైతు సమన్వయ సమితులకు కట్ట బెట్టె ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు స్పష్టం అవుతున్నది. రైతులను సంఘటితం చేయడంలో రైతు సమ న్వయ సమితులు కీలకమైన పాత్ర పోషిస్తాయని టి ఆర్ ఎస్ పార్టి చెబుతు న్నది. దీనికి అనుగుణంగా గ్రామ, మండ ల, జిల్లా, రాష్ట్రస్థాయి రైతు సమ న్వయ సమితుల ఏర్పాటు, ఇందులో సభ్యుల సంఖ్య, ఎంపిక విధానం తదితర కీలక అంశాలతో ప్రభుత్వం ఆగస్ట్ 29న ఉత్తర్వులు జారీచేసింది. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి రైతు సమన్వయ సమితి సభ్యులు, కో–ఆర్డినేటర్ సభ్యుడిని నామినేటెడ్ పద్ధతిలో ఖరారు చేసే బాధ్యతను ఆయా జిల్లాలవారీగా ఇంచార్జీ మంత్రులకు అప్పగించారు. ఇంచార్జీ మంత్రుల పేర్లను సైతం జీవోలో పేర్కొ న్నారు. ఈ మొత్తం ప్రక్రియను సెప్టెంబర్ 9నాటి కి పూర్తిచేయాలని ఉత్తర్వుల్లో సూచించారు. –గ్రామ, మండల, జిల్లాల వారీగా రైతు సమన్వయ సమితులను సెప్టెంబర్ 9నాటికి పూర్తిచేయాలని నిర్ణయంను ప్రభుత్వం ప్రకటించింది. ప్రకటన భాగుంది కాని ప్రభుత్వ సామర్ధ్యాన్ని,చిత్తశుద్ధినే శంకించాల్సి న పరిస్థితి ఉంది.

తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం గత మూడేళ్ళలో రైతు కోసం తీసుకున్న అన్ని చర్యలను, రైతు సమగ్ర సర్వే తీరుతెన్నులు, ఎకరానికి ప్రతి సీజన్‌లో రూ.4వేల పెట్టుబడి, ప్రస్తుతం రైతు సమితుల ఏర్పాటు అంశాలను ఈ జీవోలో వివరించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమితుల్లో ఎంత మంది సభ్యులు ఉండాలన్న అంశాన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ఖరారు చేశారు. జిల్లా రైతు సమన్వయ సమితుల సమాహారంగా ఏర్పాటుచేయనున్న రాష్ట్ర రైతు సమన్వయ సమితి సభ్యుల ఎంపికను స్వయంగా ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తారట. రాష్ట్ర రైతు సమన్వయ సమితి కి 500కోట్ల రూపాయల మూలనిధి ఏర్పాటు చేస్తారు. కనీస మద్దతు ధర విషయంలో రైతులకు ఇబ్బం దులు తలెత్తినపుడు ఈ నిధులను రాష్ట్ర రైతు సమన్వయ సమితి వినియో గించుకునే వీలు కల్పిస్తునారు. కేసీఆర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాలో ఉన్న రైతుల సంఖ్య, సాగుచేస్తున్న పంటల వివరాల సేకరణకు వ్యవ సాయశాఖ రైతు సమగ్ర సర్వే ప్రారంభించింది. ఈ ఏడాది మే నుంచి జూలై వరకు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల ఇల్లకు వెల్లి వివరాలు సేకరిం చారు. కొన్ని ప్రాంతాల్లో రెవెన్యూపరంగా సమస్యలు ఎదురయ్యాయి. భూమి చట్టాల పై పని చేస్తున్న సమస్త లండేసా డైరెక్టర్ సునీల్ కుమార్ చెబుతున్న దానిని బట్టి తెలంగాణలో 50 శాతం పైగా భూములకు సరి అయిన పత్రాలు లేవు. భూమి యాజమాన్య హక్కుల పై నేటికి సగటు తెలంగాణా రైతుకు సరి అయిన అవగాహన లేదు.పాత పట్వారీలు,సీమాద్ర ప్రభుత్వ విలేజ్ అసిస్టెంట్



లు చేసిన అవక తవకల వళ్ళ తెలంగాణా లో భూమి రికార్డులు ఏ గ్రామం లోను సరిగ్గా లేవు. రికార్డ్ లలో పేరున్న వారికే 4000 రూపాయలు ఇస్తారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సీఎం కేసీఆర్ పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో గ్రామసభలు నిర్వహించి,రైతుల భూముల వివరాలను సేకరించారు. వీటి ఆధారంగా రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయనున్నారు. రికార్డులే సరిగ్గా లేనపుడు రైతు సమన్వయ సమితుల ఏర్పాటులో ఔచిత్యం,జస్టిఫికేషన్ ఎలా ఉంటుంది.

గ్రామ రైతు సమన్వయ సమితుల స్వరూపం–సభ్యుల సంఖ్య

| | |
|---|---|
| గ్రామ రైతు సమన్వయ సమితి | 15 మంది |
| మండల రైతు సమన్వయ సమితి | 24 మంది |
| జిల్లా రైతు సమన్వయ సమితి | 24 మంది |
| రాష్ట్ర రైతు సమన్వయ సమితి | 42 మంది |

సమన్వయ సమితిలో చేరే రైతు అర్హతలు

1.గ్రామంలో నివాసం ఉంటూ పట్టా భూమిలో వ్యవసాయం చేస్తున్న రైతులకే గ్రామ రైతు సమన్వయ సమితిలో సభ్యుడిగా ఉండేందుకు అర్హత ఉంటుంది.
2.సమితి సభ్యుల్లో 1/3 వంతు మంది మహిళా రైతులు తప్పక ఉండాలి.
3.సమితి సభ్యుల్లో గ్రామంలోని అన్ని సామాజికవర్గాలకు చెందిన రైతులకు ప్రాధాన్యం ఉండాలి. 4.గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి రైతు సమన్వయ సమితి సభ్యుల్లో ఒక కో–ఆర్డినేటర్‌ను ప్రభుత్వం నామినేషన్ పద్ధతిలో ఎంపికచేస్తుంది. ఇలా రైతు సమన్వయ సమితులకు వ్యవసాయశాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. రాష్ట్రస్థాయిలో వ్యవసాయశాఖ కమిషనర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. కలెక్టర్‌కు సహాయాధికారిగా జిల్లా వ్యవసాయాధికారి ఉంటారు.గ్రామ, మండల, జిల్లా రైతు సమన్వయ సమితుల సభ్యులు, కో–ఆర్డినేటర్ల ఖరారు బాధ్యతను జిల్లాలవారీగా ఇంచార్జీ మంత్రులకు అప్పగించారు. రైతు సమన్వయ సమితి సభ్యుల నియామకంలో పాటించాల్సిన రిజర్వేషన్ల గురించి ప్రభుత్వం ఏమి మాట్లాడ లేదు.అనగా రైతు సమన్వయ సమితి సభ్యులుగా 100 శాతం మంది గులాభియులే కాగ ఇందులో అత్యదికులు ఓసి కులాల వారు ఉండే అవకాశం ఉంది. సమితులకు నోడల్ ఏజెన్సీగా వ్యవసాయశాఖ ఉంటుంది. రాష్ట్రస్థాయిలో నోడల్ అధికారిగా వ్యవసాయశాఖ కమిషనర్ ,జిల్లాస్థాయిలో నోడల్ అధికారిగా కలెక్టర్ ఉంటారు.ఇది సాగు దారులను గులాభి రైతులుగా మార్చే యత్నం తప్ప ఇంకొకటి కాదని ప్రతిపాక్షాలు అంటున్నాయి. మొత్తం వ్యవహారం కోర్టుకెళితే కుడా నిలవక పోవచ్చని కుడా మరికొందరు అంటున్నారు.

వ్యవసాయానికి పెట్టుబడి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ప్రతి సీజన్‌లో ఎకరానికి రూ.4వేలు పెట్టుబడి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మొత్తాన్ని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఇతర పెట్టుబడికి రైతులు వినియోగించుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఈ పథకాన్ని 2018–19 ఏడాది నుంచి అమల్లోకి తెచ్చేందుకు ముందుకు సాగుతున్నది. వానాకాలంతోపాటు యాసంగి పంటవేసే రైతులకు ప్రతి ఎకరాకు మరో రూ.4వేల పెట్టుబడి ఇవ్వనున్నారు. సాధారణ పంటలతోపాటు ఉద్యాన పంటలు పండించే అన్నదాతలకు కూడా ఈ పథకం వర్తిస్తుంది.

## చరిత్రలో ఈరోజు

### ఆగస్టు 30

**జననాలు**

1797: మేరీ వోల్‌స్టోన్‌క్రాఫ్ట్ షెల్లీ, ఫ్రాంకెన్‌స్టీన్ నవలా రచయిత్రి
1871: ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్, రసాయనిక శాస్త్రజ్ఞుడు.
1937: జమున, తెలుగు సినిమా నటి.


మరణాలు

30 బి.సి.: క్లియోపాత్ర ఉచ్చారణ తేడా క్లియోపాత్ర , ఈజిప్ట్ మహారాణి, గొప్ప అందగత్తె, ఆత్మహత్య చేసుకున్నది.
2013: సీమస్ హీనీ, సుప్రసిద్ధ ఐరిష్ కవి, నాటక రచయిత మరియు నోబెల్ బహుమతి గ్రహీత.

### జమున

జమున, తెలుగు సినిమానటి. తెలుగు మాతృభాష కాకపోయినా తెలుగు నేలలో పెరిగి, తెలుగు చలన చిత్రంలో అరుదైన కథానాయికగా గుర్తింపు పొందిన తార. జమున 1936 ఆగష్టు 30న హంపీలో వుట్టింది. బి.వి. రామానందం తీసిన వుట్టిల్లు ఆమె తొలిచిత్రం. ఆ తరువాత అక్కినేని, జగ్గయ్య, రామారావు తదితర నటుల సరసన నాయికగా నటిం చింది. ఎన్ని పాత్రలలో నటించినా ఆమెకు బాగ పేరు తెచ్చింది సత్యభామ పాత్రే. ఆ పాత్రలో ఇప్పటికీ ఆమెను తప్ప మరొకరిని ఊహించుకోలేము అన్నట్టుగా నటించిందీమె. వినాయకచవితి చిత్రంలో మొదటిసారి సత్య భామలో జమున కనిపిస్తుంది. ఆ తర్వాత శ్రీకృష్ణ తులాభారం చిత్రంలో కూడా అదే పాత్ర వేసింది. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలోని పాత్రే ఆమెకు పేరు తెచ్చింది.

### సీమస్ హీనీ



సీమస్ హీనీ (13 ఏప్రిల్ 1939–30 ఆగస్టు 2013) ఒక సుప్రసిద్ధ ఐరిష్ కవి, నాటక రచయిత, ఐరిష్ కవుల్లో డబ్ల్యూబీ యీట్స్ తర్వాత అంతటి ప్రాచుర్యం పొందిన హీనీకి 1995లో సాహిత్యంలో నోబెల్ బహుమతి లభించింది. 1960లో పదకొండు కవితలు పేరిట తన తొలి కవితా సంపుటి విడుదల చేశారు. 1966లో విడుదల చేసిన డెత్ ఆఫ్ ఏ నేచురలిస్ట్ ఆయనకు ఇంగ్లీష్ సాహిత్యంలో పేరు ప్రఖ్యా తులు తెచ్చింది. డోర్ ఇన్‌టు ది డార్క్, స్టేషనుస్, ఫీల్డ్‌వర్క్, స్టేషను ఐలాండ్, ది హా లాంటెర్న్, సీయింగ్ థింగ్స్, ది స్పిరిట్ లెవెల్, ఎలక్ట్రిక్ లైట్, డిస్ట్రిక్ట్ అండ్ సర్కిల్, హ్యూమన్ చెయిన్ వంటి కవితా సంపు టాలు, ది క్యూర్ ఎట్ ట్రాయ్, ది బరియల్ ఆఫ్ థేబ్స్ వంటి నాటకాలు, అనువాద రచనలు హీనీ గుర్తింపు తెచ్చాయి. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, కాలిఫోర్నియా వర్సిటీల్లో కొంతకాలం అధ్యాపకునిగా పనిచేశారు.

### ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్



ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్, ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ (ఆగస్టు 30 1871–అక్టోబరు 19 1937) న్యూజీలాండ్‌కు చెందిన ఒక రసాయనిజ్ఞుడు, ఇతనికి అణు భౌతిక శాస్త్ర పితామహుడు అనే బిరుదు గలదు. అణువులలో శక్తితో కూడిన కేంద్రకం వుంటుందని కనిపెట్టాడు, మరియు అణువు యొక్క రూథర్‌ఫోర్డ్ నమూనా (లేదాగ్రహ మండల నమూనా, ఇదే సిద్దాంతం ఆ తరువాత బోర్ నమూనా లేదా కక్ష్యా నమూనాగా ఏర్పడడానికి దోహదపడింది)ను ప్రతిపాదించాడు. ఇతడు రూథర్‌ఫోర్డ్ ఔ–కణ పరిక్షేపణ ప్రయోగాన్ని బంగారు రేకుగుండా L–కణ పరిక్షేపణ ప్రయోగంచేసి కెంద్రకం యొక్క ఉనికిని కనిపెట్టాడు. ఇతడికి 1908లో రసాయనిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో పీజీ చేస్తూనే అత్యంత వేగంగా ప్రయా ణించే విద్యుదయస్కాంత తరంగాలను కనిపెట్టి ప్రపంచ రికార్డు సాధించాడు. కెనడాలోని మెగిల్ విశ్వవిద్యాలయంలో యురేనియం, థోరియంలాంటి రేడియోధార్మిక పదార్థాలు వెలువరించే ఆల్ఫా, బీటా వికిరణాలను ఆవిష్కరించాడు. రేడియో ధార్మిక విఘటనం నియమా లను ప్రతిపాదించాడు.




# రైడ్ షేరింగ్ బీమాను ప్రవేశపెట్టిన ఉబర్

న్యూఢిల్లీ: ప్రపంచంలో అతిపెద్ద రైడ్ షేరింగ్ కంపెనీగా పేరొందిన ఉబర్ తాజాగా రైడ్ షేరింగ్ బీమా పథకాన్ని ప్రకటించింది. ఐసిఐసిఐ లాంబర్డ్ జనరల్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు సంస్థ తెలిపింది.

ఈ పథకంతో దేశవ్యాప్తంగా ఉన్న డ్రైవర్ పార్ట్‌నర్లు సాధారణ బీమా పథకానికి చేరవకావచ్చున్నారు. ఈ పథకం వలన యాక్సిడెంటల్ డెత్, అంగవైకల్యం, హాస్పిటలైజేషన్, అవుట్ పేషెంట్ మెడికల్ ట్రీట్‌మెంట్ తదితర సందర్భాల్లో లబ్ధి పొందవచ్చని సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా ఉబర్ ఇండియా సెంట్రల్ ఆపరేషన్స్ ప్రదీప్ పరమేశ్వరన్ మాట్లాడుతూ డ్రైవర్ పార్ట్‌నర్ల విషయంలో మా బాధ్యతను ప్రకటించేందుకే ఈ బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

## రాజీనామా చేసిన విశాల్ సిక్కా భార్య వందన

న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ ఫౌండేషన్, యూఎస్ఏ కు చైర్మన్ గా వ్యవహరిస్తున్న వందనా సిక్కా తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా విషయాన్ని ఈ మెయిల్ ద్వారా కంపెనీకి తెలిపారు. ఈ విషయాన్ని తన బ్లాగ్, ట్విట్టర్ ఖాతాల ద్వారా వందన పేర్కొన్నారు. కాగా, రెండున్నరేళ్లుగా ఆమె ఇన్ఫోసిస్, యూఎస్ఏ కు చైర్మన్ గా వ్యవహరించారు. కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ డిగ్రీ చేసిన వందన, ఇన్ఫోసిస్‌లో చేరకముందు ఒక స్టార్టప్ కంపెనీని ప్రారంభించాలని అనుకున్నారు.

## హీరో ఎలక్ట్రానిక్స్ చేతికి విదేశీ కంపెనీలు



న్యూఢిల్లీ: ప్రముఖ హీరో గ్రూప్‌కు చెందిన హీరో ఎలక్ట్రానిక్స్ తాజాగా మలేషియాకు చెందిన స్పెక్ట్రం ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీస్ ఎస్‌డిఎస్‌బిహెచ్‌డి, సింగపూర్‌కు చెందిన బిజినెస్ టెస్ట్ ల్యాబ్ యింక్సిమి ప్రైవేట్ లిమిటెడ్‌లను విలీనం చేసుకున్నట్లు తెలిపింది. టెస్సాల్వ్ పేరిట ఈ విలీనం కొనసాగినట్లు తెలిపింది. హీరో ఎలక్ట్రానిక్స్ అగ్రగామి ఇంజినీరింగ్ సర్వీసులు అందించే సంస్థగా పేరొందింది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో వ్యాపారవిస్తరణ దిశగా ఈ కంపెనీలు విలీనంతో నూతన కంపెనీ ఏర్పాటు చేసినట్లు సంస్థ తెలిపింది. దీనిపై 2022 నాటికి రూ. వెయ్యి నుంచి 1,200 కోట్ల వరకూ పెట్టబడులు పెట్టేందుకు నిర్ణయించినట్లు సంస్థ పేర్కొంది.

## పర్యావరణ పరిరక్షణ దిశగా ఇండస్ టవర్స్

న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద టెలికం ఉత్పత్తుల కంపెనీగా పేరొందిన ఇండస్ టవర్స్ తాజాగా పర్యావరణ పరిరక్షణలో తన లక్ష్యాన్ని అధిగమించింది. కర్బన ఉద్గారాలను నియంత్రించేందుకు 27 మిలియన్ల మొక్కలు నాటాలని నిర్ణయించి, దీనిలో కొంతమేరకు సాధ్యం చేసింది. దేశంలోని 62,000 మొబైల్ సైట్స్‌లో పచ్చదనం పెంపొందించే చర్యలు చేపట్టింది. ఇటువంటి ప్రాంతాల్లో కాలుష్యానికి కారకమవుతున్న ఎయిర్ కండీషనర్ల వినియోగాన్ని తగ్గించే ప్రయత్నం చేసింది. పర్యావరణ పరిరక్షణకు 27 మిలియన్ల మొక్కలను నాటడం ద్వారా గత 5 సంవత్సారాల్లో 200 మిలియన్ల లీటర్ల డీజిల్‌ను ఆదాచేసినట్లు సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా ఇండస్ టవర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బిమల్ దయాల్ మాట్లాడుతూ సంస్థలో డీజిల్ ఫ్రీ కార్యకలాపాల దిశగా లక్ష్య సాధన కొనసాగుతున్నదన్నారు.

# 18 ఐటీ కంపెనీలపై సెబీ నిషేధం

న్యూఢిల్లీ: చట్ట వ్యతిరేకంగా, ట్రేడింగ్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలపై ఇటీవలే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ 200 కంపెనీలను డీలిస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కంపెనీ ప్రమోటర్లు సెక్యూరిటీస్ మార్కెట్లో కాలుమోపకుండా వచ్చే పదేళ్లూ నిషేధం విధిస్తున్నట్టు తెలిపింది. ఈ కంపెనీల్లో మనీ లాండరింగ్ పెద్ద ఎత్తున జరిగినట్టు విచారణలో తేలిందని తెలిపింది. ఇక ఈ 200 కంపెనీల్లో 19 కొత్త తరం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలున్నాయి. వాటి వివరాలివి...

★ స్మాల్ క్యాప్ ఐటీ కంపెనీగా 1985లో ప్రారంభమైన నెట్ కామ్ లిమిటెడ్

★ కాన్పూర్ కేంద్రంగా పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ డెవలపర్ స్కింటిల్లా సాఫ్ట్ వేర్ టెక్నాలజీ

★ చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న టెలీడేటా ఇన్ఫర్మాటిక్స్

★ ముంబై కేంద్రంగా పనిచేస్తున్న వెబ్ అండ్ వ్యాప్ ప్రొడక్టుల సంస్థ ఆడమ్ కామ్సాఫ్ లిమిటెడ్

★ కోల్ కతా కేంద్రంగా నడుస్తున్న ఏఎంఐ కంప్యూటర్స్ (ఇండియా) లిమిటెడ్

★ నెట్ వర్కింగ్, హోస్టింగ్ సేవల సంస్థ సీఎస్జే టెక్నాలజీస్

★ ఎంటర్ ప్రైజ్ పోర్టల్స్ అభివృద్ధి సంస్థ సీక్వెల్ సాఫ్ట్ ఇండియా లిమిటెడ్

★ స్మాల్ అండ్ మీడియం ఐటీ కంపెనీ సాఫ్ట్ ట్రాక్ టెక్నో

★ కంప్యూటర్ హార్డ్ వేర్, మానిటర్స్, పీసీబీల తయారీ సంస్థ యూనీపోర్ట్ కంప్యూటర్స్

★ కన్సల్టెన్సీ సేవల సంస్థ కావేరీ సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ సిస్టమ్స్ లిమిటెడ్

★ మల్టీమీడియా, ఇంటర్నెట్, ఎంటర్ టెయిన్ మెంట్ సేవల కంపెనీ కంప్యూటైన్ విన్ఫోసిస్టమ్స్

★ టెక్నాలజీ సొల్యూషన్స్ సేవల సంస్థ కంప్యూటెక్ ఇంటర్నేషనల్

★ చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న మిడ్ క్యాప్ ఐటీ కంపెనీ ధనుష్ టెక్నాలజీస్ లిమిటెడ్

★ తొలుత స్క్వేర్ డీ సాఫ్ట్ వేర్ గా ప్రారంభమై ఆపై డీఎస్క్యూ సాఫ్ట్ వేర్ గా మారిన చెన్నై సంస్థ

★ కాన్పూర్ కేంద్రంగా పనిచేస్తున్న యూరోపియన్ సాఫ్ట్ వేర్ అలయన్సెస్ లిమిటెడ్

★ కన్సల్టింగ్, ఫైనాన్షియల్ సేవల సంస్థ ఇన్ఫర్మేషనన్ టెక్నాలజీస్ (ఇండియా) లిమిటెడ్, తొలుత ఈ సంస్థ ఉషా సర్వీసెస్ అండ్ కన్సల్టెంట్స్ పేరిట పనిచేసింది

★ ఐటీ సేవల సంస్థ నెక్సస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్

★ చిన్న తరహా ఐటీ సంస్థ స్కైలిడ్ టెలీకమ్యూనికేషన్ లిమిటెడ్

కాగా, 17,000 సంస్థలపై చర్యలకు కేంద్రం ఉపక్రమిస్తోంది. గత నవంబర్ 8న పెద్ద నోట్ల రద్దు నిర్ణయం అనంతరం వివిధ మార్గాల్లో పాత నోట్లను మార్చేందుకు సహకరించిన సంస్థలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఇవి దేశ వ్యాప్తంగా 17,000 ఉన్నట్టు నిర్ధారించుకుంది. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ జాబితాలో ఇన్వెస్ట్ మెంట్ కన్సల్టెన్సీలు, రియల్ ఎస్టేట్ ఆర్గనైజేషన్స్, స్టార్, మీడియం హోటల్స్, రైస్ మిల్స్, జ్యూయలరీ షాపులు, సినీ నిర్మాణ సంస్థలు, మీడియా సంస్థలు కూడా ఉండడం విశేషం. వారు మార్చిన ధనమంతా నల్లధనం అని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర మోసాల దర్యాప్తు కార్యాలయం (సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు-ఎస్ఎఫ్ఐఓ), ఆదాయపు పన్ను విభాగం (ఐ.టి.), కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఎన్ ఫోర్స్ మెంట్ డెరెక్టరేట్ (ఈడీ) సంస్థలు సంయుక్తంగా జాబితాను సిద్ధం చేశాయి. ఇందులో మొత్తం 16,749 సంస్థలు అక్రమాలకు పాల్పడినట్టు నిర్ధారించారు. ఈ మేరకు 43 ఆహార కంపెనీలు, 9 బియ్యం మిల్లులు, 860 స్థిరాస్తి, భవన నిర్మాణ కంపెనీలు, 150 ఉక్కు-లోహాల సంస్థలు, 40 ప్రకటనలు, మల్టీమీడియా సంస్థలు, రెండు కొత్త మీడియా కంపెనీలు, డజన్ల కొద్దీ ఆభరణాల దుకాణాలు, రెండు రేడియో సంస్థలు, వేలాది ఆర్థిక వ్యవహార సంస్థలతో కూడిన జాబితాను తయారు చేశారు.

**నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు:** ముంబై: ఈ రోజు స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 362.43 పాయింట్లు నష్టపోయి, 31,388.39 పాయింట్ల వద్ద, ఎన్ ఎస్ఈ నిఫ్టీ 116.75 పాయింట్ల నష్టంతో 9,800 పాయింట్ల దిగువకు ముగిశాయి.

## మాతృభాషపై మమకారం పెంచుకోండి

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మాతృభాషపై ప్రతిఒక్కరూ మమకారం పెంచుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. తెలుగు భాష అభివృద్ధి కోసం పనిచేసిన వారిని స్మరించుకోవాలని సూచించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు భాషను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. భాషను కాపాడుకొనేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థకు ఎక్కువ అధికారాలు ఇస్తామని, మాతృభాషతో పాటు కళల్ని ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ, ఉప సభాపతిమండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్విట్టర్‌లోకి వెంకయ్య

**● ఉపరాష్ట్రపతి అప్‌డేట్స్ కోసం వీక్షించండి**
**● రోజువారీ కార్యక్రమాల వివరాలు, ఫొటోలను చూడవచ్చు ● ట్విట్టర్ ఖాతాలో వెల్లడించిన ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

న్యూఢిల్లీ: తనకు సంబంధించిన అప్‌డేట్స్ కోసం ఇకపై వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ట్విట్టర్ పేజీని చూడండని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ ట్విట్టర్ పేజీలో ఉప రాష్ట్రపతి ప్రతిరోజూ హాజరవుతున్న కార్యక్రమాల వివరాలు, ఫొటోలను పోస్ట్ చేస్తున్నారు. రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన వారితో మంగళవారం వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేయించారని అందులో పేర్కొన్నారు. మరోవైపు వెంకయ్య నాయుడి వ్యక్తిగత ఖాతా కూడా కొనసాగుతోంది.

మొదటి పేజీ తరువాయి

# పుష్కలంగా తాగునీరు

మిషన్ భగీరథకు ఉపయోగిస్తారో మదింపు చేయాలని, రాష్ట్రం యూనిట్ గా గుర్తించి యావత్ తెలంగాణ అవసరాలను తీర్చడం కోసం డ్రింకింగ్ వాటర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణను ఏర్పాటు చేయాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల నుంచి ఏ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి ఎన్ని నీళ్ల కావాలో లెక్కలు వేసి, వాటి వినియోగానికి సంబంధించి పవర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణను ఏర్పాటు చేయాలని కోరారు. వ్యవసాయ భూముల రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఉన్నత స్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. మండలానికో రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి, రెవెన్యూ కార్యాలయాల్లో ఐటి అధికారుల నియామకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయం, నీటి పారుదల, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సంయుక్త సమీక్షా సమావేశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ప్రగతి భవన్ లో నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రులు తన్నీరు హరీశ్ రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి, విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్.కె. జోషి, బి.ఆర్.మీనా, ముఖ్య కార్యదర్శి ఎస్. నర్సింగ్ రావు, సీనియర్ అధికారి వాకాటి కరుణ, గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజనీర్-ఇన్-చీఫ్ బి.సురేందర్ రెడ్డి, నీటి పారు దల ఇఎన్‌సి మురళీధర్, హెచ్ఎండబ్ల్యు సిఇ సత్యనారాయణ, సిఎంఓ అధికారులు పాల్గొన్నారు. కృష్ణా గోదావరి జలాల వినియోగంపై : ఈ సమీక్షలో గోదావరి, కృష్ణా నదుల ద్వారా అందుబాటులోకి వచ్చే జలాలను మంచినీరు, సాగునీరు, విద్యుత్, పారిశ్రామిక అవసరాల కోసం సమర్థంగా వాడుకునే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

గోదావరి, కృష్ణ నదులపై అనేక ప్రాజెక్టులు కడుతున్నాం. ఈ రెండు నదుల నీటితో రైతులకు సాగునీరు అందించడంతో పాటు మంచినీరు, పరిశ్రమలకు నీరు, విద్యుత్ ఉత్పత్తికి నీరు సరఫరా చేస్తున్నాం. ఈ నేపథ్యంలో తెలంగాణలోని ప్రాజెక్టుల వారీగా కొత్త ఆపరేషన్ మాన్యువల్స్ తయారు చేయాలి. ప్రాజెక్టు నుంచి సాగునీరు ఎంతివ్వాలి? మంచినీరు ఎంతివ్వాలి? విద్యుత్ కేంద్రాలకు ఎంత నీరు ఇవ్వాలి? పరిశ్రమలకు ఎంతివ్వాలి? అనే విషయాల్లో స్పష్టత ఉండాలి. ప్రాజెక్టుల్లో నీరు చేరిన దాన్ని బట్టి కూడా ప్రాధాన్యతలను నిర్ణయించి నీటి విడుదల జరపాలి. దీనికోసం ప్రత్యేక విధానం అమలు చేయాలి. కొత్త ఆపరేషన్ మాన్యువల్స్ వెంటనే తయారు చేయాలి. నీటి విడుదలకు సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్ర రాజధాని నుంచి వచ్చే సూచనలు, ఆదేశాలను పరిగణలోకి తీసుకోవాలి. మిషన్ భగీరథ అధికారులు కూడా ఏ ప్రాజెక్టు నుంచి ఎన్ని నీళ్లు తీసుకుంటున్నాము? ఏఏ ప్రాంతాలకు ఎక్కడి నుంచి నీరు సరఫరా చేస్తున్నాము? అనే విషయాలను పరిగణలోకి తీసుకోవాలి. సాగునీటి ప్రాజెక్టుల నుంచి వాడుకునే నీటికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని బట్టి వ్యవహరించేందుకు డ్రింకింగ్ వాటర్ ఫ్రంట్ ఫర్ తెలంగాణను నెలకొల్పాలి. ఇదే విధంగా పవర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణను కూడా ఏర్పాటు చేయాలి. వారు కూడా ఏ ప్రాజెక్టు నుంచి ఏ విద్యుత్ కేంద్రానికి ఎన్ని నీళ్లు కావాలో? అవి ఎలా పొందాలో? స్పష్టమైన అంచనాకు రావాలి. పరిశ్రమలకు కూడా ఇదే విధమైన ఏర్పాటుండాలి అని ముఖ్యమంత్రి చెప్పారు. నీటి పారుదల, మిషన్ భగీరథ, విద్యుత్, పరిశ్రమల శాఖల అధికారులు సంయుక్త సమావేశం ఏర్పాటు చేసుకుని నదీ జలాల వాడకంపై అవగాహనకు రావాలని సిఎం ఆదేశించారు.

**ప్రాజెక్టుల నీటిలో తాగునీటికే ప్రాధాన్యత:** ప్రాజెక్టుల నీటిలో మంచినీటికి అధిక ప్రాధాన్యమిస్తాం. ఇందుకోసం అన్ని రిజర్వాయర్లలో 10 శాతం నీటిని మంచినీటికి రిజర్వు చేశాం. ఆ నీటిని సమర్థంగా వాడుకోవాలి. వచ్చే ఏడాది నాటికి కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు అందుబాటులోకి వస్తాయి. కాళేశ్వరం ద్వారా పాత వరంగల్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరానికి తాగునీరు అందుతుంది. కాబట్టి మిషన్ భగీరథ అధికారులు రెండు రకాల ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. ఇప్పుడున్న నీటి లభ్యత, వనరులను బట్టి వచ్చే ఏడాది జూలై నాటికుండే పరిస్థితిని అంచనా వేసి ప్రణాళిక సిద్ధం చేయాలి. కాళేశ్వరం నీరు అందుబాటులోకి వచ్చిన తర్వాత శాశ్వత ప్రణాళిక వేసుకోవాలి. హైదరాబాద్ తో పాటు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాల వారీగా లెక్కలు వేసుకుని ఎన్నినీళ్లు అన్ని నీళ్లు తీసుకుని మంచినీరుగా అందివ్వాలి అని సిఎం సూచించారు.

**హైదరాబాద్‌కు సింగూరు నీటి విడుదల:** కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున హైదరాబాద్, నల్గొండ జిల్లాలకు మంచినీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులను ఆదేశించారు. సింగూరు నుంచి హైదరాబాద్ కు నీటిని వదలాలని, నాగార్జున సాగర్ నుంచి అక్కంపల్లి ద్వారా ఉదయ సముద్రానికి నీరు వదిలి నల్గొండ జిల్లాకు మంచినీరివ్వాలని నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు, ఇ ఎన్ సి మురళీధర్ రావును ఆదేశించారు. సింగూరు నుంచి హైదరాబాద్ కు, అక్కంపల్లి నుంచి ఉదయ సముద్రానికి మంగళవారం రాత్రి నుంచే నీటి విడుదల జరగాలని ఆదేశించారు. కృష్ణా నదిలో ఈ సారి వరద నీరు రాలేదని, నాగార్జున సాగర్లో నీరు డెడ్ స్టోరేజి కంటే తక్కువ ఉందని, ఈ నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. ఈ పరిస్థితిలో కృష్ణా నది నీళ్లపై ఆధారపడిన హైదరాబాద్, నల్గొండ జిల్లాల్లో మంచినీటి సరఫరాకు ఇబ్బంది ఏర్పడే పరిస్థితి ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిఎం వెల్లడించారు.

**31న వ్యవసాయాధికారుల సమావేశం :** ఈనెల 31 హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో వ్యవసాయాధికారుల సమావేశం జరుగుతుంది. భూ రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాలు, రైతు సమన్వయ సమితిల నిర్మాణం, రైతు వేదికల ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించి ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభోపన్యాసం చేస్తారు.

**మండలానికో రిజిస్టేషన్ కార్యాలయం**

ప్రతీ మండలానికో రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఇప్పటికే ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయాలు, రిజిస్ట్రార్లను యధావిధిగా కొనసాగిస్తూ రిజిస్ట్రార్ కార్యాలయాలు లేని మండలాల్లో కొత్తవి నెలకొల్పాలని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసే రిజిస్ట్రార్ కార్యాలయాలకు రిజిస్ట్రార్లుగా మండల రెవెన్యూ అధికారికే అదనపు బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. అవినీతికి, జాప్యానికి ఏమాత్రం అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ విభాగంలో పెద్దఎత్తున సంస్కరణలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలోనే రిజిస్ట్రార్ కార్యాలయం ఉండడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కోర్ బ్యాంకింగ్ విధానంలాగానే ఇకపై భూముల రిజిస్ట్రేషన్లు, క్రయ విక్రయాల వివరాలన్నీ ఇకపై ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్‌డేట్ అవుతాయని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో భూ రికార్డుల నిర్వహణ కోసం, కోర్ బ్యాంకింగ్ తరహాలో భూముల క్రయ విక్రయాల వివరాల నమోదు వెయ్యి మంది ఐటి అధికారులను నియమించాలని సిఎం ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన రోజే మ్యుటేషన్ కూడా పూర్తి కావాలన్నారు. గతంలో భూమి శిస్తు వసూలు చేసే వారు. దానికి అనుగుణంగా పహాణీలు తయారు చేశారు. కానీ ఇప్పుడు భూమి శిస్తు వసూలు చేయడం లేదు. పైగా ప్రభుత్వమే ఎకరాకు 8వేల చొప్పున పెట్టుబడి ఇస్తున్నది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం పహాణిలో వున్న 31 కాలమ్స్ అవసరం వుందా లేదా అనే ఆలోచన చేయాలి. కేవలం రైతుల ఖాతాల వివరాలు మాత్రమే ఉంచి, మిగతావి తొలగిస్తే సరళంగా ఉంటుంది. గ్రామాల వారీగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, అటవీభూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న భూముల రికార్డులను ప్రత్యేకంగా నిర్వహించాలి. భూ వివాదాలకు సంబంధించి కూడా ఇన్ని కోర్టులు అవసరం లేదు. కలెక్టర్ కోర్టు ఒక్కటే ఉండాలి. మిగతావి రద్దు చేయాలి. పట్టాదారు పాసు పుస్తకాల్లో, పహాణీల్లో వాడే భాష సరళంగా, అందరికీ అర్థమయ్యేలా ఉండాలి. అర్థం కాని పదాల బదులు అందరికీ అర్థమయ్యే తెలుగు భాషను వాడాలి. పహాణీలను కంప్యూటర్లో డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు ఉండాలి. వ్యవసాయ శాఖకు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రత్యేకమైన బడ్జెట్ రూపొందిస్తున్నాం. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి, విధి విధానాల ఖరారు చేయాలి అని ముఖ్యమంత్రి చెప్పారు.

## సీతారామపై సీరియస్

జలసౌధలో ఆర్ అండ్ బి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి హరీశ్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. 6 లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యం తో తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతి అనుకున్నంత వేగంగా లేకపోవడం,పనులు మందకొడిగా సాగుతుండటం పట్ల మంత్రులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.15 రోజుల్లో మరో సారి సీతారామ ప్రాజెక్టు పై సమీక్ష జరపనున్నట్టు హరీశ్ రావు , తుమ్మల ప్రకటించారు. ప్యాకేజీ ల వారీగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను రివ్యూ చేశారు. మొత్తం 8 ప్యాకేజీ లలో ప్రస్తుతం 3 ప్యాకేజీల పనులను ప్రారంభించారు. మిగత 5 ప్యాకేజీల పనులను కూడా వెంటనే అగ్రిమెంట్ చేసుకొని ప్రారంభించాలని మంత్రి హరీశ్ రావు ఆదేశించారు.మొత్తం 5 పంప్ హౌజ్ లలో ఒక పంప్ హౌజ్ పనులే గ్రౌండ్ అయ్యాయి. మరొక పంప్ హౌజ్ పనులు ప్రారంభం కానున్నాయి. అయితే మిగతా 3 పంప్ హౌజ్ ల పనులనీ కూడా వెంటనే చేపట్టాలని, వాటి పురోగతిని త్వరలో జరిగే సమావేశంలో సమీక్షిస్తామని మంత్రి హరీశ్ రావు తెలిపారు. మూడు పంప్ హౌజ్ పనులను ఎప్పటిలోగా పూర్తి చేయనున్నారో తేదీల వారీగా కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించి 15 రోజుల్లో తెలియజేయాలని హరీశ్ రావు సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు.అటవీ భూముల సేకరణ కోసం డి.జీ. పి.ఎస్.సర్వే ను 10 రోజుల్లో పూర్తి చేయాలని హరీశ్ రావు ఆదేశించారు. భూసేకరణ నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జోషీ ని మంత్రి హరీశ్ రావు కోరారు.5 ప్యాకేజీ లలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు కు చెందిన అటవీ, పర్యావరణ అనుమతులను సాధించాలన్నారు.ఇందుకు గాను అటవీ, రెవెన్యూ శాఖ లతో సమన్వయం చేసుకొని ఈ ప్రక్రియ ను తక్షణమే పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ తరపున అటవీ,పర్యావరణ అనుమతుల సలహాదారు సుధాకర్ ను మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. అలాగే కి.మీ.13 నుంచి కి.మీ 30 వరకు కెనాల్స్ తవ్వకాల కోసం వన్య ప్రాణి పరిరక్షణ బోర్డు ద్వారా అనుమతి తీసుకునే ప్రక్రియ ను వేగవంతం చేయాలని హరీశ్ రావు కోరారు.ప్రాజెక్టు కోసం అటవీ భూములను సేకరించినపుడు ప్రత్యామ్నాయ భూముల ను కూడా వెంటనే సేకరించి అటవీ శాఖ కు స్వాధీన పరచాలని మంత్రులు తుమ్మల, హరీష్ రావు ఆదేశించారు.సమావేశంలో ఖమ్మం ఎం.పి.పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్త గూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంతు, జాయింట్ కలెక్టర్ రాంకిషన్,ఆర్.డి.ఓ.,ఇరిగేషన్ ఇఎన్‌సీలు మురళి దర్, నాగేందర్ రావు, ఖమ్మం సి.ఈ.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాంబులేసిన దక్షిణ కొరియా

దిగజారుతున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా పసిఫిక్ ప్రాంతానికి ఉత్తర కొరియా క్షిపణి చేరుకోవాలంటే... అది జపాన్ మీదుగానే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈ కారణం వల్లనే జపాన్ మీదుగా ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగాన్ని నిర్వహించింది. తన మిత్ర దేశమైన ఉత్తర కొరియా చర్యల పట్ల చైనా ఆందోళన వ్యక్తం చేసింది. జపాన్ భూభాగం మీదుగా క్షిపణులను ప్రయోగించడంపై స్పందించిన చైనా... కొరియా ద్వీపకల్పంలో పరిస్థితులు మరింత దిగజారాయని తెలిపింది. ఉత్తర కొరియా చర్యల వెనుక అమెరికా, దక్షిణ కొరియాల తప్పు కూడా ఉందని అభిప్రాయపడింది. కొరియా ద్వీపకల్పంలో శాంతిని నెలకొల్పేందుకు అమెరికా, ఉత్తర కొరియా, దక్షిణ కొరియాలు కృషి చేస్తాయని ఆశిస్తున్నామని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హువా చున్యింగ్ అన్నారు. అమెరికా, దక్షిణ కొరియాలు వరుసగా చేపడుతున్న సంయుక్త సైనిక విన్యాసాలను ఆయన తప్పుబట్టారు. ఉత్తర కొరియాపై ఒత్తిడి తీసుకురావడం, ఆంక్షలు విధించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, శాంతి చర్చలు జరగాలని ఆయన సూచించారు.ఉత్తర కొరియా సరిహద్దుల్లో ఎనిమిది బాంబులను వేసి తమ సత్తా చూపించనున్నట్టు దక్షిణ కొరియా సంచలన ప్రకటన చేసింది. సరిహద్దుల్లో బాంబులు వేసేందుకు దేశాధ్యక్షుడు మూన్ జే ఇన్ ఆదేశాలు జారీ చేశారని తెలిపింది. ఎఫ్ 15కే యుద్ధ విమానాల ద్వారా ఎంపిక చేసిన ప్రాంతాల్లో మార్క్ 84 బాంబులను జారవిడువనున్నామని, వీటి ప్రభావం, తమ దేశ సైనిక శక్తి ఉత్తర కొరియాకు తెలిసొస్తాయని వెల్లడించింది. కాగా, ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగం చేస్తుందన్న విషయం దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ వర్గాలకు ముందుగానే తెలుసునని సమాచారం. ఈ క్షిపణి దూసుకు వస్తుండటాన్ని చూసిన జపాన్, తీవ్ర ఆందోళన చెంది, తమ దేశ ప్రజలను ఇళ్లల్లోకి వెళ్లిపోవాలని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే క్షిపణి జపాన్ అధీనంలో ఉన్న హొక్కాయ్ మీదుగా ప్రయాణించి పసిఫిక్ మహా సముద్రంలో మూడు భాగాలుగా విడిపోయి పడిపోయింది.

## మధ్యప్రదేశ్‌లో 'మిషన్ భగీరథ'

కార్యాలయంలో ఇఎన్‌సీ బి.సురేందర్‌రెడ్డి ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మధ్యప్రదేశ్ అధికారుల బృంధానికి వివరించారు. టెండర్ పద్ధతులతో పాటు అంచనాల తయారీలో అనుసరించిన విధానాలను తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మధ్యప్రదేశ్ రాష్ట్ర జల్ నిగం మర్యాదిత్ చీఫ్ జనరల్ మేనేజర్ అశీష్ కుమార్ శ్రీవాత్సవ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి తాగునీటిని అందించే పథకం ఓ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అని అభివర్ణించారు. ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం చాలా గొప్పదన్నారు. అందుకే నేడు దేశం మొత్తం మిషన్ భగీరథ ప్రాజెక్టును ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్పీసింగ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించడంతో నిర్ణీత గడువుకుముందే ప్రాజెక్టు పూర్తి అయ్యేందుకు దోహదపడిందన్నారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు రూపకల్పన, ఇన్‌టేక్‌వెల్స్, ఓహెచ్‌బీఆర్, పైపులైన్ల నిర్మాణం, మోటార్లపై పూర్తిస్థాయిలో అవగాహన వచ్చిందన్నారు. నిత్యం తాగునీటికి కటకటలాడుతున్న మధ్యప్రదేశ్ ప్రజలకు శాశ్వతంగా తాగునీటి కొరతను నివారించేందుకు ఇలాంటి పథకం ఎంతో అవసరమని, ప్రాజెక్టుపై పూర్తిస్థాయి నివేదికను సీఎంకు సమర్పిస్తామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ భారీ వ్యయం కాదన్నారు. ప్రజారోగ్యం కాపాడేందుకు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసినా తక్కువేనని అభిప్రాయపడ్డారు. భగీరథ ప్రాజెక్టు పనులు నభూతో అన్నరీతిలో సాగుతున్నాయని, చూసి రావాలని కేంద్రప్రభుత్వమే తమకు సూచించిందన్నారు. బుధ, గురువారం నాడు క్షేత్రస్థాయిలో పనులను స్వయంగా పరిశీలిస్తామన్నారు. త్వరలో తమ రాష్ట్రంలోనూ భగీరథలాంటి ప్రాజెక్టును ప్రారంభించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని, ఇక్కడి అనుభవాలను అందుకోసం ఉపయోగించుకుంటామన్నారు. ఆ తర్వాత మాట్లాడిన జనరల్ మేనేజర్ పికే రఘువంశీ, మిషన్ భగీరథ మొత్తం దేశానికే మోడల్ ప్రాజెక్టు అన్నారు. ధృడమైన రాజకీయ సంకల్పంతోనే మిషన్ భగీరథ పనులు ఈ స్థాయిలో జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించడం ఆయన పట్టుదలకు నిదర్శనమన్నారు.

గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజనీర్లే ప్రాజెక్టు డిజైన్, టెండర్ల విధి విధానాలను ఖరారు చేయడం తమను ఆకర్షించిందన్నారు.

# నిలువెత్తు నీటిలో ముంబై

రాకపోకలకు నిలిపివేశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొన్ని విమానాలను కూడా రద్దుచేశారు. రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించింది. 2005 తర్వాత ఇంత భారీగా వరదలు రావడం మళ్లీ ఇప్పుడే అని అధికారులు చెబుతున్నారు. 2005 జులై 26న ముంబయిలో భారీ వరదలు సంభవించి.. ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది.మరోవైపు భారీ వర్షాల కారణంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహింద్రా దిల్లీలో జరుగుతున్న సమావేశానికి వెళ్లలేకపోయారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన తన ట్విటర్ ఖాతా ద్వారా వెల్లడించారు. తుపాను లాంటి వాతావరణం. దీంతో డిల్లీలో జరుగుతున్న ఇండో ఆస్ట్రేలియన్ సమావేశానికి రాలేకపోతున్నా. ఆస్ట్రేలియా ఫ్రెండ్స్.. నేను ముంబయి వరద నీటిలో ఉండిపోయాను అని ఆనంద్ మహింద్రా ట్వీట్ చేశారు. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కురుస్తున్న వర్షాలతో ముంబైకర్లు అతలాకుతలం అవుతున్నారు. 'టైఫూన్ తరహా వాతావరణం' నగరాన్ని చుట్టేయడంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మంగళవారం నాటి ఉదయం నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షాల ధాటికి ముంబై నగరంలోని రోడ్లు, వీధులు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, రైల్వే పట్టాలు, స్టేషన్లు నీటమునిగాయి. చాలా ప్రాంతాల్లో నడుములోతు నీళ్లు నిలువడంతో రోడ్లు, వీధులు చెరువులను తలపిస్తున్నాయి. రవాణా వ్యవస్థ దాదాపుగా స్తంభించింది. విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సాయంత్రం 4 గంటలవరకు ఇదేవిధంగా వర్షాలు కొనసాగితే ముంబైని వరదలు ముంచెత్తవచ్చునని ఆందోళన వ్యక్తమవుతోంది.భారీ వర్షాలు కొనసాగితే సాయంత్రం 4 గంటల తర్వాత భారీ సముద్ర అల ముంచెత్తే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో మహారాష్ట్ర ప్రభుత్వం, బృహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ), విపత్తు నిర్వహణ విభాగం అప్రమత్తమయ్యాయి. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రోడ్ల మీద నడుములోతు నీళ్లు నిలిచినట్టు, భవనాల్లోకి నీళ్లు వస్తున్నట్టు సమాచారం అందుతోంది. పలు ప్రభుత్వ ఆస్పతుల్లోనూ వరదనీరు వచ్చి చేరుతుండటంతో రోగుల పరిస్థితి దారుణంగా మారింది. భారీ వర్షాల నేపథ్యంలో నగరవాసులు ఎవరూ ఇంటినుంచి బయటకు రావొద్దని అధికారులు సూచించారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటల తర్వాత కూడా ఉద్యోగులను బయటకు పంపించొద్దని, వర్షాలు తగ్గేవరకు ఉద్యోగులు కార్యాలయాల్లో ఉండటమే మేలని సూచించారు. ముంబై పొరుగున ఉన్న థానే నగరంలోనూ వర్షాలు ముంచెత్తుతున్నాయి.

స్కూళ్లకు సెలవు

రాబోయే 48 గంటలపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ముంబైలోని పాఠశాలలకు బుధవారం సెలవు ప్రకటించారు. గత 9 గంటల్లో 298 మి.మీ. వర్షపాతం నమోదైంది. గత ఆరు గంటల్లోనే 126 మి.మీ. వర్షపాతం కనిపించింది.



రాబోయే 24 గంటల్లో 60 నుంచి 100 మి.మీ. వర్షం కురిసే అవకాశం ఉందని వాతవారణ శాఖ హెచ్చరించింది.మునుపెన్నడూ లేనంతగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రయాణ సాధనాలేవీ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. ప్రజలు అనేక కిలోమీటర్ల దూరం నడుస్తూ వెళ్తున్నారు. కార్లు, ఇతర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. బైకులా రైల్వే స్టేషన్ వద్ద కొన్ని అదనపుబస్సులను ప్రజలకు అందుబాటులో ఉంచారు.

ఇళ్లలోంచి బయటకు రావొద్దు

ముంబై మహానగరం భారీ వర్షాలతో వణుకుతోంది. కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ముంబై వాసులు కష్టాలు పడుతున్నారు. ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు ఇక్కట్లపాలయ్యారు. దాదర్, చెంబూర్, సైన్, వర్లీ, లోయర్ పరేల్ సహా పలు ప్రాంతాలు నీట మునిగాయి. రైళ్లు, బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పలు లోకల్ రైళ్లు రద్దయ్యాయి. ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో వెలుతురు మందగించడంతో విమానాల సేవలకు అంతరాయం కలిగింది. మరో 48 గంటల పాటు భారీ వర్షాలు పడే అవకాశముందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులతో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమీక్ష నిర్వహించారు. అత్యవసర పనులుంటే తప్ప బయటకు రావొద్దని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ సలహాలు పాటించాలని, ఎవరైనా లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకుంటే పోలీసులకు ఫోన్ చేయాలని సూచించారు. ట్విటర్ ద్వారా సమాచారం అందించినా అధికారులు స్పందిస్తారని తెలిపారు. సహాయం కావాల్సిన వారు 100 నంబర్ ద్వారా తమను సంప్రదించాలని ముంబై పోలీసులు ట్వీట్ చేశారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం సీఎం ఫడ్నవీస్‌కు ఫోన్ చేశారు. భారీ వర్షాల కారణంగా తలత్తిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసాయిచ్చారు.





## కిమ్ వదిలిన క్షిపణి దెబ్బ... పెరిగిన బంగారం ధర!



న్యూఢిల్లీ: మరో ఖండాంతర క్షిపణిని ఉత్తర కొరియా పరీక్షించగా, మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో, తమ పెట్టుబడులకు బులియన్ మార్కెట్ క్షేమమని భావిస్తున్న ఇన్వెస్టర్లు, ఒక్కసారిగా బంగారం కొనుగోలుకు ముందుకు రావడంతో ధరలు పెరిగాయి. మంగళవారం నాటి ఎంసీఎక్స్ సెషన్ లో పది గ్రాముల బంగారం ధర రూ. 108 పెరిగి రూ. 29,275కు చేరగా, కిలో వెండి ధర రూ. 124 పెరిగి రూ. 39,851 (సెప్టెంబర్ డెలివరీ)కి చేరుకుంది. అటు ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్సు బంగారం ధర అర శాతం పెరిగి 1,316.66 డాలర్లకు చేరింది. గత సంవత్సరం నవంబర్ లో 1,322 డాలర్లను తాకిన తరువాత బంగారం ధరలు దిగిరాగా, ఆ తరువాత అదే స్థాయికి దగ్గర కావడం ఇదే తొలిసారి. సోమవారం నాటి సెషన్లో సైతం ఔన్సు బంగారం ధర 1.4 శాతం పెరిగింది. ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలు ఉద్రిక్తతలను పెంచగా, ఫ్యూచర్స్, స్పాట్ మార్కెట్లలో పలు కంపెనీల ఈక్విటీలు నష్టాలను చవిచూస్తున్నాయి. జపాన్ ఎన్ విలువ మాత్రం గణనీయంగా పెరిగి నాలుగు నెలల గరిష్ఠానికి చేరింది.

## హెపటైటిస్‌పై ప్రజల్లో అవగాహన అత్యవసరం



హైదరాబాద్: దేశంలో ప్రజారోగ్యాన్ని హెపటైటిస్ తీవ్రంగా దెబ్బతీస్తోంది. హెపటైటిస్ బి, సి వైరస్‌లు విస్తృతంగా వ్యాప్తిచెందుతూ దీర్ఘకాలిక వ్యాధులకు దారితీసేలా చేస్తున్నాయి. ప్రపంచంలో ప్రతీయేటా అధిక సంఖ్యలో ప్రజల ప్రాణాలను హరిస్తున్న వైరస్‌గా హెపటైటిస్ మారింది. హెపటైటిస్ ముదిరినపుడు అది కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. అయితే ప్రస్తుత తరుణంలో ప్రపంచంలో ప్రతీ 20 మందిలో ఒకరికి మాత్రమే హెపటైటిస్‌పై అవగాహన ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. హెపటైటిస్ గురించి డాక్టర్ సోమ శేఖర్ మాట్లాడుతూ దేశంలో ఇటీవలి కాలంలో హెపటైటిస్ బి, సి కేసులు అత్యధిక సంఖ్యలో కనిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం ప్రతీనెలా 7 నుంచి 8 హెపటైటిస్ బి కేసులు కనిపిస్తున్నాయన్నారు. అందుకే ప్రజలు దీనిపై మరింత అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

## స్టేట్ బ్యాంకులో 2,780 కిలోల బంగారాన్ని డిపాజిట్ చేసిన టీటీడీ!



తిరుమల: తిరుమల శ్రీవెంకటేశ్వరునికి భక్తులు సమర్పించిన బంగారాన్ని దీర్ఘకాల గోల్డ్ డిపాజిట్ స్కీములో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ చేసినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధిక ఆదాయం లభించే హిందూ దేవాలయంగా ఉన్న తిరుమల శ్రీవారి ఆలయానికి కానుకలుగా వచ్చిన బంగారంలో 2,780 కిలోల బంగారాన్ని డిపాజిట్ చేశామని పేర్కొంది. ఈ మొత్తంలో 2,075 కిలోలను 12 సంవత్సరాల కాలపరిమితికి 2.5 శాతం వార్షిక వడ్డీపై గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ కింద పెట్టుబడిగా పెట్టామని అధికారులు వెల్లడించారు. ఈ మేరకు ఎస్బీఐ నుంచి డిపాజిట్ సర్టిఫికెట్లు అందాయని అన్నారు.

కాగా, గత సంవత్సరం పంజాబ్ నేషనల్ బ్యాంకులో స్వామివారికి చెందిన 1,311 కిలోల బంగారాన్ని టీటీడీ డిపాజిట్ చేసిన సంగతి తెలిసిందే. మిగతా బంగారాన్ని కరిగించి, స్వామి వారి నాణాలుగా మార్చి భక్తులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఇదిలా ఉంచితే, 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,110 కోట్లు భక్తుల నుంచి కానుకల రూపంలో వస్తాయని, వివిధ బ్యాంకుల్లో చేసిన డిపాజిట్లపై రూ. 807 కోట్ల వడ్డీ లభిస్తుందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇతర ఆదాయాల్లో భాగంగా రూ. 300 రూపాయల ప్రత్యేక దర్శనం స్కీమ్ నుంచి, గదుల అద్దెల రూపంలో రూ. 124 కోట్లు, ఆర్జిత సేవా టిక్కెట్ల విక్రయం ద్వారా రూ. 55 కోట్లు వస్తుందని అధికారులు వెల్లడించారు.

## ఆర్థిక సంవత్సరం 'ఏప్రిల్ - మార్చి' మార్చే ఉద్దేశం లేని మోడీ!




న్యూఢిల్లీ: బ్రిటీష్ పరిపాలన నుంచి నడుస్తున్న ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర చక్రాన్ని జనవరి - డిసెంబర్‌గా మార్చాలని గత రెండేళ్లుగా ప్రయత్నిస్తున్న మోదీ సర్కారు ప్రస్తుతానికి ఆ ఆలోచనను విరమించుకుంది. మోదీ ఆలోచనకు పలు రాష్ట్రాలు ఆమోదం తెలపకపోవడం, మార్చితే వచ్చే లాభం ఏమీ ఉండబోదని భావించిన కేంద్రం, ఈ విషయాన్ని పక్కన పెట్టిందని ఓ ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు. ఫైనాన్షియల్ సైకిల్ ను మార్చితే ప్రయోజనాలు ఉండవని ఆర్థిక నిపుణులు స్పష్టం చేయడంతో మోదీ కూడా ఈ ఆలోచనను విరమించుకున్నారని తెలిపారు. కాగా, బ్రిటీష్ పాలనలో ఇండియాపై రుద్ది వెళ్లిన వారి అలవాట్లను ఒక్కొక్కటిగా వదిలించుకోవాలన్నది తన ఆలోచనని నరేంద్ర మోదీ గతంలోనే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇక అది జరగాలంటే, అన్ని రాష్ట్రాలూ ఆమోదం పలకాల్సి వుంటుంది. పలు రాష్ట్రాలు అందుకు సానుకూలంగా లేవు. దీంతో 2019 సార్వత్రిక ఎన్నికల తరువాత ఈ విషయమై మరోసారి చర్చిద్దామని కేంద్రం నిర్ణయించుకుందని సదరు అధికారి తెలిపారు. మరో ఏడాదిన్నరలో ఎన్నికలకు వెళ్లనున్న తరుణంలో ఇంతటి కీలక నిర్ణయం వద్దన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. కాగా, ఈ ఆలోచన వెనక్కు వెళ్లడంతో, ఇక సాధారణ బడ్జెట్ కూడా ఫిబ్రవరిలోనే పార్లమెంట్ ముందుకు రానున్నట్టు తెలుస్తోంది.

## ఏపీ విద్యుత్ ఉద్యోగుల్ని సీమాంధ్రకు పంపించాలి

### తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల డిమాండ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మింట్ కంపౌండ్‌లో తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు నిరాహార దీక్ష చేపట్టారు. విద్యుత్ ఉద్యోగుల విభజన తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ స్థానికత కలిగిన ఇంజినీర్లను ఏపీ విద్యుత్ సంస్థలు తక్షణమే తీసుకోవాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు కోరారు. రాష్ట్ర విభజన జరిగి మూడేళ్లు దాటుతున్నా సీమాంధ్రకు చెందిన ఉద్యోగులను ఏపీ ప్రభుత్వం తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఇంకా సీమాంధ్ర ఉద్యోగుల ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు జరుగుతున్న కుట్రలను ఎండగట్టాలన్నారు. ఏపీకి వెళ్లాల్సిన ఉద్యోగులు వెళ్లకపోవడం వల్ల ప్రమోషన్లలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఎపీసీఆర్‌డీఏ ఆధ్వర్యంలో తుళ్ళూరు, అనంతవరంలో కన్సల్టేషన్ వర్క్‌షాపులు

విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతి రాజధాని నగరంలో ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చేపట్టనున్నరోడ్లు, వరద నియంత్రణ చర్యల ప్రాజెక్టు అమలువల్ల ప్రభావితమయ్యే ప్రజల నుంచి అభిప్రాయసేకరణకు, సూచనలు, సలహాల స్వీకరణకు, ఎపీసీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మంగళవారం తుళ్ళూరు, అనంతవరంలలో కన్సల్టేషన్ వర్క్‌షాప్‌లు నిర్వహించడం జరిగింది. ఈ వర్క్‌షావుల్లో ప్రధానంగా పర్యావరణ, సాంఘిక నిర్వహణ ముసాయిదా, వునరావాస పాలసీ ముసాయిదా, వునరావాస కార్యాచరణ ప్రణాళిక10 ప్రాధాన్య రోడ్లు, 10 ఉప రహదారులకు సంబంధించిన పర్యావరణ ప్రభావ అంచనా, పర్యావరణ నిర్వహణ ప్రణాళిక, వరద నియంత్రణ పనుల ప్రభావిత వునరావాస పాలసీల గురించి పవర్ సవివరంగా తెలియజేయడం జరిగింది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు పరిష్కారానికి సిటిజన్స్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలియజేశారు. గతంలో నిర్వహించిన కన్సల్టేషన్ సదస్సులు వచ్చిన సూచనలు, సలహాలు పరిశీలించి సేఫ్‌గార్డ్ డాక్యుమెంట్ల ముసాయిదా రూపొందించారు. రైతులు, ప్రజలు తమ సూచనలు తెలిపారు. ఈనెల 30వ తేదీన వెంకటపాలెం, నీరు కొండలలో కన్సల్టేషన్ వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో రైతులు, వివిధ వర్గాల ప్రజలు, ప్రపంచ బ్యాంక్‌కు చెందిన నలుగు ప్రతినిధులు, ఎపీసీఆర్‌డీఏ ల్యాండ్స్ డైరెక్టర్ బి.ఎల్.చెన్నకేశరావు, స్ట్రాటజీ డైరెక్టర్ జె.ఎస్. ఆర్.కె.శాస్త్రి, కాంపిటెంట్ అథారిటీలు గ్లోరియా, సాధన, తాడికొండ మార్కెట్ ఛైర్మన్ బెల్లంకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎంపి సీటుపై త్రిమూర్తుల ఆశలు

- సిట్టింగ్‌లకే టీకేట్లు ఇస్తామన్న సీఎం కేసీఆర్
- పార్టీలు మారిన వారికి టికేట్లిస్తే తమ పరిస్థితి ఏమిటి..?
- తేరపైకి దిల్‌రాజు...సిట్టింగ్‌లకు టికేట్లిస్తే ఎలా...!



జహీరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) పార్టీలో జహీరాబాద్ ఎంపి సీటు ముగ్గురు త్రిమూర్తులు ఆశలు పెట్టుకున్నారు. సిట్టింగ్‌లకే టికెట్లు ఇచ్చి 2019 ఎన్నికల్లో గెలుపించుకుంటానన్న సీఎం కేసీఆర్ ఇటివలే వాఖ్యాలు పార్టీ టికెట్ అశిస్తున్న నేతల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. మధన్‌మోహన్‌రావు తెలుగుదేశం పార్టీకి రాజీనామ చేసి అధికార టిఆర్ఎస్ పార్టీలో చేశారు. ప్రస్తుతం ప్రస్తుతం సిట్టింగ్ ఎంపి బిబిపాటిల్ కొనసాగుతున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ అశించిన మధన్‌మోహన్‌రావుకు వచ్చే ఎన్నికల్లో టికెట్లు దక్కే అవకాశం ఎంత మాత్రం లేవని కేసిఆర్ పరోక్షంగా చెప్పకనే చేప్పారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పార్టీ అవిర్భావం నుండి పని చేసిన వారిని కాదని ఎన్నికల అనంతరం పార్టీ ఫిరాయించిన వారికి వచ్చె ఎన్నికల్లో టికెటిస్తే తమ పరిస్థితి ఏమిటని పలువురు ఇంచార్జులు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ టికెట్ దక్కే అవకాశాలు లేకపోవడంతో తమ దారి తాము చూసుకోవాలని మరి కొంత మంది భావిస్తున్నట్లు సమాచారం. సిట్టింగ్ ఎంపి. బిబిపాటిల్ కొనసాగుతున్న వారికి అవకాశం దక్కే అవకాశాలు లేకపోలేదని టిఆర్ఎస్ పార్టీ వర్గాలంటున్నాయి. తాజాగా టిఆర్ఎస్ పార్టీ సిని నిర్మాత దిల్‌రాజును తేరపైకి తేచ్చి జహీరాబాద్ నేతల్లో దడపుట్టిస్తున్నట్లు సమాచారం. జహీరాబాద్ రాజకీయం జనంలో మనం..అంటూ నిత్యం ప్రజలతో మమేకంగా పని చేస్తున్న ఎంపి. బిబిపాటిల్‌కు టికేట్ అశీస్తున్నట్లు పాటిల్ వర్గీయుల సమాచారం. 2019 ఎన్నికలను టార్గెట్ చేస్తూ ప్రతిపక్ష పార్టీ నాయకులను ఎదుర్కొనే దీటుగా ప్రత్యేక గురిని చూసి గులాబి శ్రేణులకు సీఎం కేసిఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం సిట్టింగ్ ఎంపి. బిబిపాటిల్ చేస్తున్నారు. ఒ పక్క పార్టీ అభివృద్ధి కోసం పాడుపడుతూ ..మరో పక్క తన పార్లమెంట్ నియోజక వర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపేట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు అర్హులకు అందజేసేందుకు కృషి చేస్తున్నారు. సిట్టింగ్ ఎంపికే జహీరాబాద్ ఎంపి. టికెట్ లభిస్తే.... టికెట్ అశించి పార్టీలో చేరిన మధన్‌మోహన్‌రావు కాస్త ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. తాజగా దిల్‌రాజు పేరు వినిపించడంతో జహీరాబాద్ అధికార పార్టీ రాజకీయాలు తారుమారు అయ్యే అవకాశం కనిపిస్తుంది. సిట్టింగ్ ఎంపికి టికేట్ రాదనే ప్రచారం కూడ వెల్లువేత్తున్నాయి. ఎంపి. బిబిపాటిల్ బిజెపి పార్టీ నాయకులతో టచ్‌లో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో సమాచారం. సిట్టింగ్ ఎంపికి కాకుండి ఇటివల పార్టీలో చేరిన మధన్‌మోహన్ రావుకు జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ లభిస్తే తాజగా తేరపైకి వచ్చిన సిని నిర్మాత దిల్‌రాజు కూడ జహీరాబాద్ ఎంపి సీటుపై కన్నెసినట్లు తెలుస్తోంది. ఎదిఏమైన అధికార పార్టీలో రాజకీయ వేడి మొదలైనట్లు పార్టీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రతి పక్షపార్టీకి ధీటుగా ఎదర్కొనే నాయకుడు ప్రజల్లో పేరున్న కార్యకర్త మధన్‌మోహన్‌రావుగా చేప్పవచ్చు. సిని రంగంలో పేరుగాంచిన నిర్మాత దిల్‌రాజు కూడ నెనూ సైతం అంటూ రాజకీయాల్లో ప్రవేశించడం జహీరాబాద్ ఎంపి సీటుకు పోటికి సై అంటున్నట్లు టిఆర్ఎస్ వర్గాల్లో తెలుస్తోంది. ఎదిఏమైన అ ముగ్గురిలో ఎవ్వరికి లభిస్తోందో...అప్పటి వరకు వేచిచూడాల్సిందే...?

## సీఎం కేసీఆర్‌పై డీకే అరుణ ఫైర్



హైదరాబాద్,మేజర్‌న్యూస్: ప్రాంతాల మధ్య చిచ్చురేపుతున్నారని ముఖ్య మంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్యే డీకే అరుణ ధ్వజమెత్తారు. సెంటిమెంట్ పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు ఇలాంటి మతిలేని చేష్టలకు దిగుతున్నారన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో విపక్షాలు చేపట్టిన మహాధర్నాలో మంగళవారం డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టు లపై టీఆర్ఎస్ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారని, ప్రాంతాల మధ్య వివాదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. మహబూబ్‌నగర్ నుంచి నల్గొండకు నీళ్లు ఇవ్వొద్దని ఎవరూ అనలేదని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేలు కమలాకర్, జీవన్‌రెడ్డి మధ్య వాగ్వాదం



కరీంనగర్,మేజర్‌న్యూస్ : కరీంనగర్ టీఆర్ ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మంగళవారం కరీంన గర్ జిల్లా పరిషత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలనుద్దేశించి టీఆంా్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నరహంత కులు అని అన్నారు. దీనిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వెంటనే లేచి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాగా... ఇసుక మాఫియాలో 12 మంది చనిపోతే ఎందుకు కేసు పెట్టలేదని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో రాచరిక పాలన కొనసాగుతోందని, నరహంతకులు అనే మాట వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.

## నారాయణ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య



హైదరాబాద్,మేజర్‌న్యూస్: నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఒకరు మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరంలోని కూకట్‌పల్లి ప్రగతినగర్‌లో గల నారాయణ కాలేజీలో నాగసాయి అనే విద్యార్థి ఇంటర్ రెండో సంవత్సరం చదువు తున్నాడు. కాగా... నాగసాయితోపాటు మరో ముగ్గురు విద్యార్థులు కలిసి జూనియర్ విద్యార్థులనే వేధిస్తున్నారు. దీంతో కాలేజీ ప్రిన్సిపాల్ నాగసాయి తండ్రి వంశీ ధర్ కు ఫోన్ చేసి చెప్పాడు. దీనికి మనస్థాపం చెందిన నాగసాయి మంగళ వారం మధ్యాహ్నం కాలేజీ హాస్టల్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా... నాగసాయిది నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పంటకుదురు గ్రామం.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అంగన్‌వాడీలు



ఖమ్మం, మేజర్‌న్యూస్: ఓ బాల్య వివాహాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు అడ్డుకున్న సంఘటన ఖమ్మం జిల్లా అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట కాలనీలో చోటుచేసుకుంది. పదిహేనేళ్ల క్రితం మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి 20 గొత్తికోయల కుటుంబాలు ఈ కాలనీకి వలస వచ్చాయి. వీరిలో ఓ కుటుంబానికి చెందిన 6వ తరగతి చదువుతున్న 12 సంవత్సరాల చిన్నారికి పెళ్లి చేసేందుకు నిశ్చయించారు. ముహూర్తాలు పెట్టుకోవడంతో మంగళవారం ఉదయం వివాహానికి చర్ల మండలంలోని క్రాంతిపురం గ్రామానికి చెందిన మగ పెళ్లి వారు, అతని బంధువులు తరలివచ్చారు. ఈ సమాచారం అందుకున్న స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీనివాసమ్మ, వాణి, సత్యవతిలు అక్కడికి చేరుకుని బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. చిన్న వయస్సులో పెళ్లి చేయకూడ దని ఇరు కుటుంబాల వారికి అవగాహన కల్పిస్తుండగా వారు వాగ్వాదానికి దిగారు. దాం తో అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక సర్పంచ్, ఎంపిటీసీ, ప్రధానో పాధ్యాయుడు, గ్రామస్తులకు సమాచారం అందించగా వారంతా అక్కడి చేరుకు న్నారు. 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని, పోలీ సులకు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో పెళ్లి నిలిపివేశారు. అనంతరం బాలిక తల్లి దండ్రులకు అంగన్‌వాడీ కార్యకర్తలు మరోసారి అవగాహన కల్పించి చిన్నారిని ప్రభుత్వ హాస్టల్‌లో చేర్పించి చదువు చెప్పిస్తామనగా తల్లిదండ్రులు అంగీకరించారు.

# గ్రామాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించాలి

- రాష్ట్ర సివిల్‌సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి
- కుటీర పరిశ్రమలను ప్రోత్సాహిస్తాం
- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్




వరంగల్‌రూరల్ ప్రతినిధి,మేజర్‌న్యూస్ః గ్రామాలల్లో ఉత్పత్తుల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించాలని రాష్ట్ర పౌరసరఫరాల కార్పోరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మగళవారం కలెక్టరేట్ సమావేవ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ , నర్సంపేట నగర పంచాయితీ పరిదిలోని ప్రశాంతి మహిళ పట్టణ సమాఖ్య సభ్యులకు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై సంబందిత శాఖలు, బ్యాంకర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సివిల్‌సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ప్రశాంతి మహిళా పట్టణ సమాఖ్యలో సుమారు 800 మంది సభ్యులు ఉన్నారని నర్సంపేట మున్సిపాలిటీగా మారడంతో ఈజిఎస్ ద్వారా పనులు కల్పించలేకపోవడంతో , మరల వీరికి పనులు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం ఉపాదిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు తక్కువ పెట్టుబడితో స్థాపించి నిర్వహించగలిగితే కుటీరపరిశ్రమలను ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సాహిస్తామని ఈమేరకు ఇప్పటికే అనేక మార్లు సమావేశాలు నిర్వహించి ఏఏ కుటీర పరిశ్రమల ఏర్పాటుచేసేందుకు అనుకూలంగా ఉటాయో చర్చించినట్లు తెలిపారు. పరిసర ప్రాంతాలలో దొరికే ముడి సరుకుల ఆదారంగా పరిశ్రమలు నులకొల్పాలని సూచించారు. నర్సంపేట ప్రాంతాన్ని ప్రత్యేకంగా పరిగణించి కుటీరపరిశ్రమలకు 100 యూనిట్లు మంజూని చేయాలని జిల్లా కలెక్టర్‌ను పెద్ది కోరగా స్పందించిన కలెక్టర్ మంజూరి చేస్తామని తెలిపారు. స్థానిక పంటలు, ఇతర అందుబాటులో ఉండే వనరులు ముడి సరుకులు ఆదారంగా ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లను ఏర్పాటు, పసువు, కారం, కార్న్‌ఫ్లోర్ తదితర కుటీర పశ్ర మలు ఏర్పాటు చేయాలని, మహిళా సంఘాలకు తెలిపారు. ఇందుకు అవసమైన శిక్షణా పరగతులను నిర్వహిస్తామని, కుటీరపరిశ్రమల ద్వారా వేలాది మంది మహిలలకు ఉపాదితో పాటు ప్రజలకు కల్తిలేని సరుకుల లబిస్తాయని పెద్ది సుదర్శన్‌రెడ్డి వివరించారు.

**కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ**

శాశ్వత ఆదాయానికి ఉత్పాదిక రంగాల పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లాలో కుటీర పరిశ్రమలను ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. నర్సంపేట పట్టణ ప్రశాంతి సమాఖ్యకు కుటీర పరిశ్ర మల ఏర్పాటుకుగాను దశల వారిగా 100 యూనిట్లను మంజూరి చేస్తామని అన్నారు. మహిళలు వారు నెలకొల్పదలచిన పరిశ్రమలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, అదేవిదంగా ఉత్పత్తి వస్తువుల మార్కెటింగ్ మార్గాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్గిండాలని, నిరంతర మార్కెటింగ్ మార్గాలను ఆన్వేశించాలని అన్నారు. అలాగే లాభసాటి పరిశ్రమల ను నులకొల్పుకోవాలని సూచించారు. జిల్లాలో విజయవంతంగా నడుస్తున్న సహకార సంఘాల పరిశ్రమలు ఉన్నాయని వాటిని క్షేత్రస్థాయిలో పర్యటించి విషయాలను తెలుసు కోవాలని తెలుపుతూ జిల్లా యాంత్రాగం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నా రులకు పల్లిపట్టీలు ఇవ్వనున్నామని ఈమేరకు పల్లిపట్టీ తయారి యూనిట్, కారం, పసుపు, చాక్‌పీస్, క్లాత్‌బ్యాగ్స్, పేపర్‌ప్లేట్, చెప్పుల తయారి తదితర యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

సహకార సంఘాలు చేసిన ఉత్పత్తులకు ప్రత్యేక జనరల్ స్టోర్స్ ఏర్పాటు చేస్తామని పరిశ్రమలు నెలకొల్పి లాభాలు గడించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, పరిశ్రమల శాఖ జియం హరిప్రసాద్, పియంఈజిపి రీజినల్ మేనేజర్ సంతోష్, నర్సంపేట నగర పంచాయితీ కమీషనర్ మల్లికార్జునస్వామి, ప్రశాంతి పట్టణ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# నాగారంను దేశానికే ఆదర్శ క్లస్టర్‌గా తీర్చిదిద్దుదాం

- గ్రామీణాభివృద్ధి సర్పంచుల నాయకత్వంపైనే ఆధారపడివుంది
- జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి



సూర్యాపేటప్రతినిధి/నాగారం/తుంగతుర్తి, మేజర్‌న్యూస్: నాగారం మంబలమును రాష్ట్రానికేకాక దేశానికే ఆదర్శ క్లస్టర్‌గా తీర్చిదిద్దే ప్రక్రియలో గ్రామపంచాయతీ సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన నాగారం మండల కేంద్రంలో జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్విహించిన చర్చా కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ అందుబాటులో వున్న వనరులను సద్వినియోగం చేసుకునేందుకు పని సంస్కృతిని అవలచ్చుకోవాలని ప్రజలకు సూచించారు. అక్ష్యశుద్ధితో ఏదైనా సాదించగలమని తెలంగాణ ఉద్యమం రుజువు చేసిందన్నారు. అలాగే మన దేశంలో వనరులు పుష్కలంగా వున్నప్పటికి అలసత్వం వలన గత (70) ఏళ్ళలో ఆశించిన ప్రగతి సాధించలేక పోయినట్లు అభిప్రాయపడినారు. కోట్లాది రూపాయల ఖర్చుతో నిర్మించిన తాగునీటి వనరులు, రోడ్లు, డ్రైనేజీలు, భవనాలు నిర్వహణ పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు శ్రద్ధచూపాలని చెప్పారు. ప్రకృతి పరంగా లభించిన చెట్లు, గాలి, నీరును సంరక్షించుకోవలని అన్నారు. నీటి చుక్కను పొదుపు చేసేందుకు పంట భూముల్లో కందకాలు నిర్మించుకోవాలని కోరారు. అందులో భాగంగా గ్రామాలకు పునర్వైభవం తెచ్చేందుకు, పూర్తిస్థాయి మౌళికవసతులను కల్పించుటకు నాగారం మండలం ను ప్రయోగాత్మక క్లస్టర్‌గా ఎంపికజేసినట్లు పేర్కొన్నారు. 3 సంవత్సరాలల్లో ఉత్తమక్లస్టర్‌గా అభివృద్ధి చేసే అవకాశం స్థానిక ప్రజాప్రతినిధులకు లభించినట్లు తెలిపారు. కొత్త మండలంగా నాగారం కు జాతీయస్థాయిలో గుర్తింపు తెద్దామని చెప్పారు. మూడేళ్ళలో తెలంగాణ రాష్ట్రము అభివృద్ధికి దిక్సూచిగా నిలిచిందన్నారు. నాగారం ఆదర్శక్లస్టర్‌గా అభివృద్ధి చేసేందుకు 15 రోజులకొకసారి సమీక్షించనున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ డైరెకర్టర్ జనరల్ డాక్టర్ బబ్బ్యా.ఆర్. రెడ్డి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలులో అంతరాలను అధిగమించేందుకు తమ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం 40 వేల మంది ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతివ్యక్తి జీవనాధార నైపుణ్యమును పెంచేందుకు శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ ద్వారా సంపదను ఉపాదజని సృష్టించే సాంకేతిక మద్దతును సంస్థ ద్వారా ఇవ్వనున్నట్లు తెలిపారు. నాగారం ను గ్రామీణా పర్యాటక కేంద్రంగా తీరిదిద్దే ప్రతిపాదనలు వున్నట్లు తెలిపారు. మౌళిక వసతులను సక్రమంగా వాడుకుని ఆదర్శక్లస్టర్ రూపొందించులో సర్పంచులు, యంపిటీసిలు అంకిత బావంతో పనిచేయాలని కోరారు. నాగారం మండలంలోని 9 గ్రామపంచాయతీలను 2017 డిసెంబర్ నాటికి ఓ.డి.ఎఫ్ గా తీర్చిదిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ తె లిపారు. మండలంలో 58శాతంగావున్న అక్షరాస్యతను మూడేళ్ళలో వందశాతానికి చేర్చనున్నట్లు తెలిపారు. ఫణిగిరి అభివృద్ధికి రూ. 1.70 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తె లిపారు. నాగారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇ-ప్రాధమిక ఆరోగ్యకేంద్రంగా అభివృద్ధిచేసి, నిమ్స్ వైద్యనిపుణులతో అనుసందానం చేయనున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, ఉద్యానవనాలు, పశుపోషణ, మత్సరంగాల్లో మౌళికవసతులు కల్పించుట, పర్యాటక రంగాలను సమగ్రదృష్టితో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తద్వారా మండల జనాభాలో (26) శాతమున్న ఎస్సీలు, (4)శాతమున్న ఎస్టీలు, (60) బి.సీలు జీవనప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త గంటా గోపాల్‌రెడ్డి, డాక్టర్,, శివరాం, సంయుక్త కలెక్టర్‌డి. సంజీవరెడ్డి, ట్రైనీ కలెక్టర్ ఉదయ్‌కుమార్, డిఆర్‌డివో కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున జన్మదిన వేడుకలు



సూర్యాపేట టౌన్: యువసామ్రాట్ అక్కినేని నాగార్జున వేడుకలు మంగళవారం స్దానిక తాళ్లగడ్డలో నాగార్జున ఫ్యాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. నరేందర్‌నాయుడు ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఆర్. దామోదర్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లడారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి, నూకల మదుసుధన్‌రెడ్డి, బైరు వెంకన్నగౌడ్, ఆయూబ్‌ఖాన్, సయ్యద్‌అలీ, కక్కిరేణి సత్యనారాయణ, చౌక్కయ్యగౌడ్, ఈద ప్రవీణ్, వెపటి సురేష్, రాపర్తి శ్రీను, లిగస్వామి, సాజీత్‌ఖాన్ బైరు సాయికిరణ్, ఎ.అఖిల్, యం. సుదీర్, బి. శివ, షేక్, జహంగీర్, తదితరులు పాల్గోన్నారు.

# పాడిపశువుల భీమా పథకాన్ని ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి

- పాడిపశువుతో పాటు రైతుకు రూ. లక్ష భీమా సదుపాయం
- సంక్షోభ సమయంలో రైతును ఆదుకున్నది పాడిపశువులే



మోతె పిచ్చిరెడ్డి, పశుసంవర్ధకశాఖ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట, మేజర్‌న్యూస్: 60సంవత్సరాల ఉమ్మడి పాలనలో తెలంగాణ వ్యవసాయము, పాడిపరశ్రమ సంక్షోభంలో చిక్కుకుని రైతాంగం తీవ్రంగా నష్టపోయినట్లు రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆర్వపల్లిలో ఏర్పాటు చేసిన చేసిన కార్యక్రమంలో పాడి పశువుల భీమాపథకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మేలు జాతి పశువుల ప్రదర్శనను పరిశీలించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు లేనివిధంగా భీమా ప్రిమియంలో 80శాతమును సబ్సీబిగా ప్రభుత్వమే భరించనున్నట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసిన పాడి యూనిట్లకే భీమా సదుపాయం ఉండేదని తెలిపారు. ఇప్పుడు అన్ని పాడి పశువులకు భీమాను వర్తింపచేస్తున్నట్లు వివరించారు. పాడిపశువు విలువ రూ. 10 వేలు వుంటే రైతు రూ. 35 లు చెల్లించాలని, ప్రభుత్వం 80శాతము సబ్సీబిగా రూ. 140 లు భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా పాడి పశువు విలువ రూ. 20 వేలు వుంటే రైతు రూ. 71 లు, పశువు విలువ వుంటే రైతు రూ. 106 లు, పశువు విలువ రూ. 40 వేలు వుంటే రూ. 142 లు, పశువు విలువ రూ. 50 వేలు వుంటే రైతు రూ. 177 లు, పశువు విలువ రూ. 60 వేలు వుంటే రైతు రూ. 212 లు మాత్రమే చెల్లించాలని తెలిపారు. 20శాతము ప్రిమియం మాత్రమే రైతు చెల్లిస్తే చాలని వివరించారు. పాడి పశువు భీమాతోపాటు రైతుకు కూడా రూ. లక్ష భీమా భరోసా లభిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులకు సూచించారు. తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పాడిపరిశ్రమ సంస్థ చైర్మన్

## గణనాథునికి పూజలు


భానుపురి, మేజర్‌న్యూస్: పట్టణంలోని తాళ్ళగడ్డలో మంగళవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో గణపయ్యను పూజించాలని, వర్షలు బాగ పడాలని, పంటలు పండాలని అన్నారు. ప్రజలందరు సుఖసంతోశాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్ధించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి, నూకల మదుసుధన్‌రెడ్డి, బైరు వెంకన్నగౌడ్, ఆయూబ ్ఖాన్, సయ్యద్‌అలీ, కక్కిరేణి సత్యనారాయణ, చౌక్కయ్యగౌడ్, ఈద ప్రవీణ్, వెపటి సురేష్, రాపర్తి శ్రీను, లిగస్వామి, బైరు సాయికిరణ్, సాజీత్‌ఖాన్, నరేందర్‌నాయుడు తదితరులు పాల్గోన్నారు.

# సింగిల్ విండో ద్వారా పరిశ్రమలకు అనుమతులు



విజయవాడ, సూర్య బ్యూరో : జిల్లాలో ఔత్సహికులైన చిన్న పరిశ్రమలు స్థాపించే వారి కోసం సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులు తక్షణమే మంజూరు చేసే విధంగా జిల్లా పరిశ్రమల కేంద్రం పనిచేస్తుందని జిల్లా కలెక్టరు బి. లక్ష్మీకాంతం అన్నారు. మంగళవారం జిల్లా పరిశ్రమల పోత్సహక కమిటీ చైర్మన్, కలెక్టరు, తన క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖాధికారులు, సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఔత్సహికులైన యువత పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా కావలసిన మౌలిక సదుపాయలతోపాటు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యే విధంగా తోడ్పాటు అందిస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 68 యూనిట్లు అనుమతులు మంజూరు చేయగా కోటి 70లక్షల 73వేల 426 రూపాయలు రుణాలు బ్యాంకుల ద్వారా లబ్దిదారులకు విడుదల చేయటం జరిగిందన్నారు. వీరిలో 5గురు ఎస్‌సి లబ్దిదారులకు జగ్గయ్యపేట, మచిలీపట్నం పరిశ్రమల కేంద్రాల్లో పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేయటం జరిగిందన్నారు. పరిశ్రమల కేంద్రం ద్వారా ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో 13 ఔషద కంపెనీ పాల్గోని ఎమ్.ఎస్.ఇ., బి.యస్.ఇ., క్రెమిస్టీ, చదివిన 52 మంది ఉద్యోగా అవకాశాలు కల్పించటం జరిగందన్నారు. అదే విధంగా త్వరలో ఔషద కంపెనీలచే జాబ్‌మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జిల్లా పరిశ్రమల శాఖ కృషి చేస్తుందన్నారు. పరిశ్రమల శాఖలో వివిధ రకాల పరిష్కారం కాని అర్జీ లను స్వతరం పరిష్కారించాలని కలెక్టరు డి.ఐ.సి. జి.ఎమ్. ఎ. సుధాకర్‌కు ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎంపికైనా లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసేవిధంగా ముందుకు రావాలని ఎల్.డి.ఎమ్. వేంకటేశ్వరెడ్డిని ఆదేశించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు పరిశ్రమల పోత్సహక కమిటీ పని చేస్తుందని కలెక్టరు బి.లక్ష్మీకాంతం అన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



తుంగతూర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని టియన్‌జిజాలు సి.పి.యస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొసాగించాలని జియన్‌బిజా ఉద్యోగ సంఘం తుంగతూర్తి అధ్యక్షులు జె. శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌టి ఓ ఆఫీసు ముందు సి.పి.యస్ సెప్టెంబరు 1న నిరసన కార్యక్రమాలు చేపట్టి నల్ల బాడ్జీలు దరించాలని పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. కొత్త పెన్షన్ విదానాన్ని సామాజిక ఆర్థిక భద్రత లేకుండా పోతుంద న్నారు. ఉద్యో పలుకు మేలు జరిగే పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పి.వి రామకృష్ణ, కె. మనోహర్, విఆర్వో ఎస్కే లతీఫ్, లాలమ్మ, కోడి వెంకన్న, యాక స్వామి, సబ్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారికి అభిషేక సేవను ప్రవేశపెట్టిన తిరుమలనంబి

### తిరుమల జెఇఓ శ్రీనివాసరాజు

తిరుమల, సూర్యప్రతినిధి : కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి అభిషేక సేవను ప్రవేశపెట్టిన ఘనత తిరుమల నంబికి దక్కిందని తిరుమల జెఇఓ కె.ఎస్. శ్రీనివాసరాజు అన్నారు. తిరుమల జెఇఓ, సివిఎస్ఓ ఆకే రవికృష్ణతో కలిసి శ్రీవారి ఆలయ దక్షిణ మాడ వీధిలో గల తిరుమలనంబి 1044వ అవతారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమలనంబి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెఇఓ మాట్లాడుతూ శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారని తెలిపారు. ఆయన తన తాత అయిన యమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనం తీర్థం నుంచి ప్రతిరోజూ జలాన్ని తీసుకొస్తున్నపడు శ్రీవారిని అభిషేకించేవారన్నారు. వృద్ధాప్యంలో కూడా పాపవినాశనం తీర్థం తీసుకువచ్చినపడు స్వామి వారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవింపచేసిన ఆకాశగంగ తీర్థంతో అభిషేకం చేయవలసిందిగా ఆజ్ఞాపించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. తిరుమలనంబి స్వామి వారికి పుష్ప కైంకర్యం, మంత్ర పుష్పకైంకర్యం ఇతర కైంకర్యాలను చేస్తూ తిరుమలలో ఉంటూ అపరభక్తుడిగా నిలిచాడని, శ్రీమద్ రామానుజాచార్యులకు రామాయణంలోని 18 రహస్యార్థాలను చెప్పి, విశిష్టాద్వైత మతానికి పునాది వేశారని తెలియజేశారు. శ్రీవారి వైభవాన్ని నలుదిశలా చాటడానికి కృషి చేసిన పరమ భక్తుల జన్మదినాల సందర్భంగా ప్రతి సంవత్సరం వారి పేరుపై ఉన్న ఉప ఆలయాల్లో వార్షికోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలనంబి వంశీకులు తాతాచార్య కృష్ణమూర్తి, సి.రంగనాథన్, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి చొక్కలింగం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటి అధ్యాపకులు ప్రొఫెసర్ కన్నన్, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు


- అందుబాటులోకి అత్యున్నత సాంకేతిక పరికరాలు
- త్వరలో మరో 14 ఉచిత డయాగ్నస్టిక్ కేంద్రాలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం వైద్య పరంగా ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మంగళవారం ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో మెడ్‌టెక్ జోన్ (ఎమ్‌టెజ్) ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతోం దన్నారు. ప్రశంసనీయమైన చర్యగా ప్రతిఒక్కరు గుర్తించాలని అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేసే దిశలో ఆయా పరికరాలను 80 శాతం విదేశాల నుండే దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. నార్వే , స్విజ్జర్ లాండ్, జర్మని తదితర దేశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య పరికరాల పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడ్‌టెక్ జోన్ పరిధిలో ఉన్నత ప్రమాణంతో కూడి అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావలన్నదే ప్రభుత్వం విధానం అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులకు ప్రతిబంధకంగా కొందరు వ్యక్తులు ప్రవర్తిస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారిపై న్యాయపరిధికి లోబడి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ద్వారా పట్టణ ప్రాంతాలలో వైద్య చికిత్సలను అందిస్తున్నామని వీటి ద్వారా ప్రతిరోజు 15 వేల మందికి పైగా వైద్య సేవలు అందుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో 18 ఉచిత దయాగ్నస్టిక్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని త్వరలో మరో 14 అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. చిన్న చిన్న మరమత్తుల వలన ఎంతో ఖరీదైన వైద్య పరికరాలు నిరుపయోగంగా వున్నాయని వాటిని సమర్థవంతంగా పనిచేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. చంద్రన్న సంచార కేంద్రాల ద్వారా డాక్టరు డయాగ్నస్టిక్, నర్సు తో కూడిన సేవలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లడం, ఆ వాహనాలను జిపిఎస్ ద్వారా అనుసంధానం చేయడం జరుగుతోందన్నారు. మెడ్‌టెక్ జోన్ ఏర్పాట్ల నిర్మాణాలలో జరుగుతున్న ప్రగతి తదితర వివరాలను విలేకరులకు మంత్రి వివరించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీమతి పూనం మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెడ్‌టెక్ పార్క్ నిర్మాణం, పారదర్శకంగా జరుగుతుంది. వాటిపై వచ్చే ఆరోపణలు అవాస్తవం ఆ దిశలో చేపట్టే వివిధ వైద్య సంబంధ అంశాలను ఎంతో పారదర్శకంగా చేపడుతున్నామని, వాటికి జవాబుదారి తనంతో కూడిన హామీని ఇస్తున్నామన్నారు. ప్రభుత్వపరంగా చేపట్టే పనులలో ఏమైనా సందేహాలు తదితరాలు ఉంటే తమతో సంప్రదించి వివరణ తీసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వ వైద్య సలహాదారు, మరియు ఎమ్‌టెజ్ సిఇవొ జితేంద్ర కుమార్ శర్మ ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ సంబంధించిన వివిధ దశల ప్రక్రియ అందుకు పరిగణలోకి తీసుకున్న అంశాలను విలేకరులకు కూలంకుశంగా వివరించారు. విలేకరుల అడిగిన పలు ప్రశ్నలకు డ్యాక్యుమెంటేషన్ తో కూడిన వివరాలను అందించారు.



## గిరిజనుల సంక్షేమం కోసం చర్యలు

### ఏపీ సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు



విజయవాడ, సూర్య బ్యూరో : గిరిజనుల సంక్షే మం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుం టోందని ఏపీ సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. గిరిజనుల సంక్షే మం కోసం పనిచేసిన గిడుగు రామ్మూర్తి జయం తినే ఏపీ తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటోందని చెప్పారు. మంగళవారం గిరిజన సంక్షే మ విధానం, పరిశోధన, ఉత్తమ పాలనా పద్ధతు లపై జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ఏపీ సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, స్పెషల్ కమిషనర్ పద్మజ, ట్రైబెల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో గిరిజనుల సంక్షేమం కోసం నాటి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందన్నారు. ఎన్టీఆర్ పరిపాలనలో ఏపీలోని ఐటీడీఏల పనితీరు దేశానికే తలమానికంగా నిలిచాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఓ గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకున్న ఘనత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని, గిరిపుత్రుల సంక్షేమం, అభివృద్ధి నిమిత్తం రూ. 4253 కోట్లను కేటాయించడం జరిగిందని అన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎదురవుతోన్న సవాళ్లను విశ్లేషించే నిపుణుల అవసరం ఉందన్నారు. గ్లోబలైజేషనుతో గిరిపుత్రులు ఏమేం ఇబ్బందులు పడుతున్నారనే దానిపై విశ్లేషించడం జరుగు తుందని, గిరిజన పరిశోధనా సంస్థను విశాఖపట్టణంలో ప్రారంభించామని మంత్రి నక్కా ఆనంద్‌బాబు వివరించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎపిఎన్‌జివో నేతలు



- ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ధన్యవాదాలు
- ఆర్టీసీ ఎన్.ఎం.యు సంఘ గోల్డెన్ జూబ్లి వేడుకలకు ఆహ్వానం
- నంద్యాల శాసనసభ ఎన్నికలలో గెలుపు పట్ల అభినందనలు
- ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.ఆశోక్‌బాబు

విజయవాడ, సూర్యబ్యూరో : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించినందుకు ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.ఆశోక్‌బాబు నేతృత్వంలో పలువురు ఎన్.జి.వో నాయకులు మంగళవారం ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడిని ఆయన నివాసంలో కలసి ధన్యవాదాలు తెలియజేయడంతో పాటు నంద్యాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందడం పట్ల అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కారుణ్య నియామకాలలో ఇంటర్మీడియేట్ విద్యార్హత ను కల్పించడం, కారుణ్య నియామకం అవసరం లేని వారికి ఎక్స్‌గ్రేషియాను పెంచడంతో పాటు మచిలీపట్నం, శ్రీకాకుళం, చిత్తూరు పట్టణాలలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటి అద్దె భత్యాన్ని 20 శాతానికి పెంచడం, సచివాలయ ఉద్యో గులతో సమానంగా హెచ్.వో.డి కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సి.ఆర్.డి.ఏ పరిధిలో ఉచిత బస్‌పాస్‌లు మంజూ రు వంటి ఉద్యోగుల పట్ల సానుకూల నిర్ణయాలను తీసుకునందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆశోక్‌బాబు ముఖ్య మంత్రికి వివరించారు. ఎ.పి.యస్.ఆర్.టి.సి నేషనల్ మజ్దూర్ యూనియన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 12న విజయవాడలో గోల్డెన్ జూబ్లి వేడుకలను నిర్వహించనున్నారని, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురగా గల పద్మావతి ఘాట్‌లో నిర్వహించే గోల్డెన్ జూబ్లి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎన్.ఎం.యు సంఘం ఆహ్వాని స్తున్నట్లు ఆశోక్‌బాబు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల తమ ప్రభుత్వం ఎపడూ సాను కూల దృక్పదంతో ఉంటుందన్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కొంత జాప్యం జరిగినప్పటికి ఉద్యోగుల సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉంటానన్నారు. 12 తేదిన ఎ.పి.యస్.ఆర్.టి.సి ఎన్.ఎం.యు గోల్డెన్ జూబ్లి వేడుకలకు తాను తప్పక హాజరవుతానని ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘ నాయకులకు తెలిపారు. ముఖ్యమంత్రిని కలసిన వారిలో పి.ఆశోక్‌బాబు తో పాటు ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి వీరేంద్రబాబు, సంఘ నేతలు ఎ.విద్యాసాగర్, కోనేరు శ్రీనివాసకుమార్, వి. జగదీష్, ఎ.పి.యస్.ఆర్.టి.సి ఎన్.ఎం.యు సంఘ నాయకులు వై.శ్రీనివాసరావు, వి.శివారెడ్డి, టి.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఖాతాదారుల కోసం ద్విదశాబ్ది పథకం




విజయవాడ, సూర్యబ్యూరో : బ్యాంకు ఖాతాదారుల కోసం ద్విదశాబ్ది పథకాన్ని ప్రారంభించినట్లు ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. సుబ్బయ్య అన్నారు. ఎక్కువ వడ్డీ అందించే ఈ పథకం ద్వారా కనీసం వెయ్యి రోజులు డిపాజిట్ చేయా ల్సి ఉంటుందని చెప్పారు.సెప్టెంబర్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ పథకంలో మామూలు ఖాతాదారులకు 9.25 వడ్డీ, సీనియర్ సిటిజన్స్‌కు 9.75 శాతం వడ్డీని అందిస్తున్నట్లు వివరించారు. మంగళవారం హనుమాన్‌పేటలో ద సిటిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కస్టమర్స్ మీట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం రూ. 1700 కోట్లు టర్నోవర్ కలిగిన తమ బ్యాంకుకు రూ.970 కోట్లు డిపాజిట్లు, రూ.730 కోట్లు అడ్వాన్స్‌లు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 18, తెలంగాణలో 18, ఇతర రాష్ట్రాల్లో 6 కలిపి మొత్తం 42 బ్రాంచ్‌లలో 29,800మంది షేర్‌హోల్డర్లు ఉన్నారని తెలిపారు. సెప్టెంబర్ 17న నాగోల్‌లోని నిమంత్రణ్ ఫంక్షన్‌హాల్‌లో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో సంస్థ డైరెక్టర్లు వైఎస్ఆర్ మూర్తి, ఎం. శ్రీనివాసులు, సోమలింగగౌడ్, బ్యాంకు మేనేజర్ అశోక్‌కుమార్, శివకుమార్, శివరాజన్, ప్రియాంక, ఏ.వీ స్వామి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

# మీకు ప్రజల అరోగ్యం పట్టదా?

- విష జ్వరాలతో గ్రామం అల్లాడుతుంటే నిర్లక్ష్యం ఏమిటి?
- వైద్యుల నిర్లక్ష్యంపై, అపరిశుభ్రతపై మంత్రి ఆగ్రహం
- గ్రామ అభివృద్ధికి స్వంత నిధులు కేటాయింపు
- ఈదర గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలి
- రెండు రోజుల్లో విష జ్వరాలు తగ్గుముఖం పట్టాలి
- 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలి
- అధికారులతో మంత్రి శిద్ధా రాఘవరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముండ్లమూరు మండలం ఈదర గ్రామంలో విష జ్వరాలు ప్రబలకుండా పూర్తి స్థాయిలో అరికట్టడానికి అన్నీ రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ శాస్త్ర సాంకేతిక శాఖామంత్రి శిద్ధా రాఘవరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఈదర గ్రామంలో విష జ్వరాలు బారినపడిన బాధితులను పరామర్శించి పలు వీధులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈదర గ్రామ పంచాయితీలో గల అంకమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. డాక్టర్ల సలహా మేరకు త్రాగు నీటిని వేడి చేసి త్రాగాలని, తీసుకునే పదార్థాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. గ్రామంలో గల అపరిశుభ్రమైన వాతావరణం మంత్రిని ఆశ్చర్యాన్ని గురి చేసింది. గ్రామంలో ఎక్కడా చూసిన మురుగునీరు రోడ్లపై ఉండటం, డ్రైనేజీలు పూడిక తీయకపోవడం పట్ల పంచాయితి సెక్రటరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మరుగుగునీరు రోడ్లపై కన్పించకూడదని, డ్రైనేజీలు అన్నింటిని రెండు రోజుల్లోపుగా యుద్ధ ప్రాతిపదికన పూడిక తీయించాలని పంచాయితీ సెక్రటరీని ఆదేశించారు. ఈదర గ్రామంలో విష జ్వరాల ప్రబలకుండా కంట్రోల్ చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఇకముందు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గల అన్నీ మండలాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి జిల్లా పంచాయితి అధికారి ప్రసాద్‌ను ఆదేశించారు. గ్రామంలో విష జ్వరాలు బారిన పడిన ప్రజల స్థితిగతులు తెలుసుకోవాలని ఈదర గ్రామానికి హుటాహుటిన రావాల్సి వచ్చిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల డాక్టర్ వెంకట్రావు గ్రామానికి 15 రోజులకొకసారి రావడం జరుగుతున్నదని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

నెల రోజుల నుంచి గ్రామ ప్రజలు జ్వరాల బారిన పడి బాధలు పడుతుంటే డాక్టరుగా సేవలందించే విషయంలో నిర్లక్ష్యం వహించడంపై మంత్రి డాక్టుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు ఇటువంటి డాక్టర్ల నుంచి వస్తున్నదని వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఇన్‌చార్జ్ డీఎం అండ్ హెచ్‌వో సురేష్‌ను ఆదేశించారు.

ఈదర గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని మంత్రి సందర్శించారు. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంటాలని, జ్వరాల బారినపడిన బాధితులకు అందించిన ట్రీట్‌మెంట్ వివరాలు రోజువారి నివేదిక అందించాలని ఇన్‌చార్జ్ డిఎం అండ్‌హెచ్‌వోలను ఆదేశించారు. జిల్లాలో వర్షాలు పడుతున్న కారణంగా సీజనల్ డీసిజెస్ ప్రబలే అవకాశం వుందని, డాక్టర్లు అందరూ గ్రామాల్లో పర్యటించాలని, యపారిశుద్ధ్యంపై దృష్టి సారించి ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలు తెలిపాలని, జ్వరాల బారినపడకుండా ఉండేలా తగిన జాగ్రత్తలు సూచించాలన్నారు. జిల్లా పంచాయితి అధికారి పంచాయితి సెక్రటరీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామాల్లో పారిశుద్ధ్యంపై సమీక్షించాలని మంత్రి సూచించారు. గ్రామానికి అవసరమైన డ్రైనేజీ వ్యవస్థకు రూ 30 లక్షలు జిల్లా కలెక్టర్ వారి ద్వారా, అలాగే తన స్వంత నిధుల నుంచి రూ 10 లక్షల మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.


ఈదర గ్రామంలో అంచెలంచెలుగా సిమెంట్ రోడ్లు వేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలో గల అన్నీ కరెంటు స్థంబాలకు రేపటిలోగా వీధి దీపాలు వేయించాలని జిల్లా పంచాయితి అధికారిని ఆదేశించారు. డాక్టర్లు అందుబాటులో ఉండి విష జ్వరాలు ప్రబలకుండా చూడాలన్నారు. డ్రైనేజీలో గల పూడికను 14వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకోవాలని మంత్రి పంచాయితి సెక్రటరినరి ఆదేశించారు. దర్శి నియోజకవర్గ ప్రత్యేక అధికారి డా బి రవి గ్రామంలో పరిస్థితులు కుదుటపడేంత వరకు ఉండాలని ఆదేశించారు. గ్రామంలో విష జ్వరాల బారినపడిన కొండారి గురవమ్మ, గాజుల చంద్రమ్మలను కలిసి పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. వారికి మంత్రి పండ్లు పంపిణీ చేశారు. జ్వరాలు బారిన పడిన బాధితులకు కావాల్సిన మందులు ఇప్పించే ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో విష జ్వరాలు రెండు రోజుల లోపు కంట్రోల్ చేయడానికి కృత విశ్వయంతో పని చేయాలని మంత్రి ఆదేశించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి డా బిరవి, పంచాయితి అధికారి ప్రసాద్, ఇన్‌చార్జ్ డిఎంహెచ్‌వో డా. సురేష్, మండల అధ్యక్షులు యం వెంకట్రామయ్య, ఎంపిడివో, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాలవ శ్రీనివాస్‌ను అభినందించిన సీఎం



విజయవాడ, సూర్యబ్యూరో : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మంగళవారం సమాచార శాఖామాత్యులు కాలవ శ్రీనివాసులు సీఎం నివాసంలో కలిశారు. ఈ సందర్బంగా నంద్యాల ఉప ఎన్నికల్లో నాయకులు, కార్యకర్త లు అందరినీ సమన్వయం చేసి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి విజయానికి కృషి చేశారని మంత్రి కాలవ శ్రీనివాస్‌ను సీఎం అభినందించారు. అహర్నిశలూ శ్రమించి పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించారంటూ మంత్రికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## కనకదుర్గమ్మకు 108 స్వర్ణ పుష్పాల బహూకరణ



విజయవాడ, సూర్యబ్యూరో: ప్రఖ్యాత పుణ్య క్షేత్రమైన ఇంద్రకీలాద్రిపై కొలువైన జగ న్మాత కనకదుర్గమ్మకు కర్నూలు జిల్లా బేతం చర్ల నివాసి గుండా వెంకటరమణ దంపతులు 108 స్వర్ణ పుష్పాలను బహూకరించారు. అమ్మవారి పూజకు వాటిని వినియోగించాలని ఈ సందర్బంగా దాతలు కోరారు. అనంతరం దేవస్థానం అధికారులు దాత కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయిం చారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం చేయగా దేవస్థానం అధికా రులు అమ్మవారిపటం, ప్రసాదాలను అందజేశారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు



దర్శి, మేజర్‌న్యూస్ : నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని రాష్ట్ర అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం దర్శి నియో జక వర్గ ప్రత్యేకాధికారి జి. రవి అధ్యక్షతన జరిగింది. 5 మండలాలకు చెందిన ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. చేసిన అభివృద్ధికి గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లడానికి గ్రామ స్థాయిలో స్వయంగా పర్యటించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5 నుండి గ్రామాల్లో పర్యటిస్తానన్నారు. అధికారులు విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెనుకబడిన నియోజకవర్గం దర్శిని అభివృద్ధి పథంలోకి తీసు కెళ్లిన ఘనత టిడిపిదేనన్నారు. గాంధి జయంతి కల్లా మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలని, ప్రతి గ్రామం స్వచ్ఛం దంగా ఉండాలని, వర్షా కాలం వలన వ్యాధులు రాకుండా చూడాలని ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పూసల సంజీవయ్య, ఎయంసి చైర్మన్ సూరె చిన సుబ్బారావు, జడ్పిటిసి స్టీవెన్, 5 మండలాల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే!

### మంత్రి పైడికొండల మాణిక్యాలరావు



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ : విద్యార్థులు సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో మంత్రి మాణిక్యాలరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత క్యాంపు కార్యాలయంలో పదవ తరగతి పబ్లిక్ పరిక్షలో ప్రతిభా అవార్డును సాధించిన విద్యార్థులకు విద్యాశాఖ ఆద్వర్యంలో ట్యాబ్‌లను మంత్రి చేతులు మీదుగా బహుమతులుగా అందజేసారు.ఈ సందర్భంగా మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ఐఐటి,నిట్ వంటి ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించి అభివృద్ధి చెందాలని మంత్రి మాణిక్యాలరావు ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు.


**విద్యాశాఖ అధికారులతో సమీక్ష**

నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు అవసరమయిన మౌలిక వసతులు కల్పిస్తామని ఇందు నిమిత్తం తరగతి గదుల నిర్మాణాలు, క్రీడా ప్రాంగణాలు స్కూలులో మంచినీటి సౌకర్యం, మురుగుదొడ్లు, పిల్లలు కూర్చునే బెంచిలు, బల్లలు, తదితర మౌలిక వసతులు కల్పనకు అధికారులు వివరాలు అందించాలని మంత్రి విద్యాశాఖ డివైఇఓను ఆదేశించారు. ఈ సందర్భంగా కిచకిచేన్ షేడ్ ఏర్పాటుకు స్కూలులో స్థలం లేని కారణంగా ఇబ్బందిగా వుందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా పంచాయితి స్థలంలో కిచేన్ షెడ్‌కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి మాణిక్యాలరావు అధికారులను ఆదేశించారు. ఇందు నిమిత్తం రెవెన్యూ, పంచాయితి అధికారులతో తనిఖీ చేయించి స్థలం ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. జవహర్ బాల అరోగ్యశ్రీ పథకంలో విద్యార్థులకు హెల్త్ కార్డులు ఇచ్చారని చైల్డ్ ఇన్‌ఫో ద్వారా సంబంధిత విద్యార్థులకు అరోగ్య వివరాలు అన్‌లైన్‌లో లింక్ చేయడం వల్ల విద్యార్థులు కోడ్ ద్వారా వారి హెల్త్ వివరాలు ఫీడ్ కాబడి భవిష్య త్తులో వారికి ఉపయోగకరంగా వుంటాయని విద్యా శాఖ అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగ ఇందుకు సంబందిత వివరాలు ఇస్తే ఈనెల 30, 31న జరిగే కాబినెట్ సమా వేశాలలో ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. సెప్టెంబర్ 5న గురుపూజ ఉత్సవం విజయవంతంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని మంత్రి మాణిక్యాలరావు దృష్టికి విద్యా శాఖ డివైఇఓ తీసుకు వచ్చారు. తాడేపల్లిగూడెం మాగంటి అన్నపూర్ణ కళ్యాణ మండపంలో సాయంత్రం 3 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులు హాజరవుతారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ యమ్. శ్రీని వాస్, ఎంఇఓ పి. హనుమాన్, పెంటపాడు ప్రధానోపాధ్యాయుడు యస్. పెద్దిరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కృష్ణాడెల్టాలో 8.42 లక్షల ఎకరాల్లో వరినాట్లు

విజయవాడ, సూర్య బ్యూరో: కృష్ణాడెల్టాలో 8.42 లక్షల ఎకరాలలో వరి నాట్లు పూర్తయ్యాయని జలవనరులశాఖ ఆధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కృష్ణా తూర్పు డెల్టాకు 30.87 టి.ఎం.సీలు, పశ్చిమ డెల్టాకు 16.49 టిఎంసీలు, మొత్తం డెల్టా అంతటికి 47.36 టిఎంసీల సాగు నీరు అందించడం జరిగిందన్నారు. దీనివల్ల 74 శాతం విస్తీర్ణంలో వరి నాట్లు పూర్తయ్యాయని ఆ ప్రకటనలో తెలియజేశారు. కృష్ణా తూర్పుడెల్టాలో బందరు కాలువ పరిధిలో లక్షా 29 వేల 988 ఎకరాలలో అంటే 90 శాతం, కెఇబి కెనాల్ పరిధిలో 71,713 ఎకరాల్లో అనగా 60 శాతం, రైవస్ కెనాల్ పరిధిలో 2,00,721 ఎకరాలు అనగా 91 శాతం, ఏలూరు కెనాల్ పరిధిలో 69,642 ఎకరాలలో అనగా 83 శాతం వరి నాట్లు పూర్తయ్యాయని తెలిపారు. కృష్ణా తూర్పుడెల్టా పరిధిలో 5,67,100 ఎకరాల విస్తీర్ణానికి గాను, 4,72,064 ఎకరాలు అనగా 83 శాతం విస్తీర్ణంలో నాట్లు పూర్తయ్యాయి. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో ఉన్న 5,71,351 ఎకరాల విస్తీర్ణానికి గాను, 3,70,50 ఎకరాలో అనగా 65 శాతం వరినాట్లు పూర్తయ్యాయని తెలిపారు.

# రోజాకు పట్టినగతే కొడాలి నానీకి పడుతుంది : జూపూడి



విజయవాడ, సూర్య బ్యూరో : నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూ డి ప్రభాకరరావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్యమంత్రి మీద చేసిన అభ్యంతర వ్యాఖ్య లను తీవ్రంగా ఖండించారు. రోజాకు పట్టిన గతే కొడాలి నానికి కూడా పడుతుంది. నంద్యాల ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేని ప్రతిపక్ష వైసీపీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. అభివృద్ధికి, అరాచకానికి జరిగిన ఎన్నికల్లో నంద్యాల ప్రజలు అభివృద్ధికి బ్రహ్మరథం పట్టా రు. నంద్యాల ఎన్నికల్లో నోరు పారేసుకున్న రోజాకు, ఓటర్లు ఏవిధంగా బుద్ధి చెప్పారో రేపు కొడాలి నానికి కూడా ప్రజలు ఇదేవిధంగా బుద్ధి చెబుతారు. ప్రతిపక్షం ఎంత దుష్ప్రచారం చేసినా, తమ ఓటు ద్వారా ప్రజలు వారికి గుణపాఠం చెబుతారన్నారు. నంద్యాల ఉప ఎన్ని కల్లో టీడీపీ ఘన విజయంతో ముఖ్య మంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి మరో 15 మంది వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే టీడీపీలోకి వస్తా మంటున్నా రన్నారు. రాబోయే 2019 ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదని తేలడంతో వైఎస్సార్‌సీపీ మూతబడటం ఖాయ మన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఆకేపోగు ప్రభాకర్, గుడిసే దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ధీర
VOICE OF WOMEN



అవనిలో సగం.. ఆకాశంలో సగం..అంతరిక్షంలో ఘనం ఇవన్ని మహిళల గొప్పదనాన్ని తెలిపే మాటలు. తగిన అవకాశాలు కల్పిస్తే మగవారితో సమానంగా అన్ని రంగాల్లో పోటీపగలమని చాలకాలం క్రితమే మహిళలు రజువు చేశారు. ఆలోచనాత్మకంగా వ్యవహరించి సమస్యను నిశితంగా శోధించి పరిష్కార మార్గాలను కనుగొనటంలో పురుషులకు ఏమాత్రం తీసిపోమని నిరూపించారు. ఇతర రంగాలకంటే కూడా, మహిళలు, రాజకీయంగా అంచలంచలుగా ఎదగడమే కాకుండా, అధికారంలోకి వచ్చిన పలు దేశాల్లో, అనేక సంస్కరణలకు శ్రీకారం కూడా చుట్టారు. ఈ నేపథ్యంలో, ప్రపంచ వ్యాప్తంగా, గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయ రంగంలో మహిళలు గణనీయంగా ఎదిగి, పలు దేశాలకు అధ్యక్షులుగానో, ప్రధాన మంత్రులుగానో కావడం, అలా అయిన వారిలో కొందరు ప్రపంచ ఖ్యాతిని ఆర్జించారు.

# మహిళలు మహారాణులు!

### మొదటి మహిళా ప్రధాని

1960లో ప్రపంచంలోనే మొట్టమొదటి సారి సిరిమావో బండార నాయకే, శ్రీలంక ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టడం అంత ర్జాతీయంగా సంచల





నం కల్గించింది. సెప్టెంబర్ 1959 లో భర్త హత్యానంతర పరిణామా లలో బండార నాయికే రాజకీయాల్లోకి రావడం, తన భర్త అడుగుజాడల్లో ఆయన సామ్యవాద విధానాలనే కొనసాగిస్తానంటూ ఎన్నికల్లో ప్రచారం చేయడం, సానుభూతి కొరకు తరచూ కళ్ల నీళ్ల పర్యంతం కావడం, అప్పట్లో చర్చనీయాంశాలయ్యాయి అప్పట్లో. 1965 ఎన్నికల్లో ఓటమిపాలైన ఆమె, తిరిగి 1970 లో గెలిచి రెండోసారి ప్రధాని అయింది. శ్రీలంక అధ్యక్షురాలిగా 1994లో ఎన్నికైన కూతురు చంద్రిక, సిరిమావోను మూడోసారి ప్రధానిని చేసింది. ఒక తరం పైగా భారతదేశంలో నెహ్రూ కుటుంబీకులు, పాకిస్తాన్‌లో భుట్టో కుటుంబీకులు, బంగ్లాదేశ్‌లో ముజిబుర్ రెహ్మాన్ కుటుంబీకులు అధికారంలో వున్నారు.

### విశ్వఖ్యాతినార్జించిన ఇందిర

20వ శతాబ్దపు విశ్వవిఖ్యాత మహిళ ఇందిరా గాంధీ భారత ప్రధానిగా రెండు విడతలుగా బాధ్యతలు నిర్వహించింది. ప్రథమ ప్రధాని,ఆమె తండ్రి నెహ్రూ మరణానంతరం లాల్ బహదూర్ శాస్త్రి మంత్రివర్గంలో సమాచార ప్రసార శాఖల మంత్రిగా ఇందిర బాధ్యతలు నిర్వర్తించి మహిళల పరిపాలనా దక్షతను లోకానికి చాటింది. శాస్త్రి హఠాన్మరణం తరువాత ప్రధాని పదవి దక్కించుకుని, మొదటి విడతలో సుమారు 11 సంవత్సరాలు ప్రధానిగా పని చేసింది. ఎమర్జెన్సీ విధించి, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి 1977 ఎన్నికల్లో ఓటమి పాలైంది. 1980 లో జరిగిన ఎన్నికల్లో గెలిచి మరో మారు ప్రధాని కాగలిగింది. గొప్ప రాజనీతిజ్ఞురాలిగా ప్రపంచ వ్యాప్త మన్ననలను పొందింది. బంగ్లాదేశ్ విమోచన కారణ భూతురాలైంది. అపర దుర్గగా ప్రతిపక్షాల మెప్పును కూడా పొందింది. 1984 లో అంగరక్షకుల చేతిలో దారుణ హత్యకు గురైంది. ఆమె కోడలు ప్రధాని కాలేకపోయినా అనధికారిక ప్రధానిగా పదేళ్లు యుపిఎ ఛైర్ పర్సన్‌గా వుంది. అలానే ప్రతిభా పాటిల్ భారత రాష్ట్రపతిగా అరుదైన గౌరవం పొందారు. స్పీకర్ పదవిని అలంకరించిన మీరా కుమార్, సుమిత్రా మహాజన్ ప్రపంచంలోనే అలాంటి పదవులు పొందిన అతి కొద్దిమందిలో ఒకరు.

### టీచర్ నుంచి ప్రధానిగా ..

ఇజ్రాయిల్ దేశం వ్యవస్థాపకుల్లో ఒకరైన గోల్డా మీర్, మొదట్లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ, భర్తతో పాటు ఉద్యమంలో పాల్గొనేది. రాజకీయాలలో కూడా చురుగ్గా వుండేది. 1948 లో ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి అయింది. దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత సోవియట్ యూనియన్‌లో ఇజ్రాయిల్ రాయబారిగా గోల్డా మీర్‌ను నియమించింది ప్రభుత్వం. దాంతో దేశానికి తిరిగొచ్చిన ఆమె లేబర్ పార్టీ జనరల్ సెక్రటరీగా వుండగా, అప్పటి ప్రధాని హఠాన్మరణంతో, తన 70 వ ఏట, 1969 లో ఇజ్రాయిల్ ప్రధానిగా బా ధ్యతలు స్వీక రించి, ఐదేళ్ల పాటు ఆ పదవిలో కొనసా గింది. 1978 లో చనిపోయింది.



### బ్రిటన్ ప్రధానిగా మార్గరెట థాచర్

బ్రిటన్ మొట్ట మొదటి మహిళా ప్రధాని మార్గరెట్ థాచర్ రసాయన శాస్త్ర పరిశోధకురాలిగా, బారిస్టర్‌గా పని చేసి, 1953 లో ఆ దేశ చట్ట సభ హౌజ్ ఆఫ్ కామన్స్ కు ఎన్నికైంది. వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించింది. 1975 లో ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నికైంది. 1979 లో ప్రధాని పదవి వరించిందామెను. పటిష్ఠ నాయకు రాలిగా పేరు తెచ్చుకున్న థాచర్, అసంతృప్తిని అణచడంలో ఆరితేరిన మహిళగా ప్రసిద్ధికెక్కింది. 1990లో ఆమె నాయకత్వాన్ని సవాలు చేసినప్పుడు, ప్రధానిగా రాజీనామా చేసి, హౌజ్ ఆఫ్ కామన్స్ నుంచి కూడా తప్పుకుంది. ఆమె ప్రవేశ పెట్టిన ప్రభుత్వ రంగ సంస్కరణలు నేటికీ పలు దేశాల్లో అమల్లో వున్నాయి. ఆమెను విమర్శించిన వారు సహితం వాటిని కొనసాగించారు.

### భుట్టో వారసురాలిగా బెనజీర్

జుల్ఫికర్ అలీ భుట్టో కూతురు బేనజీర్ భుట్టో, తండ్రి వారసు రాలిగా, 1988-90, 1993-96 మధ్య కాలంలో రెండు పర్యా యాలు పాకిస్తాన్ ప్రధాన మంత్రిగా పనిచేసింది. ప్రపంచంలోని ముస్లిం దేశాలలో ఆమె కంటే పూర్వం ఏ మహిళ కూడా ప్రధాని కాలేదు. తండ్రిని ఉరితీసిన మూడేళ్లకు కేవలం 29 సంవత్సరాల వయసులోనే, తండ్రి స్థాపించిన రాజకీయ పార్టీ ఛైర్ పర్సన్‌గా ఎన్నికైంది. తర్వా త 1988 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని గెలిపించి, ఆ దేశ ప్రధానిగా బాధ్య తలు చేపట్టింది. 2008 ఎన్నికలకు రెండు వారాల ముందు, ఒక బాంబ్ పేలుడు సంఘ టనలో మరణిం చింది బేనజీర్.

### బంగ్లా ప్రధానిగా ఖలీదా

బంగ్లాదేశ్ ప్రధానికా ఎన్నికైన బేగం ఖలీదా బేనజీర్ తరువాత ఇస్లాం దేశాలలో ఆ పదవిని చేపట్టిన రెండవ మహిళ. 1991 - 1996, 2001 - 2006 మధ్య కాలంలో బంగ్లాదేశ్ ప్రధానిగా పనిచేశారు. ఏడేళ్ల కింద అధికారంలోకి వచ్చి, ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రధాన మంత్రిగా వున్న షేక్ హసీనా వాజేద్, ఆ దేశపు రెండవ మహిళా అధ్యక్షురాలు. బంగ బంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్ పెద్ద కూతురామె. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో కొంతకాలం ఆమె ప్రతిపక్ష నాయకురాలిగా కూడా పనిచేసింది హసీనా.

### న్యూజిలాండ్ ప్రధానిగా ఎలిజబెత్ క్లార్క్

న్యూజీలాండ్ 37 వ ప్రధానిగా 1999 లో పదవిలో కొచ్చిన హెలెన్ ఎలిజబెత్ క్లార్క్ వరుసగా మూడు సార్లు అంటే 2008 వరకు ఆ పదవిలో కొనసాగారు. ఎన్నికల్లో గెలిచిన తొలి మహిళా ప్రధాని హెలెన్. 2004 నుంచి 2010 వరకు మొజాంబిక్ అధ్యక్షురాలిగా వున్న లుఇసా డయాస్ డిఓగో ఆ దేశానికి మొదటి మహిళా అధ్యక్షురాలు. జర్మనీ రాజకీయ నాయకురాలు ఎంజెలా డొరోథియా మెర్కెల్ 2005 నుంచి ఆ దేశ ఛాన్సలర్‌గా వుంది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్ని కైన తూర్పు జర్మనీ ప్రభుత్వంలో ఆమె అంతకు ముందు అధికార ప్రతినిధిగా కూడా పనిచేసింది.

### ట్రినిడాడ్-టొబాగోల ప్రధానిగా కమలా పర్సాద్

కమలా పర్సాద్ బిస్సెస్సార్ 2010 నుంచి 2015 వరకు ట్రినిడాడ్-టొబాగోల ఏడవ ప్రధానిగా పనిచేసి మహిళల సమర్థత ఎంతటిదో నిరూపించింది. ఆమె ఆదేశపు మొదటి మహిళా ప్రధాని. 2010 నుండి 2013 వరకు ఆస్ట్రేలియా 27 వ ప్రధానిగా వున్న జూలియా ఐలీన్ గిల్లార్డ్ మొదట్లో ఉప ప్రధానిగా కూడా పదవిలో వుంది. ఇలా ఎందరో మహిళలు వివిధ దేశాల్లో కీలకమైన పదవుల్లో కొనసాగుతున్నారు, వుండడం గత ఐదారు దశాబ్దాల మహిళా సాధికారతకు నిదర్శనం. మేము సైతం అంటూ రాజకీయాల్లో రాణిస్తూ.. ప్రపంచ ప్రఖ్యాతిని ఆర్జిస్తున్నారు.





# మెడ అందంగా..నాజూగ్గా ఉండాలంటే?



మహిళ అందం విషయంలో ముఖం తర్వాత మెడకు అంతటి ప్రాధాన్యత ఉంది. అందుకే మెడను అందంగా ఉంచుకునేందుకు మహిళలు ప్రియారిటీ ఇస్తారు. అంతేకాదు మెడమీద వచ్చే నలుపు చారలను పోగొట్టుకునేందుకు నానా తంటాలు పడుతుంటారు. అంతేకాదు మెడ దగ్గర చర్మం వదులవ్వడం వల్ల మెడ అందాన్ని కోల్పోతుంది. అంతే కాదు ఒక అమ్మాయి మెడ చూసిన వెంటనే వారి వయస్సు చెప్పేయచ్చు. దానికి కారణం మెడ యందు ఏర్పడే మడతలు, గీతలు. మృధువైన మెడపైన ఇలాంటి మడతలు ఉండుట కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. సబ్బుతో రుద్ది కడిగినా, స్క్రబ్ చేసి మృతకణాలు తొలగించినా, ప్యాక్ వేసి చర్మం బిగుతుగా చేసినా...అన్నీ ముఖానికి మాత్రమే పరిమితం చేస్తాం. ఎన్ని పాట్లు పడినా, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అన్నీ కేవలం ముఖ సౌందర్యం పెంచుకోవటానికే! కానీ దానికి అంటుకొని ఉన్న మెడను మాత్రం మనది కాదన్నట్టు అనాథగా వదిలేస్తాం. కాని వృద్ధాప్యపు జాడలు ముందుగా కనపడేది మెడ మీద, మన చేతుల పై చర్మం మీద అని చాలా మంది గ్రహించరు. అందుకే ఈ రెండు ప్రదేశాలు ఎంతో నిరాదరణకు గురవుతుంటాయి. చక్కటి భుజాలపై

> **నలువు, చారలు-గీతలు తొలగిపోవాలంటే..**
> మెడమీది చర్మం సున్నితంగా ఉంటుంది కాబట్టి బరబరా రుద్ది శుభ్రం చేయకూడదు. జుట్టునుంచి మెడకు అంటుకునే జిడ్డును తొలగించేందుకు స్నానం చేసేటప్పుడు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి. మెడ మీద చర్మం పలచగా సున్నితంగా ఉంటుంది. దానిని జాగ్రత్తగా కాపాడుకోకపోతే మెడ మీద చారలు, గీతలు పడే ప్రమాదం ఏర్పడుతుంది. సున్నితంగా ఉండే స్క్రబ్‌ను వాడి ఎప్పటికప్పుడు మెడ భాగాన్ని క్లీన్ చేస్తుండాలి.

అందమైన మెడ స్త్రీల అందాన్ని పెంచి వారిని పొడవుగా, ఎలిగెంట్‌గా కనపడేలా చేస్తాయనటంలోఎటు వంటి సందేహం లేదు. కాని క్రింది తెలుపబడిన చిట్కాలు చేసినట్లైతే అందమైన, మెడ పొందవచ్చును. అందంగా, మృదువుగా కనిపించే 'మెడ' భాగాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు జాగ్రత్తలు తప్పనిసరి.

మెడమీద ఏర్పటే నల్లను చారలు, గీతలు, చర్మం లూజ్ కావడం మెడ అందాన్ని దెబ్బతీస్తుంది. ఆ ఎఫెక్ట్ ముఖం మీద కూడా పడుతుంది. అయితే మెడ మీద చర్మం లూజ్ అవ్వడానికి వివిధ కారణాలున్నాయి. వాటిలో ఒకట ఏజింగ్, పోషకాహార లోపం, స్కిన్ కేర్ లేకపోవడం వంటి కారణాల వల్ల నెక్ స్కిన్ వదులౌతుంది. మెడ అందంగా కనిపించడం కోసం చాలా మంది మహిళలు కాస్మోటిక్స్ ను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే ఈపద్దతిలో కాస్మోటిక్స్ కరీదైనవి మాత్రమే కాదు, చర్మానికి హానికి కూడా ఎక్కువ కలిగిస్తాయి. మెడ వద్ద వదులైన స్కిన్ ను తిరిగి పూర్వస్థితి తీసుకురావడానికి టైట్ గా మార్చడానికి కొన్ని నేచురల్ రెమెడీస్ అందుబాటులో ఉన్నాయి..హోం ట్రీట్మెంట్‌లో వీటిని ట్రై చేసుకోవచ్చు.వీటి ద్వారా నెక్ స్కిన్ బ్యూటీ మెరుగు పడుతుంది. అందుకు మీరు చేయాల్సిందల్లా సింపుల్ గా స్కిన్ కేర్ లో కొన్ని పద్దతులను అనుసరించడమే.


**గోరువెచ్చని నూనెతో మాసాజ్ చేసుకోవాలి:**
ఈ ప్రొసెస్ లో స్కిన్ టైట్ చేయడానికి ఎసెన్సియల్ ఆయిల్స్ ఎంపిక చేసుకోవాలి. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్ ... వీటిలో ఏదో ఒక నూనె తీసుకుని, గోరువెచ్చాగా వేడి చేసి, మెడకు అప్లై చేసి మసాజ్ చేయాలి. ఇలా మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ జరగుతుంది. వదులైన నెక్ స్కిన్ నేచురల్ గా టైట్ అవుతుంది.

**ఎగ్ వైట్ మాస్క్ ..** ఎగ్ వైట్ లో పవర్ ఫుల్ యాంటీఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది మెడ, గొంతు బాగంలో వదులైన చర్మాన్ని టైట్ గా మార్చుతుంది.ఎగ్ వైట్ ను మెడమీద మాస్క్ వేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

**అరటి మరియు నిమ్మరసం..**
బాగా మగ్గిన అరటిపండులో కొద్దిగా నిమ్మరసం మిక్స్ చేసి, మెడను ప్యాక్ లా వేసుకోవాలి. పూర్తిగా డ్రై అయ్యే వరకూ ఉండి తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా రెండు వారాలకొకసారి వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. . మెడ అందంగా తయారవ్వుతుంది.



**యాపిల్ సైడర్ వెనిగర్ ...**
సాగిన చర్మాన్ని టైట్‌గా మార్చడంలో సహాయ పడే నేచురల్ రెమెడీస్‌లో యాపిల్ సైడర్ వెనిగర్ ఒకటి. అందుకే దీన్ని ఎక్కువా మహి ళలు ఉపయో గిస్తుంటారు. కొద్దిగా నీటిలో యాపిల్ సైడర్ వెనిగర్ వేసి మెడకు అప్లై చేయాలి. 10 నిముషాల తర్వాత మంచి నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా వారంలో ఒకటి రెండు సార్లు చేసకుంటే మంచి ఫలితం ఉంటుంది. అలాగే ఆలివ్ ఆయిల్ ను విటమిన్ ఇ క్యాప్సూల్ తీసుకుని, అందులోని ఆయిల్ ను తీసి మెడకు అప్లై చేసి, మసాజ్ చేయాలి. ఇది స్కిన్ టైట్ గా మార్చుతుంది. ఈ మిరాక్యులస్ హోం ట్రీట్మెంట్ ను వారానికి కొకసారి తప్పకుండా చేయవచ్చు. ఇక పోతే నెక్ ఎక్సర్ సైజ్ మెడకు సం బంధించిన వ్యా యామం, యోగా చేయాలి. వీటి వల్ల మెడ అం దంగా, నాజూగ్గా మారడమే కాదు, మెడ చుట్టూ స్కిన్ టైట్‌గా మారుతుంది. రెగ్యులర్‌గా చేస్తేమరింత ఎఫెక్టివ్ గాఫలితం ఉంటుంది.




> **రోజు చేయవలసిన మెడ ఆసనాలు..**
> తలని వెనక్కి 10 సార్లు, ముందుకు 10 సార్లు కదిలించాలి. తలని బాగా వెనుకకి వాల్చి, నోటిని బాగా తెరచి కదిలించి మూయాలి. తలని ఒక పక్క నుండి వేరొక్కపక్కకి కదిలించాలి. తరువాత తలని కుడి భుజము తాకు వరకు తీసికెళ్ళి, మళ్ళీ ఎడమ వైపు భుజమువరకు తీసుకొని పోవాలి. ఇదేవిధంగా 10 నుంచి 20 సార్లు చెయ్యాలి. మొత్తానిక ముఖం విషయంలో జాగ్రత్త ఎలా తీసుకుంటామో , మెడ విషయంలోనూ అలాగే తీసుకోవడం తప్పని సరి.

**నలువు, చారలు-గీతలు తొలగిపోవాలంటే..**
మెడమీది చర్మం సున్నితంగా ఉంటుంది కాబట్టి బరబరా రుద్ది శుభ్రం చేయకూడదు. జుట్టునుంచి మెడకు అంటుకునే జిడ్డును తొలగించేందుకు స్నానం చేసేటప్పుడు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి. మెడ మీద చర్మం పలచగా సున్నితంగా ఉంటుంది. దానిని జాగ్రత్తగా కాపాడుకోకపోతే మెడ మీద చారలు, గీతలు పడే ప్రమాదం ఏర్పడుతుంది. సున్నితంగా ఉండే స్క్రబ్‌ను వాడి ఎప్పటికప్పుడు మెడ భాగాన్ని క్లీన్ చేస్తుండాలి. శరీరంలో మిగతా భాగాలకు మాదిరిగానే సరైన ఎక్సర్‌సైజ్ లేకపోతే మెడ మీద కండరాలు కూడా పటుత్వం కోల్పోయి చర్మం వదులుగా తయారయ్యి ముడుతలు, చారలు పడే అవకాశం ఉంది. లావు ఎక్కువగా ఉండి సడన్‌గా బరువు తగ్గినట్లయితే కూడా ఈ సమస్య తలెత్తవచ్చు. సరైన పద్ధతిలో ఎక్సర్‌సైజ్ ద్వారా బరువుతగ్గితే అయితే ఇలా జరగకుండా జాగ్రత్తపడవచ్చు. ఎండల్లో తిరిగినప్పుడు ఇంటికి రాగానే వేడినీటితో మెడను శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత మెత్తని టవల్‌తో తుడుచుకోవాలి. గిల్ట్ నగలు ధరించటంవల్ల నల్లటి మచ్చలు వచ్చే అవకాశం ఉంటుంది. వాటివల్ల దురదలు కూడా వస్తాయి. కాబట్టి వేసవికాలంలో గిల్టు నగలను ధరించ కపోవటం ఉత్తమం. మెడ భాగానికి ఆలీవ్ ఆయిల్ రాసి మసాజ్ చేయటంవల్ల ఆ ప్రాంతమంతా నున్నగా, మృదువుగా ఉంటుంది. రాత్రి పడుకోబోయేం దుకు ముందుగా ఆలీవ్ నూనెను రాసి, ఉదయాన్నే లేచిన వెంటనే గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. గుడ్డులో వుండే పసువు సొనను మెడను కడిగిన తర్వత రాసుకోండి. 30 నిమిషాల తర్వాత గోరు వెచ్చని నీటితో కడిగి వేయాలి. చిక్కని మజ్జిగ రాసుకుని పది నిమిషాల తర్వాత చల్లిని నీటితో కడిగివేయాలి. పాలలో నిమ్మరసం కలిపి అప్లయిచేసినా కూడా ఫలితం ఉంటుంది. ఇది పూసిన తర్వాత వేడినీటితో కడగాలి. గుడ్డలో ఐస్‌ను వుంచి మెడమీద తుడవాలి. ఇలా చేస్తే మెడమీద ముడతలు పడవు. రోజుకు కనీసం రెండుసార్లు మూడు లేదా నాలుగు నిమిషాలపాటు మెడను పైకి ఎత్తడం, వంచడం, అటూ ఇటూ తిప్పడం చేయాలి. ఇందువల్ల మెడ కండరాలు చక్కగా పనిచేస్తాయి.

**రోజు చేయవలసిన మెడ ఆసనాలు..**
తలని వెనక్కి 10 సార్లు, ముందుకు 10 సార్లు కదిలించాలి. తలని బాగా వెనుకకి వాల్చి, నోటిని బాగా తెరచి కదిలించి మూయాలి. తలని ఒక పక్క నుండి వేరొక్కపక్కకి కదిలించాలి. తరువాత తలని కుడి భుజము తాకు వరకు తీసికెళ్ళి, మళ్ళీ ఎడమ వైపు భుజమువరకు తీసుకొని పోవాలి. ఇదేవిధంగా 10 నుంచి 20 సార్లు చెయ్యాలి. మొత్తానిక ముఖం విషయంలో జాగ్రత్త ఎలా తీసుకుంటామో , మెడ విషయంలోనూ అలాగే తీసుకోవడం తప్పని సరి.

# ఆక్సిజన్ అందడం లేదు



గోపీచంద్ హీరోగా సూర్య మూవీస్ ఎ. ఎమ్ రత్నం కుమారుడు ఎ. ఎమ్. గోపి కృష్ణ దర్శకత్వం లో ఆక్సిజన్ అనే సినిమా గత సంవత్సరం మొదలై ఇప్పటికీ నిర్మాణంతర పనులు పూర్తి కాక రిలీజు కు ఇబ్బందులకు గురవుతోంది. ఆక్సిజన్ సినిమా కు నిర్మాతగా ఎ. ఎమ్ రత్నం కోడలు ఐశ్వర్య వ్యవహరిస్తున్నార్రు. దర్శకుడు గోపీకృష్ణ, ఆయన భార్య నిర్మాత. గతంలో ఎ. ఎమ్ రత్నం నిర్మాతగా ఉన్న సినిమాల తాలూకు ఆర్థిక లావాదేవీలు ఈ సినిమా రిలీజ అడ్డంకులుగా ఉన్నట్టు తెలుస్తోంది. తాజా పరిణామాల దృష్ట్యా అక్టోబర్ 12న ప్రమంచ వ్యాప్తంగా సినిమా రిలీజు కాబోతున్నట్టు నిర్మాత ఐశ్వర్య పత్రికా ప్రకటన విడుదల చేశార్రు.



**గోపీచంద్ హీరో, రాసి ఖన్నా, అను ఇమ్మనుయేల హీరోయిన్లుగా జగపతి బాబు ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ సినిమా కు సినీ మార్కెట్ లో మంచి క్రేజ ఉన్నమాట వాస్తవం.**

అయినప్పటికీ గత సినిమాల లావా దేవీలు ఇంకా వెంటాడుతున్నట్టు తాజా సమాచారం. ఎస్ పి. ఆర్. ఎంటర్‌టైన్మెంట్స్ అధినేత ప్రముఖ నిర్మాత నూకారపు సూర్య ప్రకాష్ రావు, ఎ ఎమ్. రత్నం నిర్మించిన భీమా సినిమా కు గాను సుమారుగా ఏడు కోట్ల రూపాయలు ఫైనాన్స్ చేసినట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యం లోనే ఆక్సిజన్ చిత్ర దర్శకుడు ఎ ఎమ్ గోపీ కృష్ణ కూడా ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో సంతకాలు చేసినట్టుగా విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. అదే నిజమైతే ఈ సినిమా మరో వివాదం లో ఇరుక్కున్నట్టే నని ఫిల్మ వర్గాలల్లో గుసగుసలు. జిల, సాహసం, ఆరడగుల బుల్లెట్, గౌతమ్ నంద, వరస పరాజయాలతో సతమతమవుతున్న గోపీచంద్ కు ఈ సినిమా ఊరట నిస్తుందనే నమ్మకం ఇప్పుడు అనుమానంగా మారినట్టయ్యింది.



# రజనీ తరువాతి స్టెప్ రాజకీయం కాదా.. సినిమా.. నేనా !

సూపర్‌స్టార్ రజనీకాంత్ శంకర్ దర్శకత్వంలో రోబో 2. నటిస్తున్నారని విషయం విదితమే, అనంతరం రజనీకాంత్ తన అల్లుడు, నటుడు ధనుష్ నిర్మిస్తున్న కాలా చిత్రంలో నటిస్తున్నారు. దీనికి పా.రంజిత్ దర్శకుడు.కాగా రోబో 2. చిత్రం 2018 జనవరిలో విడుదలకు సిద్ధం అవుతోంది. కాలా చిత్రాన్ని సమ్మర్ స్పెషల్‌గా విడుదలకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ రెండు చిత్రాల తరువాత రజనీ ఏం చేయనున్నారని అందరికీ ఆసక్తికరంగా మారింది. ఇందుకు కారణం లేకపోలేదు లెండి ఈ తమిళ సూపర్ స్టార్ రాజకీయరంగప్రవేశం చేయబోతున్నారని, త్వరలోనే పార్టీ పేరు, అజెండాను వెల్లడించడానికి చురుగ్గా పనులు జరుగుతున్నాయనే ప్రచారం ఊపందుకుంది. మరో పక్క దర్శకుడు వెట్రివేలన్ రజనీకాంత్‌ను దర్శకత్వం వహించనున్నారని, ఆయన చెప్పిన చరిత్ర కథ రజనీకి బాగా నచ్చేసిందనే ప్రచారం ఈ మధ్య జోరందుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో సూపర్‌స్టార్ తదుపరి చిత్రం ఏమిటన్న విషయంలో క్లారిటి వచ్చింది. ప్రముఖ దర్శకుడు ఏఆర్.మురుగదాస్ దర్శకత్వంలో రజనీకాంత్ నటించబోతున్నారు. ఈ విషయమై చర్చలు కూడా పూర్తి అయ్యాయి. దీని గురించి దర్శకుడు ఏఆర్. మురుగదాసే స్వయంగా స్పైడర్ చిత్ర ప్రమోషన్ లో భాగంగా వెల్లడించారు. కానీ ఈ వార్త రజనీ కాంత్ నోటి వెంట వినాలని సినీ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ఆకలి తీరుస్తున్న శ్రద్ధా కపూర్

ఆషికి-2, 'ఏబీసీడీ 2' తదితర చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన కథానాయిక శ్రద్ధా కపూర్ ఆకలితో ఉన్న పేద పిల్లలకు సాయం చేయడానికి ముందుకు వచ్చారు. అక్షయపాత్ర అనే స్వచ్ఛంద సంస్థకు విరాళం అందించారు. ఈ సంస్థ దేశవ్యాప్తంగా ఉన్న 12 రాష్ట్రాల్లోని 13,808 పాఠశాల్లో 1.6 మిలియన్ పిల్లలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం వసతి కల్పిస్తోంది. ఈబాలీవుడ్ హీరోయిన్ అక్కడి హీరోలకు ఆదర్శంగా నిలిచారు. ఒక్కో సినిమాకు కోట్లాది రూపాయల మేరకు పారితోషికం అందుకుంటూ చిల్లిగవ్వకూడా దానం చేయడానికి మనసురాని ఈ హీరోలకు శ్రద్ధా కపూర్ ఆదర్శంగా నిలించారు. శ్రద్ధా తను సహాయం చేయడమే కాదు.. అభిమానులు కూడా సాయం చేయాలని ఈ సందర్భంగా పిలువునిచ్చారు. చాలా మంది పిల్లలు సరైన పౌష్కాహారం పొందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం సాహో. సుజీత్ దర్శకుడు. ఇందులో శ్రద్ధా కథానాయికగా నటిస్తున్నారు.



# ఈ భామకు చేతినిండా ఆఫర్లే...





కృష్ణగాడి వీర ప్రేమ గాథ' లో నాని తో జోడి కట్టిన మెహరీన్ టైం స్టార్ అయ్యింది. కృష్ణగాడి వీర ప్రేమ గాథ' తర్వాత ఇప్పటివరకు ఒక్క చిత్రంతో కూడా ప్రేక్షకుల ముందుకు రాని మెహ రీన్ కౌర్ ఈ ఏడాది మాత్రం చేతినిండా సినిమాలతో వరసబెట్టి సందడి చేయ నుంది. ఆమె నటించిన సినిమాలన్ని ఈ ఏడాది, వచ్చే ఏడాది వరసబెట్టి విడుదల కానున్నాయి. మెహరీన్, సాయి ధరమ్ తేజ కాంబినేషన్ లో బి.వి.ఎస్ రవి డైరెక్షన్ లో వస్తున్న 'జవాన్' చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా వుంది. త్వరలోనే విడుదలకు సిద్ధం కాబోతుంది. అలాగే రాజా ది గ్రేట్ చిత్రంలో రవితేజకి జోడిగా నటిస్తుంది.... ఆ సినిమా కూడా ఈ ఏడాదే విడుదల కాబోతుంది. ఇప్పటికే రాజా ది గ్రేట్ టీజర్‌తో ఈ సినిమా పై మంచి అంచనాలే ఏర్పడ్డాయి.

ఇక ఇప్పుడు తాజాగా శర్వానంద్‌తో 'మహానుభావుడు'లో మారుతి డైరెక్షన్ లో నటిస్తుంది. ఆ చిత్రం వచ్చే దసరా బరిలో దిగడానికి రెడీగా వుంది. ఈ 'మహానుభావుడు' టీజర్ తో సినిమాపై భారీ అంచనాలే ఏర్పడ్డాయి. ఇకపోతే మెహరీన్, సందీప్ హీరోగా వస్తున్నా / సూర్యలో కూడా నటిస్తుంది. ఇక ఈ చిత్రం కూడా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. మరి ఇన్ని సినిమాలతో సందడి చేస్తున్న మెహరీన్ పొరుగు రాష్ట్రం తమిళనాడులో కూడా జెండా పాతడానికి రెడీగా వుంది. ప్రస్తుతానికి మెహరీన్ తమిళంలో 'నెంజిల్ తునివిరుందల్' లో నటిస్తుంది.

మెహరీన్ ఇన్ని సినిమాలు వరుసగా విడుదలకు సిద్ధమవుతుంటే టాలీవుడ్ టాప్ హీరోయిన్స్ చిత్రాలు మాత్రం ఏడాదికి ఒకటి రెండు మాత్రమే విడుదలవుతున్నాయి. ఇప్పుడు మెహరీన్ చేతిలో ఉన్న సినిమాలు చూస్తుంటే మాత్రం టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌కి టఫ్ కాంపిటేషన్ ఇచ్చే రేంజ్‌కి ఎదిగినా ఆశ్చర్యపోవక్కర్లే దంటున్నారు.

➔ కృష్ణగాడి వీర ప్రేమ గాథ' తర్వాత ఇప్పటివరకు ఒక్క చిత్రంతో కూడా ప్రేక్షకుల ముందుకు రాని మెహ రీన్ కౌర్ ఈ ఏడాది మాత్రం చేతి నిండా సినిమాలతో వరసబెట్టి సందడి చేయ నుంది. ఆమె నటించిన సినిమాలన్ని ఈ ఏడాది, వచ్చే ఏడాది వరసబెట్టి విడుదల కానున్నాయి.

➔ మెహరీన్ చేతిలో ఉన్న సినిమాలు చూస్తుంటే మాత్రం టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌కి టఫ్ కాంపిటేషన్ ఇచ్చే రేంజ్‌కి ఎదిగినా ఆశ్చర్యపోవక్కర్లే దంటున్నారు.

# మహానుభావుడు టీజర్‌కు 6మిలియన్ల వ్యూస్

శర్వానంద్ హీరోగా, మెహరీన్ హీరోయిన్ గా దర్శకుడు మారుతీ దర్శకత్వం లో యు వి క్రియేషన్స్ బ్యానర్ లో వంశీ ప్రమోద్ లు సమాయుక్తంగా తెరకేకించిన మహానుభావుడు చిత్రం టీజర్ విడుదలయ్యింది క్షణం నుంచి తెలుగు ప్రేక్షకుల నుండి అనూహ్య స్పందన లభించింది. 6మిలియన్ల + డిజిటల్ వ్యూస్ ని సాధించింది. ఈ టీజర్‌లో హీరో శర్వానంద్ చాలా డిఫరెంట్ క్యారెక్టర్ లో కనిపించారు. దర్శకుడు మారుతీ శైలి తరహా పాత్రను డిజైన్ తో హీరోయిన్ మొహరీన్ క్యూట్ గ్లామర్ తో యు వి ప్రొడక్షన్ వాల్యూస్ తో ఎంటర్టైనేర్‌గా కనిపించడంతో అటు కామన్ ఆడియోన్స్ ట్ లోనూ ఇటు సోషల్ మీడియా ఆడియన్స్ లోనూ విపరీతమైన క్రేజ్ రాబట్టుకుంది. ముఖ్యానంగా టీజర్‌లో వచ్చిన నా పేరు ఆనంద్ నాకో ఓ సీడి ఉంది..ఓ సీడి అంటే బీటెక్, ఎంటెక్ లాంటి డిగ్రీ లు కాదు డిజార్డర్.. ఈ లక్షణాలు అతి శుభ్రం, విపరీతమైన నీటినెస్ అంటూ వాయిస్ ఓవర్‌తో ఆకట్టుకున్నారు. మేకింగ్ పరంగా యు వి క్రియే షన్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాలేదనే విషయం టీజర్ చుసిన ప్రతి ఒక్కరూ చెప్పేమాట. ఇటలీ, ఆస్ట్రేలియా, క్రొయేషియా లాంటి విదేశాల్లో మరియు పొలాచ్చి, రామోజీఫిల్మ్ సిటీ, హైదరాబాద్ లోని అందమైన లొకేషన్స్ లో షూటింగ్ జరుపుకుంది. ఒక్క సన్ మినహా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. అన్నీ కార్యక్రమాలు పూర్తి చేసి విజయదశమి సందర్భంగా విడుదల చేస్తున్న ఈ చిత్రం టీజర్ ని ఇంతలా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకి యు వి క్రియేషన్స్ యూనిట్ తరవున ధన్యవాదాలు తెలువుతున్నారు.

# మళ్ళీ వచ్చిందా టీజర్ విడుదల



సి. వీ ఫిలిమ్స్ పతాకం పై దర్శకుడు కె. నరేంద్ర బాబు దర్శకత్వం లో నిర్మాత వెంకటేష్. సి నిర్మించిన చిత్రం 'మళ్ళీ వచ్చిందా'. ఈ చిత్ర టీజర్ ను కె. ప్రసన్న కుమార్ చేతుల మీదుగా విడుదల చేయించారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా దర్శకుడు కె.నరేంద్ర బాబు మాట్లాడుతూ కన్నడ లో 6 సినిమాలు, హిందీ లో ఒక సినిమా చేసాను, ఇప్పుడు తెలుగు పరిశ్రమకు పరిచయం అవ్వాలనే తపనతో నూతన నటీనటులతో ఒక కొత్త అంశం తో ప్రేక్షుకుల ముందుకు రానున్నాము, దెయ్యాలు ఎప్పుడైనా వస్తాయి వాటికీ టైం అంటూ ఉండదు, సాదరంగా దెయ్యాలు మనిషి శరీరంలోనికే ప్రవేశిస్తాయని పాత ధోరణిని మార్చేసి టెక్నాలజీ ని ఉపయోగించి మొబైల్ లో సెల్ఫ్ వాయిస్ మెసేజ్ భయపెడితే ఎలా ఉంటుందనే నూతన కాన్సెప్ట్ తో తెరకెక్కించనున్నాము, ఈ చిత్రానికి పనిచేసిన హీరో, హీరోయిన్స్ తో సహా అందరం బెంగళూర్ కు చెందినవారమే మొదట్లో తెలుగు సినిమా చేయడానికి భయం వేసింది భాషా భేదం తో కానీ ఒక సినిమా చేయాలంటే భాష ముఖ్యం కాదు బాడీ లాంగ్వేజ్ ఉంటె సరిపోతుందని భావించి కష్టపడి సినిమాను 35 రోజుల్లో పూర్తి చేసాము, ఇందుకు నిర్మాతలు వెంకటేష్, శశి కాంత్, గురు రాజ్ గార్లు నాకెంతో సహకరించారు అందరికీ ఈ సందర్భంగా కృాఎతజ్ఞతలను తెలియచేస్తున్నాయి అన్నారు. అతిథి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ హారర్ కాన్సెప్ట్ తో వస్తున్న ప్రతి చిత్రం విజయం సాధించిన విషయం తెలిసిందే.. యూనివర్సల్ కాన్సెప్ట్ కనుక భాష తో పని లేదు, ఒక సమిష్టి తో సినిమాను నిర్మించారని వీరందరినీ చూస్తుంటే అర్థమవుతుందని, తెలుగు లో మరిన్ని మంచి సినిమాలు తీసి పేరు గడించాలని కోరుకుంటున్నా అని అన్నారు.

ఈ కార్యక్రమం లో హీరో కిరణ్, హీరోయిన్ దివ్య , నిర్మాత వెంకటేష్, సహనిర్మాతలు శశి కాంత్, గురురాజ్, కృాఎష్ణ మూర్తి తదితరులు పాల్గొని అభినందనలను, అనుభవాలను పంచుకున్నారు.



## డోక్లాం నుంచి భారత్ పాఠాలు నేర్చుకోవాలి: చైనా

బీజింగ్: చైనా తన తీరు మార్చుకోవడం లేదు. చైనా, భారత్, భూటాన్ సరిహద్దులోని డోక్లాంలో ఏర్పడిన ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ఆర్మీనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని, లేదంటే యుద్ధం తప్పదంటూ ఇన్ని రోజులూ బీరాలు పలికిన చైనా చివరకు వెనక్కితగ్గి ఇరు సైన్యాలు ఒకే సమయంలో అక్కడినుంచి వెళ్లిపోవాలనే సూచనకు ఒప్పుకున్న విషయం తెలిసిందే. డోక్లాం నుంచి చైనా బుల్డోజర్లు, రోడ్డు నిర్మాణ యంత్రాలు కూడా వెనక్కు వెళ్లిపోయాయి. అయినప్పటికీ చైనా తమదే పై చేయి అనేలా ప్రవర్తిస్తోంది. తాజాగా భారత్‌కు మరోసారి హెచ్చరిక చేసింది. డోక్లాం ప్రతిష్టంభన ఘటన నుంచి భారత్ పాఠాలు నేర్చుకోవాలని వ్యాఖ్యలు చేసింది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఓ అధికారి ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ... తమదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు సరిహద్దుల్లో తమ ఆర్మీ గస్తీ నిర్వహిస్తూనే ఉంటుందని అన్నారు.

దేశ సరిహద్దుల్లో శాంతిపూరిత వాతావరణం కొనసాగేందుకు తాము కృషిచేస్తూనే ఉంటామని చెప్పుకొచ్చారు. భారత్ అంతర్జాతీయ చట్టాల కనీస సూత్రాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. వచ్చే ఆదివారం చైనాలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకావాల్సి ఉన్న నేపథ్యంలో చైనా, భారత్ ఆర్మీ అధికారులు డోక్లాం విషయమై మరోసారి చర్చలు జరిపి ఆర్మీని ఉపసంహరించుకున్నారు.

# యుద్ధం మొదలైందా?



- ఉత్తర కొరియా న్యూక్లియర్ మిస్సైల్ ప్రయోగం
- జపాన్ మీదుగా బాలిస్టిక్ మిసైల్ ప్రయోగం
- మా మీదకి వస్తే సముద్రంలో కలిపేస్తాం...
- అమెరికా, దక్షిణ కొరియాకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఉత్తరకొరియా
- న్యూక్లియర్ మిస్సైల్ ప్రయోగాలపై రష్యా, జపాన్ ఆగ్రహం
- గొప్పలకు పోయిన చైనా ఎందుకు వెనక్కి తగ్గిందో?
- ఆందోళనలో అగ్రరాజ్యం అమెరికా!

న్యూఢిల్లీ: అంగ బలం, అర్థ బలంతో ప్రపంచాన్ని భయపెట్టే అమెరికాను ఉత్తరకొరియా ఉలిక్కిపడేలా చేసింది. సుదీర్ఘ కాలంగా తమను కట్టడి చేస్తామంటూ అమెరికా చేసిన ప్రకటనలను పట్టించుకోని ఉత్తరకొరియా తాజాగా న్యూక్లియర్ మిస్సైల్ టెస్ట్‌లు నిర్వహించడం ద్వారా అమెరికాను ఆందోళనకు గురిచేసింది. ఈ నేపథ్యంలో ఉత్తరకొరియా నిర్వహించిన న్యూక్లియర్ మిస్సైల్ టెస్ట్‌లు కలవరపాటుకు గురి చేశాయని అమెరికా ప్రభుత్వ కార్యదర్శి రేక్స్ టెల్లర్సన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరకొరియాలా తాము రెచ్చగొట్టే చర్యలు ప్రారంభించాలని భావించడం లేదని అన్నారు. శాంతియుత ఒత్తిడితోనే ఉత్తరకొరియాతో సామరస్యవాతావరణం నెలకొల్పేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. అయితే ఉత్తరకొరియా మాత్రం ఎప్పటికప్పుడు తమ శాంతియుత ప్రయత్నాలకు తూట్లు పొడుస్తోందని ఆయన మండిపడ్డారు. దీంతో చైనా సాయంతో ఉత్తరకొరియాపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశామని, అయినప్పటికీ ఫలితం లేదని ఆయన చెప్పారు. తాజాగా దక్షిణకొరియాతో కలిసి తమ సైన్యం సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్న తరుణంలో ఉత్తరకొరియా రెచ్చగొట్టేలా వ్యవహరించడం మంచిది కాదని ఆయన సూచించారు. తాము శాంతికి కట్టుబడి ఉన్నామని, రెండు దేశాల మధ్య శాంతి ప్రయత్నాలు జరుగుతాయని ఆయన అన్నారు. దుందుడుకు చర్యలతో నిత్యం ఉద్రిక్తతలకు కారణమవుతున్న ఉత్తర కొరియా తాజాగా మరో బాలిస్టిక్ మిసైల్‌ను ప్రయోగించింది. ఇది జపాన్ మీదుగా ప్రయాణించి తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో పడింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో తీవ్రస్థాయిలో ఉద్రిక్తతలు ఉన్న నేపథ్యంలో కిమ్ జోంగ్ తాజా చర్య అగ్నికి ఆజ్యం పోసినట్టు అయింది. ఉత్తర కొరియా ప్రయోగించిన క్షిపణి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉత్తర జపాన్ దీవి అయిన హొక్కైడో మీదుగా 2700 కిలోమీటర్లు ప్రయాణించినట్టు ఉత్తర కొరియా అధికారులు తెలిపారు. అమెరికా, దక్షిణ కొరియాలు యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో తమ శక్తిసామర్థ్యాలను పరీక్షించుకుంటున్నట్టు తెలిపారు. ఉత్తర కొరియా ప్రయోగించిన క్షిపణి కారణంగా తమ ఓడలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని జపాన్ టీవీ పేర్కొంది. క్షిపణి మూడు భాగాలుగా విడిపోయిందని తెలిపింది. ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగాన్ని అమెరికా కూడా నిర్ధారించింది. ప్రయోగం 90 నిమిషాల్లోనే ముగిసిందని పెంటగాన్ అధికారిక ప్రతినిధి కల్నల్ రోబ్ మానింగ్ తెలిపారు. అమెరికా, దక్షిణ కొరియాలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్న ఉత్తరకొరియా అధ్యక్షుడు ఈ సారి మరింత గట్టి హెచ్చరికలు చేశాడు. ఆ దేశానికి చెందిన అధికార పత్రిక రొడాంగ్ సిన్మన్ నావికాదళ 68వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తరకొరియా.. అమెరికా, దక్షిణ కొరియాలకు సూటిగా హెచ్చరికలు చేసింది. మా దేశంపైకి దండెత్తి వస్తే అమెరికా మొత్తాన్ని సముద్రంలో కలిపేసేందుకు సిద్ధంగా ఉన్నాం. విధ్వంసపు కత్తితో పొడవాలని చూస్తున్న దక్షిణ కొరియాను, దాని వెనకున్న అమెరికాను ఎప్పుడైనా ఎదుర్కొనేందుకు తగిన సామర్థ్యాన్ని సాధించాం. అమెరికా యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తే ఉత్తర కొరియా నావికాదళం సత్తా చాటుతుంది అంటూ హెచ్చరికలు జారీ చేసింది. ప్రపంచ దేశాల నుంచి ఒత్తిడి వస్తున్నప్పటికీ తన తీరు మార్చుకోని ఉత్తరకొరియా మరోసారి న్యూక్లియర్ మిస్సైల్ టెస్ట్‌లు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ దేశం చేస్తోన్న ప్రయోగాలపై రష్యా ఆందోళన వ్యక్తం చేసింది. రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రి సెర్గె ర్యాబ్కో ఈ విషయంపై మాట్లాడుతూ... తీవ్రంగా మారుతున్న పరిస్థితులను చూస్తుంటే చాలా ఆందోళనగా ఉందని అన్నారు. ఈ అంశంపై జపాన్ అధ్యక్షుడు షింజో అబే మాట్లాడుతూ... ఇది తమ దేశానికి తీవ్రమైన ముప్పుగా పరిగణిస్తున్నామని వ్యాఖ్యానించారు. ప్రపంచదేశాలు ఉత్తర కొరియా తీరును ఖండిస్తున్నప్పటికీ ఆ దేశం మాత్రం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఇన్నాళ్లూ బీరాలు పలికిన చైనా ఒక్కసారిగా ఎందుకు తగ్గింది? సుమారు 70 రోజుల డోక్లాం ప్రతిష్ఠంభనకు అకస్మాత్తుగా తెర ఎలా పడింది? డోక్లాం ప్రాంతంలో రోడ్డు నిర్మాణం ప్రారంభించి, యుద్ధానికి సిద్ధమని రంకెలు వేసిన చైనాకు ఎవరు ముకుతాడు వేశారు? అకస్మాత్తుగా చైనా వెనక్కి తగ్గడానికి కారణాలేంటి? అన్నది ఇప్పుడు అందరిలోనూ తలెత్తిన సందేహాలు. దీనిపై విదేశీ వ్యవహారాల నిపుణులు మాత్రం క్లారిటీ ఇస్తున్నారు. డోక్లాంలో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు కొనితెచ్చుకోవడం ఇష్టం లేని చైనా వ్యూహాత్మకంగా ఇండియా ముందు తలవంచిందని వారు పేర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం, వచ్చే నెల 3 నుంచి 5 వరకు చైనాలోని జియామెన్ లో బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) సదస్సు జరగనుంది. మెరుగైన భవిష్యత్తుకు బలమైన భాగస్వామ్యం అనే థీమ్ తో నిర్వహించనున్న బ్రిక్స్ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని చైనా భావిస్తోంది. ఈ నేపథ్యంలో డోక్లాం వివాదంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ సదస్సుకు గైర్హాజరు కావడం పెద్ద విషయం కాదు. చివరి నిమిషంలో మోదీ హాజరుకాకుండా తప్పుకునే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే బ్రిక్స్ థీమ్ లో బలమైన భాగస్వామ్యం అనే పదానికే అర్థం లేకుండా పోతుంది. మరోవైపు సరిహద్దుల్లోని వివాదాస్పద ప్రాంతంపై భాగస్వామ్య దేశాలతో పరిష్కారం చేసుకోకుండా, ఆ ప్రాంతంలో యథాతథస్థితిని మీరడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే. దీంతో చైనా చర్యను ఏ ప్రపంచ దేశమూ కొనియాడలేదు. చర్చల ద్వారా ప్రతిష్ఠంభన తొలగించుకోవాలని అమెరికా, యూకే దేశాలు చైనాకు సూచించగా, జపాన్ నేరుగా చైనాదే తప్పని స్పష్టంగా చెప్పింది. దీంతో చైనా గొంతులో పచ్చి వెలక్కాయపడ్డట్టు అయింది. మరోవైపు నేపాల్ మద్దతు తీసుకోవాలని చైనా ప్రయత్నించినా, ఆ దేశం తటస్థంగా ఉండేందుకు మొగ్గుచూపింది. ఈ నేపథ్యంలో చైనాపై ఒత్తిడి పెరిగింది. మరోవైపు ఉత్తరకొరియా తీరుతో ఏం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇదే సమయంలో 70 రోజుల పాటు భారత్ పై విద్వేష కథనాలతో చైనీయుల్లో ఆగ్రహం నింపిన మీడియా తీరు కూడా ఆ దేశ పరిపాలకులపై ఒత్తిడి పెంచింది. మరోవైపు పాక్ ఆక్రమిత కశ్మీర్ లో సీపీఈసీ నిర్మాణం చేపట్టింది. భారత్ వెంబడి ఉన్న సుదీర్ఘ సరిహద్దు మొత్తంలో భారత్ కూడా కొన్ని ప్రాంతాల్లో బలంగా ఉంది. ఈ నేపథ్యంలో యుద్ధం వల్ల చైనా చుట్టూ ఉన్న భారత మిత్రదేశాలతో చైనాకు ఇబ్బందులు తప్పవు. ఇప్పటికే దక్షిణ చైనా సముద్రం, ఉత్తరకొరియాతో స్నేహ సంబంధాలతో ప్రపంచ దేశాలకు వ్యతిరేకిగా తయారైన చైనా, మరిన్ని సమస్యలు కొనితెచ్చుకునేందుకు సిద్ధంగా లేదు. దీంతో భారత్ తో యుద్ధం సాధ్యాసాధ్యాలను పరిశీలించిన చైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అయితే మేకపోతు గాంభీర్యంతో డోక్లాంలో మా గస్తీ కొనసాగుతుంది అంటూ బింకాలు పోతోంది.

## సెప్టెంబర్ 3న చైనాకు మోదీ!



న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోడీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. సెప్టెంబర్ 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు చైనాలోని జియామెన్ సిటీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు మోడీ హాజరవుతారని విదేశాంగశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. చైనా అధ్యక్షుడి ఆహ్వానం మేరకు ఆ దేశంలో జరగనున్న 9వ బ్రిక్స్ సదస్సుకు మోడీ హాజరవుతారని పేర్కొంది. చైనా పర్యటన ముగిసిన వెంటనే... అక్కడ నుంచి మయన్మార్ పర్యటనకు మోదీ బయల్దేరుతారు. 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మయన్మార్ లో పర్యటిస్తారు. చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో ఆ దేశ పర్యటనకు మోడీ వెళ్లకపోవచ్చని తొలుత కొందరు భావించారు. అయితే, వివాదం సామరస్యంగా పరిష్కారం అవడంతో ప్రధాని, చైనా పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు.

## బాబా రామ్ పాల్ నిర్దోషి: హిస్సార్ కోర్టు!



హిస్సార్: రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, హింసకు కారణం అవ్వడం, 2006లో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడుగా ఉండడం వంటి కేసుల్లో ఆరోపణలు ఎదుర్కుంటున్న బాబా రామ్ పాల్ కి మంగళవారం హర్యానాలోని హిస్సార్ కోర్టులో కాస్త ఊరట లభించింది. మొత్తం 5 కేసుల్లో నిందితుడుగా ఉన్న ఆయన రెండు కేసుల్లో నిర్దోషని కోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. దీంతో ఆయన మరో మూడు కేసుల్లో నిందితుడుగా ఉన్నారు. ఆయా కేసుల్లో పలుసార్లు ఆయన కోర్టు నుంచి వచ్చిన నోటీసులను పట్టించుకోకుండా, కోర్టుకు హాజరుకాకుండా ఉండడంతో ఆయనను గతంలో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## మసీదుల మరమ్మతులకు నిధులు ఇవ్వక్కర్లేదు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: 2002లో జరిగిన మతకల్లోలాలు, గోద్రా అల్లర్లలో భాగంగా ధ్వంసమైన మసీదుల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వరాదని సుప్రీంకోర్టు మంగళవారం నాడు కీలక ఆదేశాలిచ్చింది. చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు తీసుకున్న తరు వాత న్యాయమూర్తి దీపక్ మిశ్రా ఇచ్చిన తొలి రూలింగ్ ఇదే. జస్టిస్ పీసీ పంత్ తో కలసి గతంలో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై విచారణ జరిపిన కోర్టు తాజా ఆదేశాలు ఇచ్చింది. మతపరమైన నిర్మాణాల మరమ్మతులు, పునరుద్ధరణకు ప్రభుత్వ నిధులు వెచ్చించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం అపీలుకు వెళ్లగా, నిధులు ఇవ్వాల్సిన అవస రం లేదని అత్యున్నత ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే, ధ్వంసమైన నివాస స్థలాలు, వాణిజ్య స్థలాలకు ప్రకటించిన రూ. 50 వేల ఎక్స్ గ్రేషియా స్కీమ్‌ను మసీదులకూ వర్తింప జేసుకోవచ్చని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అడిషనల్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పలు ప్రాంతాల్లోని షాపులు, గృహాలు నాటి ఘటనల్లో ధ్వంసమయ్యాయని, వాటికి ఎక్స్ గ్రేషియా ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. గోద్రా ఘటన తరువాత 500 మసీదులు ధ్వంసం కాగా, వాటి పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని గతంలో హైకోర్టు తీర్పిచ్చిన సంగతి తెలిసిందే.

## మోడీ చతురతను అభినందించిన సోనియా



న్యూఢిల్లీ: భూటాన్ సరిహద్దుల్లోని డోక్లాం వివాదం సద్దుమణిగిన సంగతి తెలిసిందే. భారత్ పై తమదే పై చేయి అని చైనా మీడియా ఢంకా బజాయిస్తున్నప్పటికీ భారత ప్రధాని నరేంద్ర మోడీపై నేతలు ప్రశంసలు కురిపించారు. సరిహద్దు వివాదానికి ముగింపు పలకాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఏఐసీసీ చీఫ్ సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ కు సోనియా, మన్మోహన్ అభినందనలు తెలిపారు. దీనిపై జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తన ట్విట్టర్ ద్వారా దుందుడుకు చర్యలకు పాల్పడకుండానే చైనాపై భారత్ పైచేయి సాధించింది. ప్రధాని మోదీకి, ఆయన బృందానికి అభినందనలు అని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా కేంద్ర ప్రభుత్వం డోక్లాం వివాదంలో చూపిన చతురతను అభినందించారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తన ట్విట్టర్ ద్వారా డోక్లాం వివాదం సద్దుమణగడాన్ని స్వాగతిస్తున్నాం. పొరుగుదేశాలతో సఖ్యత పెంపొందించుకోవడంపై భారత ప్రభుత్వం దృష్టిపెట్టాలి అని పేర్కొన్నారు.

# అమెరికాకు ఝలక్ ఇచ్చిన పాక్



న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడంపై ఆ దేశం అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా అమెరికాకు పాక్ ఝలక్కిచ్చింది. ట్రంప్ వ్యాఖ్యల కారణంగా అమెరికాతో ద్వైపాక్షిక చర్చలను, ఆ దేశ పర్యటనను రద్దు చేసుకుంటున్నట్టు పాకిస్థాన్ పత్రిక ద నేషన్ తెలిపింది. ట్రంప్ ప్రకటనకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పాక్ సెనేట్ కమిటీకి విదేశాంగ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారని ద నేషన్ తెలిపింది. అదే సమయంలో అమెరికా సీనియర్ అధికారి పర్యలనను రద్దు చేసుకోవాలని పాక్ కోరినట్టు ద నేషన్ వెల్లడించింది. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం పాక్ లోని అన్ని వర్గాల నుంచి అమెరికాపై వ్యతిరేకత పెరిగిందని, కరాచీలో ఆందోళనలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో పాక్ పర్యటనను రద్దు చేసుకోవాలని ఖవాజా ఆసిఫ్ సూచించినట్టు తెలిపింది. ఇరు దేశాలకు అనుకూలమైన సమయంలో ఈ పర్యటన పెట్టుకోవాలని పాక్ సూచించింది. కాగా, ఇస్లామాబాద్ లో దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల తాత్కాలిక ఉపకార్యదర్శి అలైస్ వేల్స్ పర్యటించాల్సి ఉంది. ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికన్ పౌరులను చంపుతున్న ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తోందని, పాక్ ఉగ్రవాదుల స్వర్గధామంగా మారిందని ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ తాజా నిర్ణయం తీసుకుంది. కాగా, ఈ నిర్ణయం వెనుక చైనా వ్యూహం ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## పట్టాలు తప్పిన దురంతో పలువురికి గాయాలు!



ముంబై: వరుస రైలు ప్రమాదాలు ప్రయాణికులతో పాటు, రైల్వే శాఖను కూడా బెంబేలెత్తిస్తున్నాయి. ఉత్తర్ర పదేశ్ లో పది రోజుల వ్యవధిలో రెండు రైలు ప్రమాదాలు చోటుచేసుకోగా, తాజగా మహారాష్ట్రలో మరో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో గత పదిరోజుల్లో నాలుగు రైలు ప్రమాదాలు చోటుచేసుకు న్నాయి. తాజా ప్రమాదంలో నాగపూర్– ముంబై దురంతో ఎక్స్ ప్రెస్ కల్యాణ్ లోని టిట్వాల స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో దురంతో రైలు ఇంజన్‌తో పాటు ఏడు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రులకు తరలించాయి.

# జైలులో రాక్‌స్టార్ బాబా గుర్మీత్ అసహనం



- ఏడుస్తూనే ఉన్న రేపిస్ట్ రామ్ రహీమ్
- హనీ ప్రీత్ సింగ్ అతని కూతురు కాదు...
- గుర్మీత్ సింగ్ మాజీ బాడీ గార్డ్ సంచలన ప్రకటన
- నేను గుర్మీత్ బాబాకి మద్దతుగా మాట్లాడలేదు: సాక్షి మహరాజ్
- గుర్మీత్‌కు యావజ్జీవం వేయాలి:నెటిజన్లు
- దేరా బాబాపై నెటిజన్ల తమాషా వ్యాఖ్యలు!
- ఈ శిక్ష చాలదు: నిర్భయ తల్లి

న్యూఢిల్లీ: లక్షలాది మందికి అతను దైవాంశ సంభూతుడు. భారీ సెక్యూరిటీ, ఫ్యాన్సీ కార్లు, రంగురంగుల దుస్తులు, చుట్టూ సేవలు చేసేందుకు అందమైన అమ్మాయిలు... వారం క్రితం వరకూ దేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ గడిపిన విలాసవంత జీవితమిది. తన వద్ద శిష్యురాళ్లుగా ఉన్న ఇద్దరిపై ఆయన అత్యాచారం చేశాడన్న ఆరోపణలు రుజువు కావడంతో సోమవారం నాడు గుర్మీత్ కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడ్డ సంగతి తెలిసిందే. ఆపై జైల్లో ఖైదీగా ఆయన తొలి రాత్రి గడిపారు. సోమవారం రాత్రి ఆయన నిద్రలేని రాత్రి గడిపారని, తెల్లవారుజామున ఎప్పుడో ఆయన కాసేపు నిద్రపోయారని జైలు వర్గాలు తెలిపాయి. ఆయనకు సాధారణ ఖైదీలకు ఇచ్చినట్టే రెండు బెడ్ షీట్లు, ఓ ప్లేటు, గ్లాసు ఇచ్చామని, ఆయనతో పాటు జైలుకు తెచ్చుకున్న ఎరువు రంగు సూట్ కేసును వెనక్కు పంపించామని తెలిపారు. రెండు జతల దుస్తులను కూడా అందించామని అన్నారు. తాను కొంచెం అసౌకర్యంతో ఉన్నట్టు గుర్మీత్ తెలిపాడని, బయటి మందులుకానీ, ఆహారం కానీ ఆయనకు అందలేదని తెలిపారు. ఉదయం మిగతా ఖైదీలకు ఇచ్చిన ఆహారాన్నే అందించామన్నారు. కాగా, సాధారణ ఖైదీగా గుర్మీత్ వారానికి ఒకసారి ఒకరితో ములాఖత్ కావచ్చని చెప్పారు. ఆయన ఆరోగ్యం, నైపుణ్యాలను పరిశీలించిన తరువాత నిబంధనల మేరకు ఓ పని కేటాయిస్తామని, అందుకు రోజువారీ కూలీ కూడా ఉంటుందని అన్నారు. తానున్న సోనారియా జైలులోనే ఏర్పాటు చేసిన సీబీఐ ప్రత్యేక కోర్టులో తీర్పును విన్న తరువాత మొదలైన దేరా సచ్చా సౌధా చీఫ్, రేపిస్ట్ గుర్మీత్ రామ్ రహీమ్ ఏడుపు ఇప్పటికీ ఆగలేదు. ఆయన ఏడుస్తూనే ఉన్నాడని జైలు వర్గాలు తెలిపాయి. తాను నిరపరాధినని, క్షమించాలని కోరుతూ నిన్న న్యాయమూర్తిని వేడుకున్న గుర్మీత్, ఆపై బోనులోనే వెక్కి వెక్కి ఏడుస్తూ, అక్కడి నుంచి వెళ్లేందుకు అంగీకరించలేదన్న సంగతి తెలిసిందే. గుర్మీత్ ను బలవంతంగా అక్కడి నుంచి బ్యారక్ లోకి తరలించిన జైలు అధికారులు, సాధారణ ఖైదీలు ధరించే దుస్తులను ఆయనకు అందించారు. వాటిని వేసుకునేందుకు చాలా సేపు నిరాకరించిన గుర్మీత్, ఆపై వాటిని ధరించి తనలో తాను కుమిలిపోతూ కనిపించాడని జైలు వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం గుర్మీత్ ఒక్కడినే ఓ చిన్న గదిలో ఉంచామని, తన భద్రతపై అతనికి ఆందోళన ఉందని, మైగ్రేన్, వెన్నునొప్పితో బాధపడుతూ ఉన్నాడని వెల్లడించారు. గుర్మీత్‌కు కాపలాగా ఇద్దరు సీనియర్ అధికారులను నియమించామని, ఆయన జైలు గది పక్కన అనుక్షణం ఇద్దరు గార్డులు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. గుర్మీత్ రాం రహీం సింగ్ వారసురాలిగా సిర్సాలోని దేరా సచ్ఛా సౌధాలో పేర్కొంటున్న హనీ ప్రీత్ సింగ్ గురించి ఆశ్రమంలో బాడీ గార్డ్ గా పని చేసిన బియాంత్ సింగ్ సంచలన విషయాలు వెల్లడించారు. గుర్మీత్ రాం రహీం సింగ్ బాబా పక్కనే నిత్యం కనిపించే హనీప్రీత్ అతనిని తండ్రిగా పేర్కొంటుంది కానీ, వారిది ఆమోదయోగ్యమైన సంబంధం కాదని చెప్పారు. వారిద్దరూ చేసేది సిగ్గుపడాల్సిన విషయమని ఆయన అన్నారు. వాస్తవానికి ఆమె పేరు ప్రియాంక తనేజా అని ఆయన చెప్పారు. 1999లో సచ్చా దేరా ఫాలోవర్ విశ్వాస్ గుప్తా అనే యువకుడిని పెళ్లి చేసుకున్నాక ఆమె తన పేరును హనీ ప్రీత్‌గా మార్చుకుందని చెప్పాడు. భర్తతో పాటు ఆమె ఆశ్రమానికి వచ్చేదని ఆయన అన్నారు. ఆయన గుర్మీత్ కు నమ్మకమైన భక్తుడు కావడంతో అతనికి ఎప్పుడంటే అప్పుడు ఆశ్రమానికి వచ్చే వెసులుబాటు ఉండేదని బియాంత్ సింగ్ తెలిపారు. అలాగే తన భార్యతో కూడా ఆయన వచ్చేవారని, గార్డులు కూడా వారిని ఆపేవారు కాదని ఆయన అన్నారు. అయితే ఒకరోజు ఆయన గుర్మీత్



ఆశ్రమానికి వచ్చేసరికి... ఆయన భార్య గుర్మీత్ బెడ్ రూమ్ లో, ఆయనతో అభ్యంతరకర స్థితిలో కనిపించిందని, ఈ విషయాన్ని విశ్వాస్ గుప్తానే గతంలో మీడియాకు కూడా తెలియజేశారని బాడీగార్డ్ తెలిపాడు. దీంతో ఆయన నేరుగా ఇంటికి వెళ్లి తన తల్లిదండ్రులకు ఆ విషయం చెప్పి, మీడియా ముందు బాబా గుట్టు రట్టు చేశారని, వెంటనే ఆమె చేత తన అత్తమామలు కట్నం కోసం తనను వేధిస్తున్నారని కేసు పెట్టించారని గుర్తు చేశారు. ఆ తరువాత తన పలుకుబడితో వారిపై మరిన్ని కేసులు పెట్టి, మానసికంగా వారిని హింసించారని, తరువాత భరణం పేరుతో వారి ఆస్తిపాస్తులు స్వాధీనం చేసుకున్నారని బియాంత్ సింగ్ తెలిపారు. ఇప్పుడు హనీ ప్రిత్ సింగ్‌గా మారి, గుర్మీత్ దత్త పుత్రికగా సిర్సాలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోందని అన్నారు. జైల్లో కూడా ఆమె తనతో ఉండాలని బాబా కోరారని గుర్తు చేశారు. కాగా, దేరా సచ్చా సౌధాలో కీలకమైన ఆమెకు ట్విట్టర్ లో పది లక్షల మంది, ఫేస్ బుక్ లో ఐదు లక్షల మంది, ఇన్ స్టాగ్రామ్ లో 1,88,000 మంది ఫాలోయర్లు ఉన్నారు. ఆమె ఒక వెబ్ సైట్ ను కూడా నిర్వహిస్తోంది. ఈ వెబ్ సైట్ లో గుర్మీత్ ను దైవం, రాజులకు రాజు అంటూ కీర్తిస్తుంది. గుర్మీత్ తీసిన 'ఎంఎస్‌జీ ది వారియర్, లైన్ హార్ట్' సిరీస్ సినిమాల దర్శకత్వ బాధ్యతలతో పాటు నటన బాధ్యతలు కూడా హనీ ప్రీత్ తీసుకుంది. ఈ సినిమాల్లో 30 అంశాల్లో తన పేరును క్రెడిట్ లైన్ లో వేసుకుంది. అంతే కాకుండా తాను గొప్ప దర్శకురాలినని, నటినని, ఫిల్మ్ ఎడిటర్ నని, రచయితనని, అన్నింటికన్నా సింగ్‌కు గొప్ప కూతురునని చెప్పుకుంటుంది. అత్యాచారం కేసులో దోషిగా తేలి ఇరవై ఏళ్ల జైలు శిక్షకు గురైన దేరా సచ్చా సౌధా చీఫ్ గుర్మీత్ రామ్ రహీం సింగ్ను బీజేపీ ఎంపీ సాక్షి మహరాజ్ వెనకేసుకొచ్చిన విషయం తెలిసిందే. గుర్మీత్ బాబాకు మద్దతుగా లక్షల మంది నిలిచారని, ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయడానికే, కుట్రపూరితంగా ఇటువంటి ఆరోపణలను తెరపైకి తీసుకొచ్చారని సాక్షి మహరాజ్ వ్యాఖ్యానించినట్లు వార్తల్లో వచ్చింది. తాజాగా ఈ రోజు ఇదే విషయంపై స్పందించిన సాక్షి మహరాజ్ మాట్లాడుతూ.. తాను చేసిన వ్యాఖ్యలను మీడియా తప్పుగా ప్రచురించిందని అన్నారు. తాను గుర్మీత్ సింగ్ బాబాకి మద్దతుగా మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. గుర్మీత్ సింగ్ కు శిక్ష ఖరారు చేస్తూ సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును తాను గౌరవిస్తానని సాక్షి మహరాజ్ అన్నారు. ఈ తీర్పు విశ్వాసం పేరుతో మోసం చేసిన వారిపై విజయం సాధించడం లాంటిదని అన్నారు. బాబా రామ్ పాల్, బాబా రామ్ రహీమ్, బాబా ఆశారామ్ వంటి వారు సన్యాసులు కాదని, ఇటువంటి వారిని అనుసరించే ముందు భక్తులు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని సూచించారు. డేరా సచ్చాసౌధా అధినేత గుర్మీత్ రాం రహీమ్ సింగ్ కు ఒక్కో అత్యాచారం కేసులో కేవలం పదేళ్ల శిక్షను మాత్రమే ఎందుకు విధించారు? యావజ్జీవ కఠిన కారాగార శిక్ష ఎందుకు విధించలేదు? అని పలువురు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. గుర్మీత్ రాం రహీంపై ఐపీసీ సెక్షన్లపై శిక్షను ఖరారు చేశారు. మైనర్లపై అత్యాచారాలను నిరోధించే పోక్సో చట్టం గుర్మీత్ కు వర్తించలేదు. దీంతోనే అతను యావజ్జీవ కఠిన కారాగార శిక్ష నుంచి తప్పించుకున్నాడు. అయినప్పటికీ ఒక్కో అత్యాచారం కేసులో పదేళ్ల చొప్పున శిక్ష విధించడంతో మొత్తం 20 ఏళ్ల పాటు జైలు జీవితం గడిపే అవకాశం ఉంది. అయితే పోక్సో చట్టాన్ని 2013లో అమలులోకి తెచ్చారు. గుర్మీత్ 2002లో అత్యాచారానికి పాల్పడ్డాడు. 2005లో అతనిపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో అతనిపై పోక్సో చట్టం వర్తించలేదు. దీంతో కేవలం పదేళ్ల జైలు శిక్ష, 15 లక్షల చొప్పున జరిమానాకు పరిమితమయ్యాడు. మొత్తంగా 20 ఏళ్ల జైలు శిక్ష, 30 లక్షల జరిమానా విధించారు. దేశంలో ఏ ఇద్దరిని కదిపినా...గుర్మీత్ రాం రహీం సింగ్ బాబా గురించిన మాటలే వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిర్భయ తల్లి ఆశాదేవి ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాం రహీంకు శిక్ష విధించినందుకు ఆనందంగా ఉందని అన్నారు. అయితే ఈ శిక్ష అతనికి సరిపోదని ఆమె స్పష్టం చేశారు. 20 ఏళ్ల జైలు శిక్ష కంటే కఠినమైన శిక్ష విధించి ఉండాల్సిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ 15 ఏళ్లలో గుర్మీత్ రామ్ రహీం అకృత్యానికి బలైపోయిన బాధిత మహిళలు ఎంత మానసిక క్షోభ అనుభవించి ఉంటారు? ఎన్ని అవమానాలు పడి ఉంటారు? ఎన్ని వేధింపులకు గురై ఉంటారు? అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు అనుభవించిన క్షోభతో పోలిస్తే గుర్మీత్ రాం రహీంకు ఈ శిక్ష సరిపోదని ఆమె అన్నారు. అయితే అతనికి ఈ శిక్ష పడేలా చేసిన వారందరికీ సలాం చేయాలని ఆమె తెలిపారు. 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసిన ఇద్దరు మహిళలను అభినందించాలని ఆమె సూచించారు.

## కాబూల్ లో బాంబు పేలుడు



కాబూల్: ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ లోని యూఎస్ ఎంబసీ వద్ద బాంబు పేలుడు సంభవించింది. కాబూల్ లోని పటిష్ఠ భద్రత గల యూఎస్ ఎంబసీని లక్ష్యం చేసుకుని ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడ్డట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో యూఎస్ ఎంబసీకి దగ్గర్లో ఉన్న బ్యాంకుకు వచ్చిన వినియోగదారులు ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ ఘటనలో మరణించిన వ్యక్తిని ఆత్మాహుతిలో పాల్గొన్న వ్యక్తిగా అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై మరింత సమాచారం అందాల్సి ఉంది.

## ఉత్తర కొరియా నియంత కిమ్ జాంగ్‌కు పుత్ర జననం



న్యూఢిల్లీ: వరుస క్షిపణి పరీక్షలతో ప్రపంచ దేశాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ మూడో బిడ్డకు తండ్రయ్యాడు. ఆయన సతీమణి రి సోల్ జు ఇటీవల మూడో బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని దక్షిణ కొరియాకు చెందిన యాన్ హప్ అనే న్యూస్ ఏజెన్సీ నేడు ప్రకటించింది. ఈ ఫిబ్రవరిలో రి సోల్ మూడో బిడ్డకు జన్మనిచ్చిందని తెలిపింది. దక్షిణ కొరియా జాతీయ నిఘా సంస్థ ద్వారా ఈ విషయం కొందరు మంత్రులకు తెలిసిందని వెల్లడించింది. 2009లో కిమ్, సోల్ ల వివాహం జరిగింది. గత కొన్ని రోజులుగా రి సోల్ అజ్ఞాతంలో ఉన్నారనే వార్తలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఉత్తర కొరియాను పాలించిన కిమ్ వంశీయుల్లో కిమ్ జాంగ్ మూడో తరానికి చెందిన వ్యక్తి. వీరి కుటుంబానికి సంబంధించిన విషయాలు అత్యంత గోప్యంగా ఉంటాయి. కిమ్ తండ్రి, తాతలు ఏనాడూ తమ కుటుంబాన్ని బయటకు తీసుకురాలేదు. కిమ్ జాంగ్ మాత్రం ఆ సంప్రదాయానికి ముగింపు పలికి, తన భార్యను తనతో పాటే కొన్ని అధికారిక కార్యక్రమాలకు తీసుకొచ్చారు. వాస్తవానికి కిమ్ జాంగ్ కు సంబంధించిన విషయాలు కూడా పూర్తి స్థాయిలో బయటి ప్రపంచానికి తెలియదు. ఆయన వివాహం జరిగిన తేదీ కూడా ఇప్పటి వరకు గోప్యంగానే ఉంది. ఆయనకు పిల్లలు పుట్టిన విషయం కూడా విశ్వసనీయ వర్గాల ద్వారానే బయటకు తెలిసింది.

## రాజీనామా నేనెందుకు చేస్తా : సుమతిపాల



కొలంబో : ప్రస్తుతం సొంతగడ్డపై భారత జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌ల్లో శ్రీలంక క్రికెట్ జట్టు పేలవమైన ప్రదర్శనకు నైతిక బాధ్యత వహిస్తూ బోర్డు (ఎస్ఎల్‌సీ) అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలంటూ ఆ దేశ మాజీ దిగ్గజ క్రికెటర్ అర్జున్ రణతుంగా చేసిన డిమాండ్‌ను తిలంగా సుమతిపాల తోసిపుచ్చారు. తాను పదవి నుంచి దిగాల్సిన అవసరం లేదంటూ రణతుంగకు కౌంటర్ ఇచ్చాడు. జట్టు ఆట తీరు బాలేకపోవడంలో క్రికెట్ పరిపాలన విభాగం తప్పిదం లేదనే విషయం తెలుసుకోవాలన్నాడు. 'నేను రాజీనామా చేయాల్సిన అవసరం లేదు. అసలు ఆటతీరుకు పాలక మండలికి సంబంధమేంటి? రాజీనామ ఎందుకు చేస్తా..? జట్టు ఆడకపోతే అది మా సమస్య కాదు. మా వైపు నుంచి ఎటువంటి తప్పిదం లేదు' అని సుమతిపాల అన్నారు. తాను ఎట్టిపరిస్థితుల్లోనూ క్రికెట్ బోర్డు బాస్ పదవికి రాజీనామా చేయనని సుమతిపాల స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆ దేశ పెట్రోలియం శాఖ మంత్రిగా ఉన్న అర్జున్ రణతుంగ... తమ దేశ క్రికెట్‌లో అవకతవకలు జరుగుతున్నాయంటూ దేశాధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనకు, ప్రధాని రాణిల్ విక్రమ్ సింఘేకు లేఖలు రాసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత శ్రీలంక క్రికెట్ బోర్డును రద్దు చేసి తాత్కాలికంగా కమిటీ ఏర్పాటు చేయాలని వారికి రణతుంగ విన్నవించారు. ఈ క్రమంలోనే ఎస్ఎల్‌సీ అవలంభిస్తున్న తీరును తీవ్రంగా తప్పుబట్టారు. శ్రీలంక క్రికెట్ పరిపాలనలోఉన్న అసహ్యకర వాతావరణం నెలకొందంటూ విమర్శలు గుప్పించారు.

## క్రీడా అవార్డులు ప్రదానం



భారత రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న తంగవేలు మరియప్పన్ (అథ్లెటిక్స్)

న్యూఢిల్లీ : భారత హాకీ దిగ్గజం, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడాకారులకు ఇచ్చే ప్రతిష్ఠాత్మక అర్జున, ఖేల్‌రత్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతులమీదుగా ఆయా రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు అవార్డులు అందుకున్నారు. దేశ అత్యున్నత పురస్కారమైన ఖేల్‌రత్న అవార్డును రియో పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన దేవేంద్ర ఝజారియా, హాకీ క్రీడాకారుడు సర్దార్ సింగ్ అందుకున్నారు.

***అర్జున అవార్డు గ్రహీతలు :*** చటేశ్వర పుజారా(క్రికెట్), దేవేంద్రో సింగ్ (బాక్సింగ్), హర్మన్‌ప్రీత్ కౌర్ (క్రికెట్), జ్యోతి సురేఖ వెన్నం (ఆర్చరీ), కుశ్‌బీర్ కౌర్ (అథ్లెటిక్స్), బెంబెమ్ దేవి (ఫుట్‌బాల్), ప్రకాశ్ నంజప్ప (షూటింగ్), ప్రశాంతి సింగ్ (బాస్కెట్ బాల్), రాజీవ్ అరోకియా (అథ్లెటిక్స్), సాకేత్ మైనేని (టెన్నిస్), సత్యవర్ద్ కడియన్ (రెజ్లింగ్), శివ్ చర్వాసియా, ఎస్వీ సునీల్ (హాకీ), తంగవేలు మరియప్పన్ (అథ్లెటిక్స్), వరుణ్ సింగ్ భాటి (పారాఅథ్లెట్), ఎస్ఎస్‌పీ ఛర్వాసియా (గోల్ఫ్), జస్వీర్ సింగ్ (కబడ్డీ), పీఎన్ ప్రకాశ్ (షూటింగ్), అమల్‌రాజ్ (టేబుల్ టెన్నిస్).

***ద్రోణాచార్య అందుకున్న వారు :*** దివంగత డాక్టర్ ఆర్ గాంధీ (అథ్లెటిక్స్), జీఎస్ఎస్‌వీ ప్రసాద్ (బ్యాడ్మింటన్), బ్రిజ్ భూషణ్ మహంతి (బాక్సింగ్), రోషన్ లాల్ (రెజ్లింగ్), సంజోయ్ చక్రవర్తి (షూటింగ్).

***ధ్యాన్‌చంద్ అవార్డులు :*** భూపేందర్ సింగ్ (అథ్లెటిక్స్), ఎస్ఎస్ హకీమ్ (ఫుట్‌బాల్), సుమ్‌రాయ్ తెతె (హాకీ).

*రాష్ట్రీయ ఖేల్ ప్రోర్ట్ అవార్డును రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ గెలుచుకుంది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతులమీదుగా నీతా అంబానీ ఈ అవార్డును అందుకున్నారు.*



భారత రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న హర్మన్‌ప్రీత్ కౌర్ (క్రికెట్)

# భవిష్యత్‌లో 'బంగారం' సాధిస్తా

- ప్రతి పాయింట్ ముఖ్యమైందన్నట్లే ఫైనల్ మ్యాచ్ ఆడా...
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహకారం బాగుంది
- హైదరాబాద్ చేరుకున్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధూ
- శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ఘనంగా స్వాగతం



హైదరాబాద్ : ఇటీవల ముగిసిన ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్ టోర్నీలో రతజ పతకం గెలవడం సంతోషంగా ఉందని హైదరాబాదీ స్టార్ షట్లర్ పీవీ సింధు అన్నారు. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే... ప్రతి పాయింట్‌నూ కాపాడుకోవడం ఎంతో ముఖ్యమన్న సింధూ అందుకు తగ్గట్టుగానే తాను ఆడినట్లు తెలిపింది. ప్రపంచ బ్యాడ్మింటన్‌లో రజత పతకం గెలిచిన సింధు కోచ్ పుల్లెల గోపీచంద్‌తో కలిసి మంగళవారం నగరానికి చేరుకుంది. టోర్నీ ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న సింధూకు శంషాబాద్ విమానాశ్రయంలో కుటుంబసభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింధు మాట్లాడుతూ... 'ఏదో ఒక రోజు నేను ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఫైనల్ మ్యాచ్ గెలవడం, బంగారు పతకం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేసింది. ప్రస్తుత పరస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మహిళా క్రీడాకారులకు మంచి సహకారం లభిస్తోంది. ఇకపై వచ్చే టోర్నీలన్నీ నాకు చాలా ముఖ్యం. వాటిల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తా' అని పీవీ సింధూ తెలిపింది.

***ఔను సింధూకు స్వర్ణం సాధ్యమే : గోపీచంద్***

ప్రపంచ ఛాంపియన్స్‌షిప్ ఫైనల్ వరకు చేరుకొనే క్రమంలో సింధు అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించిందని ఆమె కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. కానీ సుదీర్ఘంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో సింధు స్వర్ణం సాధిస్తుందని అందరం ఎదురుచూశామని పేర్కొన్నారు. స్వర్ణం సాధించకపోయినా తన ఆటతీరుతో సింధు అందరినీ ఆకట్టుకుందని.. ఆమె ఆడిన ఉత్తమ మ్యాచ్‌ల్లో ఇదొకటని అన్నారు. ప్రపంచ ఛాంపియన్స్‌షిప్‌లో పతకాలు సాధించిన సింధు, సైనా హైదరాబాద్ చేరుకున్న క్రమంలో వారికి శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన గోపీచంద్ తమ అనుభవాలను విలేకరులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ... సింధు భవిష్యత్తులో ప్రపంచ ఛాంపియన్స్‌షిప్‌లో తప్పకుండా స్వర్ణం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో భారత క్రీడాకారులంతా బాగా ఆడారని... శ్రీకాంత్ పతకం సమీపంలోకి వచ్చాడని అన్నారు. ప్రస్తుతం సైనా, సింధు, శ్రీకాంత్, కశ్యప్, సాయిప్రణీత్, ప్రణవ్ అందరూ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నారని గోపీచంద్ వెల్లడించారు.



***సైనా, సింధుతో సెల్ఫీ కోసం..***

గ్లాస్గో : ఇక్కడి ఫొటోలో సైనా నెహ్వాల్‌తో సెల్ఫీ దిగుతున్న మహిళ ఎవరో గుర్తు పట్టారా..? రియో ఒలింపిక్స్‌లో స్వర్ణం కోసం పీవీ సింధుతో తలపడిన కరోలినా మారిన్ (స్పెయిన్) తల్లి టోని మార్టిన్. ఆదివారం గ్లాస్గోలో ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ పోటీలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో పీవీ సింధు, సైనా నెహ్వాల్.. రజత, కాంస్య పతకాలు సాధించారు. అవార్డు ప్రదానోత్సవం అనంతరం ఆటగాళ్లు స్టేడియం వెలుపలికి వచ్చి అభిమానులతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. సింధు, సైనా రాకకోసం ఆసక్తిగా ఎదురుచూసిన వారిలో కరోలినా మారిన్ తల్లి టోని కూడా ఉన్నారు. సైనాతో, ఆమె తండ్రితో, సింధు, ఆమె తల్లితో టోనీ ఫొటోలు దిగారు. ఇప్పుడు ఈ ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కరోలినా మారిన్ తల్లి కూడా అభిమానులతో సైనా, సింధు కోసం ఎదురుచూడటం ఆశ్చర్యంగా ఉంది అని పలువురు వ్యాఖ్యానించారు. కరోలినా మారిన్ ఈ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోనే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. సింధు-ఒకుహర ఫైనల్ మ్యాచ్ అనంతరం మారిన్ ట్విటర్లో ఫైనల్ పోరు ఆసక్తికరంగా సాగిందని, సింధు, ఒకుహరకి శుభాకాంక్షలు తెలిపింది.



## 'శ్రీలంక'లో రాజీనామాల పర్వం

### జయసూర్య ఆధ్వర్యంలోని సెలక్టర్ల బృందం రాజీనామా



కొలంబో : టీమిండియాతో సిరీస్ ముగిసిన తర్వాత శ్రీలంక క్రికెట్‌లో పెను సంచలనాలు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కోహ్లీ సేనతో ఏకైక టీ20 తర్వాత శ్రీలంక క్రికెట్ సెలక్టర్లు మూకుమ్మడిగా దిగిపోనున్నట్టు తెలుస్తోంది. ఇటీవల లంకేయులు సామర్థ్యం మేరకు క్రికెట్ ఆడడం లేదు. అవకాశాలు వచ్చినా విజయాల బాట పట్టడం లేదు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ దశలోనే ఆ జట్టు నిష్క్రమించింది. తొలిసారి జింబాబ్వే చేతిలో 2-3తో వన్డే సిరీస్‌లో పరాజయం పాలైంది. టీమిండియాతో 3-0తో టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయింది. ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌నూ 3-0తో ఇప్పటికే చేజార్చుకున్న విషయం తెలిసిందే. ఇలాంటి అవమానకర ఓటములను భరించలేకపోతున్న శ్రీలంక అభిమానులు క్రికెట్ పరిపాలనలో సమూల మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. పాలకవర్గం దిగిపోవాలని ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2016, మే 1న ఎంపికైన సనత్ జయసూర్య ఆధ్వర్యంలోని సెలక్షన్ కమిటీ దిగిపోయేందుకు రంగం సిద్ధమైంది. కుల వితరణ, రంజిత్ మదురుసింఘే, ఎరిక్ ఉపశాంత, అసంక గురుసిన్హాతో కూడిన సెలక్షన్ కమిటీ రాజీనామా చేస్తామని శ్రీలంక క్రీడాశాఖ మంత్రి దయశ్రీ జయశేఖర్‌కు లేఖ రాసింది. ఈ విషయాన్ని శ్రీలంక క్రికెట్ ఉపాధ్యక్షుడు మోహన్ డి సిల్వా ధ్రువీకరించారు. జయసూర్య 2013 జనవరి నుంచి 2015 మార్చి వరకు తొలుత సెలక్షన్ కమిటీ బాధ్యతలు చేపట్టారు. 2014లో లంక జట్టు టీ20 ప్రపంచకప్ గెలిచింది. రెండోవిడతలో స్వదేశంలో ఆసీస్‌ను టెస్టు సిరీస్‌లో 3-0తో కంగుతినిపించింది. ఆ తర్వాత పతనం ప్రారంభమైంది. సెప్టెంబర్ 7తో సెలక్షన్ కమిటీ గడువు ముగియనుంది.

## రణతుంగ వెటకారం

- దయచేసి భారత ప్రేక్షకుల్లా ప్రవర్తించొద్దంటూ వ్యాఖ్య
- పరోక్షంగా 'భారత్'ను అవమానించాడంటూ సోషల్ మీడియాలో మండిపాటు



క్యాండీ : ప్రత్యర్థి చేతిలో మ్యాచ్ ఓడిపోతున్నామని తెలుస్తున్న క్రమంలో దయచేసి భారత ప్రేక్షకుల్లా ప్రవర్తించొద్దంటూ శ్రీలంక ప్రేక్షకులను ఉద్దేశించి శ్రీలంక మాజీ సారథి అర్జున రణతుంగ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా భారత్-శ్రీలంక మధ్య ఆదివారం మూడో వన్డే జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. తమ జట్టు ఓటమి అంచుల్లో ఉన్న సమయంలో శ్రీలంక అభిమానులు ఆగ్రహంతో మైదానంలోకి బాటిళ్లు విసరడంతో సుమారు 35 నిమిషాల పాటు అంపైర్లు ఆటను నిలిపివేశారు.

ఈ ఘటనపై మాజీ క్రికెటర్, మంత్రి అర్జున రణతుంగ స్పందించారు. క్యాండీలో భారత్-శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులు వాటర్ బాటిల్స్ విసిరి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిసింది. లంక అభిమానులు కాస్త ఓర్పుతో ఉండాలి. సంయమనం పాటించాలి. ఇలాంటి సంఘటనలను పునరావృతం చేయవద్దు. లంక ప్రజలు క్రికెట్‌ని ప్రేమిస్తారు. మేము మ్యాచ్ ఓడిపోయినప్పుడు వారెంతో బాధకు గురవుతారు. క్రికెట్ కోసం ఎన్నో వదులుకున్నాం. వరుస ఓటములతో జట్టులోని ప్రతి ఒక్క ఆటగాడు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా క్రికెట్ అభిమానుల్ని ఒకటే కోరుతున్నాను. దయచేసి భారత ప్రేక్షకుల్లా ప్రవర్తించొద్దు. మనకంటూ మంచి చరిత్ర, సంస్కృతి ఉంది. ఇలాంటి ప్రవర్తనను మన చరిత్ర, సంస్కృతి ఒప్పుకోదు' అని రణతుంగ అన్నాడు. 1996లో ప్రపంచకప్ సెమీస్‌లో ఈడెన్‌గార్డెన్‌లో భారత్-శ్రీలంక మధ్య మ్యాచ్ జరిగింది. భారత్ వరుస వికెట్లు కోల్పోతుండటంతో అభిమానులు వాటర్ బాటిల్స్ విసిరి, ప్లకార్డులు తగలబెట్టి గొడవ చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రణతంగ పైవిధంగా వ్యాఖ్యలు చేశాడు. ఈ వ్యాఖ్యలను చూసిన భారత క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా రణతుంగపై ఫైర్ అవుతున్నారు. రణతుంగా తెలివిగా మాట్లాడుతూ... మరొకరిని కించ పరుస్తున్నాడా..? అనే విధంగా నెటిజట్లు ప్రశ్నిస్తున్నారు.

## కబడ్డీ మ్యాచ్‌లపై వరదల ప్రభావం

### మంగళవారం మ్యాచ్‌లన్నీ రద్దు



ముంబై : భారీగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రో కబడ్డీ సీజన్-5లో మంగళవారం జరగాల్సిన మ్యాచ్‌లన్నీ నిర్వాహకులు రద్దుచేశారు. షెడ్యూలు ప్రకారం మంగళవారం జరుగనున్న బెంగళూరు బుల్స్-యూపీ యోధా, యూ ముంబా - గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ మ్యాచ్‌లు నిర్వహించాలి. నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల ఆటగాళ్లు సకాలంలో స్టేడియం వద్దకు చేరుకోలేదు.

## ఇప్పుడేమంటావ్ ? ఎమ్మెస్కే

### ధోనీ ఆటతీరు దృష్ట్యా ఎమ్మెస్కేపై అభిమానుల ఫైర్



బెంగళూరు : బీసీసీఐ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్‌పై టీమిండియా మాజీ సారథి ఎంఎస్ ధోనీ అభిమానులు సోషల్ మీడియాలో ఎగతాళి వ్యాఖ్యలు చేశారు. శ్రీలంక సిరీస్‌లో ధోనీ ఆట చూస్తున్నారా అంటూ దెప్పిపొడిచారు. శ్రీలంకతో పరిమిత ఓవర్ల సిరీస్‌కు టీమిండియా ప్రపంచకప్‌ల హీరో యువరాజ్‌ను ఎంపిక చేయ లేదు. ఈ నేపథ్యంలో అతడిక భారత జెర్సీ ధరించడం కష్టమేనని మీడియాలో వార్తలొచ్చాయి. వీటిపై స్పందించిన చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే.. యువీకి విశ్రాంతి కల్పించామన్నారు. అతనికి తలుపులు మూసుకుపోలేదన్నారు. జట్టు ఎంపిక సందర్భంగా యువీ, ధోనీ గురించి చర్చించామని వెల్లడించారు. ఆశించిన ప్రదర్శన చేయకపోతే ధోనీకీ ప్రత్యామ్నాయం తప్పదని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహించిన ధోనీ అభిమానులు అప్పట్లోనే ఎమ్మెస్కేపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేశారు. శ్రీలంకతో రెండో వన్డేలో భువితో, మూడో వన్డేలో రోహిత్‌శర్మతో కలిసి మహీ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నాటౌట్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా ధోనీ ఆటను చూస్తున్నారా? మీరు, మరి కొందరు మాట్లాడతారు... కొందరు చేతలతో సమాధానం చెప్తారు అంటూ ధోనీ అభిమానులు ఫైర్ అవుతున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·